ఉద్యోగ అవకాశములు
(డ్రాయింగ్ సాంకేతిక పరీక్షలకు ఉచిత శిక్షణ
విద్యార్హత: 7th PASS, 8, 9, SSC, MATRIC, HSC, PUC, SSLC, INTER, DEGREE, ITI PASS లేదా FAIL స్త్రీ, పురుషులు అర్హులు
S.V.T.A.T. COLLEGE
POST BOX No. 30 CHILAKALURIPET - 522 616

ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 231
ఉదయం
+

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

హైదరాబాదు సోమవారం 18-7-88 సంపుటం: 75 సంచిక: 108 పుటలు: 8 వెల: రు. 1.00

భగవంతునికి, భక్తునికి, అనుసంధానమైనది!
అంబికా
AMBICA DURBAR BATTI
దర్బార్ బత్తి
M.F.R.S: అంబికా కెమికల్ ప్రొడక్ట్స్
నవర్‌పేట * ఏలూరు (A.P.)

పి.సి.సి. నాయకత్వం మార్పుపై నిర్ణయానికిరాలేదు: పహాడియా

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాద్, జూలై 17:

రాష్ట్ర కాంగ్రెస్ (ఐ) నాయకత్వం మార్పు విషయంపై ఇప్పటి వరకు నిర్ణయం తీసుకోలేదని అఖిల భారత కాంగ్రెస్ (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ జగన్నాథ పహాడియా అన్నారు.

గ్రీన్‌లాండ్ అతిథి గృహంలో ఆదివారంనాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ పైవిధంగా అన్నారు.

ఏ సి సి (ఐ) వ్యవహారంపై తాను ఇంతవరకు ఏ విధమైన అభిప్రాయానికి రాలేదని ఆయన విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

రాష్ట్రంలో రాజకీయ పరిస్థితిపై తన అధ్యయనం పూర్తయిందని కాంగ్రెస్ (ఐ) పార్టీలో వివిధ వర్గాలు తనతో జరిపిన చర్చల సారాంశాలను అధిష్టాన వర్గానికి తెలియజేస్తానని ఆయన అన్నారు.

కాంగ్రెస్ (ఐ) పార్టీలో ఒక వర్గం పి.సి.సి. (ఐ) అధ్యక్షుడు పై విరుద్ధమైన ప్రకటనలు చేస్తున్నారు కదా దానిని గురించి మీరు ఏమి చెప్పదలచుకున్నారని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు ఆ విషయాలన్నీ ఏ.పి. కాంగ్రెస్ (ఐ) చూస్తుందని శ్రీ పహాడియా ముక్తసరిగా జవాబిచ్చారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ (ఐ) వ్యవహారాలను గురించి మీరు చర్చించారు కదా ఆయన నుంచి ఏమి సూచనలు వచ్చాయని విలేకరులు అడిగిన ప్రశ్నకు నేను ఒక్క విజయభాస్కర రెడ్డితోనే కాదు చాలా మంది నాయకులతో మాట్లాడానని శ్రీ పహాడియా సమాధానమిచ్చారు.

కాంగ్రెస్(ఐ)పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకుపాల్పడినవారిమీద పిసిసి(ఐ) చర్యతీసుకుంటే ఎఐసిసి (ఐ) రద్దు చేస్తుందని విలేఖరులు అడిగిన ప్రశ్నకు పిసిసి(ఐ) నాయకత్వమే నిర్ణయంతీసుకోవాలని ఆయన అన్నారు.

పిసిసి(ఐ) మైనార్టీల విభాగం రాష్ట్ర సర్ శ్రీ మహ్మద్‌జానీకి గాంధీభవన్‌లో రూంను పిసిసి(ఐ)అధ్యక్షుడువెంగళరావు కేటాయించలేదని ఒకవిలేకరిప్రశ్నించగా ఈ విషయంపైఅధికారం ఎఐసిసి(ఐ)కి ఉన్నదని పిసిసి(ఐ)కు కాదని ఆయన అన్నారు.

ఆల్విన్ నిస్సాన్ విషయంలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీ రామారావు తీసుకున్న నిర్ణయాన్ని పిసిసి(ఐ) అధ్యక్షుడు కేంద్రమంత్రి శ్రీ వెంగళరావు ఐలపరిచారుకదా దీనిని ప్రతిపక్ష నాయకుడు శ్రీ జానారెడ్డి, మాజీ ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి తదితర నాయకులు వ్యతిరేకించారుకదా దీనిపై మీ వివరణ ఏమిటని విలేకరులు అడగగా శ్రీ వెంగళరావు వ్యక్తిగత హోదాలో బలపరచారో, పిసిసి(ఐ) హోదాలో బలపరచారో తెలుసుకోవాలని శ్రీ పహాడియా అన్నారు.

మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ సి. జగన్నాథరావు, మాజీ మంత్రి శ్రీ సి. దాసు శ్రీ పహాడియాను కలుసుకుని రాష్ట్ర కాంగ్రెస్(ఐ) పార్టీ నాయకత్వం విషయంలో ఏర్పడిన ప్రతిష్టంభనవల్ల అయోమయ పరిస్థితి ఏర్పడిందని పార్టీ నాయకత్వంలో మార్పు చేస్తే చేయండి లేకపోతే ఏదో ఒక ప్రకటన చేయండని కోరారు.

అంధ్రప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) ఎస్.సి.టి.సి. మైనార్టీల వర్కర్ల సంయుక్త కార్యాచరణ సంఘం తరపున మాజీమంత్రి శ్రీ సి. దాసు, శ్రీ నరసింహులనాయుడు, శ్రీ అమోస, శ్రీ ఎం.ఎ. నయీమ్, శ్రీ పహాడియాతో ఒక వినతిపత్రం సమర్పిస్తూ పిసిసి(ఐ) నాయకత్వ బాధ్యతలను బలహీనవర్గాల వారికి అప్పగించాలని విజ్ఞప్తి చేశారు.

అంధ్రప్రదేశ్ బి.సి.ల సంఘం తరపున మాజీమంత్రి శ్రీ మాణిక్‌రావు కూడా శ్రీ పహాడియాను కలుసుకొని చర్చలు జరిపారు.

సమావేశం అభిప్రాయపడింది.

ఉద్యోగులు, ముఖ్యంగా ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఈ ప్రతిపాదనను ఖండిస్తున్నట్లు సమావేశం తీర్మానించింది.

ఆంధ్రా ఎన్.జి.ఓ.ల సంఘ విజ్ఞప్తి

ఇదిలా ఉండగా, ఆంధ్రప్రదేశ్ ఎన్.జి.ఓ.ల సంఘ నగరశాఖ అధ్యక్షుడు శ్రీ జె.వి.కె. సుబ్రహ్మణ్యం, కార్యదర్శి శ్రీ ఎం. జగన్నాథం ఆదివారం ఒక ప్రకటనలో 1988 జనవరి 1 నుండి రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వవలసిన 5శాతం కరువు భత్యాన్ని నగదు రూపంలో వెంటనే చెల్లించాలని రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

లేని పక్షంలో ఉద్యోగులు అవిశ్రాంత పోరాటం జరపగలరని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ధరల పెరుగుదలను ప్రభుత్వం అదుపు చేయాలని, లేదా బకాయివడిన వెంటనే కరువుభత్యం వాయిదాలను ఉద్యోగులకు చెల్లించాలని వారు కోరారు.

అంతర్జాతీయ రెజిట్టా క్రీడాకారుడు శ్రీ సి. ఎస్. ప్రదీప్ సెంకొట్టిన అప్టిమిస్ట్ సైలర్‌గ్లాస్ సైలింగ్‌బోట్లు కర్నూలులో తయారై నగరానికి మొదటిసారిగా హైదరాబాద్ హుస్సేన్ సాగర్‌లో ప్రవేశ పెడుతున్న చీఫ్ ఆఫ్ నావల్ స్టాఫ్ అడ్మిరల్ జె. జి. నాడకర్ణి.

పార్టీపరువు మంటకలసిన దృష్ట్యా రాజీనామాకు కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆలోచన

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాద్, జూలై 17:

రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ వ్యవహారాలు కొనసాగుతున్న తీరుపట్ల, పార్టీ వ్యవహారాలను చక్కదిద్దడంలో అధిష్టానవర్గం అనుసరిస్తున్న వైఖరి పట్ల నిరసనగా తన శాసనసభ్యత్వానికి రాజీనామా ఇచ్చేందుకు ప్రముఖ కాంగ్రెసు (ఐ) శాసనసభ్యుడొకడు తీవ్రంగా ఆలోచిస్తున్నాడు.

శాసనసభలోకాంగ్రెస్‌తరపునత్యంత సమర్థవంతంగా తన పాత్రను నిర్వర్తించే ఈ సభ్యుడు 'ఆంధ్రపత్రిక' ప్రతినిధితో మాట్లాడుతూ పార్టీ పరువును రచ్చకీడ్చి ప్రజలలో పరిహాసపాలవ్వడం అయ్యే విధంగా రాష్ట్ర కాంగ్రెస్‌లో కొనసాగుతున్న కొమ్ములాటల పట్ల తన నిస్పృహను ప్రకటిస్తూ ఈ సంగతి తెలిపాడు.

ఢిల్లీలోని అధిష్టానవర్గం చుట్టూ తిరిగి తిరిగి కాళ్లు అరిగి పోతున్నాయని, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులను కిందిస్థాయి కార్యకర్తలను అధిష్టానవర్గం గుర్తించడంలేదని ఆయన వాపోయారు.

ఇదే సంగతినికుండబద్దలుగొట్టినట్లుగా శ్రీజగన్నాథ్‌పహాడియా ముఖంమీదనూడా ఆయన చెప్పివేశారు.

అధిష్టానవర్గం వ్యవహరిస్తున్న తమ రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీని మరింత బలహీన పరిచే విధంగా ఉందని పిసిసి అధ్యక్షపదవికి శ్రీ వెంగళరావు ఇచ్చిన రాజీనామా అమోదించడం కాని ఆన మృతివాదులకార్యకలాపాలనుఅదుపులో పెట్టటం కాని చేయడంలేదని ఆయన అన్నారు.

ఇందువల్ల రాష్ట్ర కాంగ్రెసులోని ముఠా తగాదాలు మరింతగా పెరగడానికి పరోక్షంగా ప్రోత్సాహం లభిస్తున్నదని ఇదికొనసాగితే పార్టీకి అసలు మనుగడే లేకుండా పోతుందని ఆయన హెచ్చరించారు.

తాడోపేడో తేలవలసిన పరిస్థితి

కాంగ్రెస్‌పార్టీ పరువును రచ్చకీడ్చిన నిన్నటి సంఘటనలలో ఏ.పి. కాంగ్రెస్ అధ్యక్ష పదవిపై అధిష్టానవర్గం తాడో, పేడో తేల్చివేయవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ అనిశ్చిత పరిస్థితిని ఇదే విధంగా కొనసాగిస్తే, రాష్ట్రంలో పార్టీకి భవిష్యత్ ఉండదని పి.సి.సి.లోని ఉభయ వర్గాలవారు, భావిస్తున్నారు.

ఒక వ్యక్తికి ఒకే పదవి సూత్రాన్ని కాంగ్రెస్ కార్యవర్గం ఆమోదించినప్పుడు శ్రీ వెంగళరావు పి.సి.సి. అధ్యక్ష పదవికి రాజీనామా ఇచ్చారు. ఈ రాజీనామాపై అధిష్టానవర్గం ఎలాంటి నిర్ణయమూ తీసికోలేదు. దీనిపోకడ అసమ్మతివర్గంకూడా తన కార్యకలాపాలను ఉధృతం చేసింది.

ఎ.ఐ.సి.సి.నుంచి ఎవడు వచ్చినా హైదరాబాద్‌లో తమాషాలు పరిపాటి అయిపోయాయి, శ్రీ వెంగళరావు రాజీనామాను ఆమోదించిన తర్వాతగాని, ఆమోదించి ఉద్దేశం ఉన్నప్పుడు గాని ఎవరైనావచ్చికాంగ్రెస్‌వాదులఅభిప్రాయ సేకరణ జరపడం సమంజసమే కాని ఒక్కడికో వెడుతూ, ఇక్కడకు దిగి పి.సి.సి అధ్యక్షుని మార్చుపై తాము రాలేదని చెబుతూనే, ఉభయ వర్గాల వాదనలను వినడం ఆశ్చర్యంగాఉంది. ఢిల్లీలో పార్టీ ప్రతిష్ట గంగపాలు కావడం మినహా, పార్టీకి జరుగుతున్న మేలు లేదు. ఇటీవల, కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి శ్రీఎస్. రామచంద్రన్ వచ్చినప్పుడు, నిన్న ఎ.ఐ.సి.సి. కార్యదర్శి శ్రీ జగన్నాథ పహాడియా వచ్చినప్పుడు యిదే పరిస్థితి ఏర్పడింది. ఢిల్లీనుంచి వచ్చినవాడు పార్టీని భ్రష్టం చేయడానికి దోహదం చేయాలేగాని పార్టీ బలపడడానికి, అభివృద్ధికావడానికి దోహదంచెయరాదని పార్టీలోని అన్ని వర్గాలవారు ఒప్పుకుంటున్నారు.

ఎ.ఐ.సి.సి. కార్యదర్శికి విఎల్లనికా వర్గం తమ వాదనను లిఖితపూర్వకంగానో, మౌఖికంగానో వివరించుకోవచ్చని ఒక వర్గాన్ని నిందిస్తూ బహిరంగంగా నినాదాలు ఇవ్వడం పార్టీకి ప్రయోజనం చెయ్యే పద్ధతి కాదు. పి.సి.సి అధ్యక్షుని మార్చవద్దని చెప్పడం తప్పుగా ఎవరూ భావించడం లేదు. కాని అధ్యక్షునికి వ్యతిరేకంగా బహిరంగంగా నినాదాలు ఇవ్వడం మంచిది కాదన్న అభిప్రాయం వ్యక్తమైంది.

రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ బలపడుతున్న సమయంలో ఈ విధంగా పార్టీ శ్రేణుల అయోమయానికి ప్రజలు జనకలమో కాంగ్రెసు వాదులు ఆలోచించుకోవలసిన సమయం వచ్చింది. రకరకాలుగా ఎన్ని విభేదాలున్నా, కాంగ్రెస్‌పార్టీ పరువు పోకుండేందుకు పార్టీ సభ్యులు చేయగలిగినంత సహకారం అందించాలి.

పార్టీ బలపడుతూ రాష్ట్రంలో కాంగ్రెసువాదులే పార్టీని రచ్చకీడ్చడం వల్ల ప్రతిపక్షాలు ముఖ్యంగా అధికార పక్షమైన తెలుగుదేశం వారు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఇటీవల ముఖ్యమంత్రి జరిపిన సంప్రదింపులలో రాష్ట్రంలో కాంగ్రెస్ బలపడుతోందని మిత్రపక్షాల నాయకులు అందోళన వ్యక్తం చేసారు కూడా. ఉత్తరాదిలో రాజీవ్‌గాంధీ బలపడుతోంది. రాష్ట్రంలోకాంగ్రెస్ బలపడడం వల్ల బలపడుతోందని కొందరు ప్రతిపక్ష నాయకులు ముఖ్యమంత్రిని హెచ్చరించారనీ, దానికి అయన 'నిజమే, కాంగ్రెస్ బలపడుతోంది' అని జవాబు చెప్పారనీ తెలుస్తోంది. ఇటువంటి సమయంలో కాంగ్రెస్ వాదులకి ముఠాతగాదాలు పార్టీకి ఎంత అనర్థదాయకమని ఒక ప్రతిపక్ష నాయకుడు అన్నాడు.

రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీ అనేక ముసిసిపాలిటీలను, మండలాలను స్వాధీనం చేసికొంది. ఇలాంటి పరిస్థితిలో కాంగ్రెసు వారు తమ అంతరంగిక విభేదాలను విస్మరించి, పార్టీ విజయానికి కృషి చేయవలసి ఉంది.

ఆరుసూత్రాల పథకాన్ని రద్దుచేస్తే తెలంగాణా ప్రజలు సహించరు

(ఆంధ్రపత్రికప్రతినిధి)
హైదరాబాదు, జూలై 17:

ఆరు సూత్రాల పథకాన్ని రద్దు చేస్తే రెండు కోట్ల తెలంగాణా ప్రాంత ప్రజలు మౌనంగా చూస్తూ ఉరుకోరని తెలంగాణా నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

రాష్ట్ర ప్రభుత్వం తొందరపాటుగా ఆరుసూత్రాల పథకాన్ని గనుక రద్దు చేస్తే ఆ పరిణామం కొనసాగించడానికి ఎన్నిక్యాగైనా చేసి తెలంగాణా ప్రాంత ప్రజలు పోరాటం జరపగలరని తెలంగాణా ఎన్.జి.ఓ.ల సంఘ రాష్ట్ర కార్యవర్గం ఒక తీర్మానంలో స్పష్టం చేసింది.

ఈ సంఘ కార్యవర్గ సమావేశం ఆదివారం హైదరాబాదులో జరిగింది. ఈ సమావేశం చేసిన తీర్మానాలను తెలంగాణా ఎన్.జి.ఓ.ల సంఘ అధ్యక్షుడు శ్రీ టి. స్వామినాథం. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. కృష్ణారెడ్డి పత్రికలకు విడుదల చేశారు.

ఆరు సూత్రాల పథకాన్ని రద్దుచేసే ప్రతిపాదనను మంత్రివర్గానికి ప్రతిపాదిస్తున్నట్లు ముఖ్యమంత్రి సూచించినట్లు పత్రికలలో వచ్చిన వార్త పట్ల ఈ సమావేశం తీవ్ర అభ్యంతరం తెలిపింది.

పొదుపు చర్యల క్రింద ఆరు సూత్రాల పథకాన్ని రద్దు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సు చేయడం పట్ల ఈ సమావేశం తీవ్ర నిరసనను వ్యక్తపరిచింది.

అప్పట్లో అనేక సమస్యలను పరిశీలించిన మీదనే ఆరుసూత్రాలపథకం కేంద్ర ప్రభుత్వం రూపొందించినదనీ, ఇది రాష్ట్రప్రభుత్వ సృష్టికాదనీ, దీనిని గౌనసాగించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని ఈ సమావేశం నిర్ణయించింది.

ఇలా వుండగా, పొదుపు చర్యల పేరిట ఉద్యోగులు అనేక సంవత్సరాలుగా పొందుతున్న సౌకర్యాలను, సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడం పట్ల ఈ సమావేశం తీవ్ర అసంతృప్తిని వ్యక్తపరిచింది. ఇందువల్ల ప్రభుత్వ సిబ్బందిలో నిరాశ, నిస్పృహలు పెరిగిపోతున్నాయనీ, వీరిలో పెరిగిన అసంతృప్తి ఎక్కడకుదారితీస్తుందో ఎవరూ ఊహించలేరని సమావేశం మరో తీర్మానంలో హెచ్చరించింది.

ఉద్యోగ సంఘాలతో సంబంధం లేకుండా ఉద్యోగుల సమస్యలపై నిర్ణయాలు చేస్తామని ముఖ్యమంత్రి శ్రీ రామారావు గతంలో ప్రకటించినప్పటికీ అందుకు విరుద్ధంగా వ్యవహరించడం పట్ల నిరసన వ్యక్తం చేసింది. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాన్ని ఈ ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని ఈ సమావేశం పేర్కొంది.

రెవెన్యూ మండలాలను పంచాయతీ మండలాలలో విలీనం చేయబోమని 1986 జనవరి 24న ప్రభుత్వం ఉత్తర్వులిచ్చి, మండల, జిల్లా ప్రజా పరిషద్ అధ్యక్షుల ప్రాంతీయ పదవులు నిపాత్రుల పేరుతో దొడ్డిదారిని తిరిగి అదే ప్రతిపాదన చేయడం అన్యాయం, అక్రమమని ఈ సమావేశం విమర్శించింది.

ఈ విలీనంవల్ల రాజకీయ నాయకులు ఇష్టాఇష్టాలకు అనుగుణంగా వివిధస్థాయిలతో రెవెన్యూ సర్వే తీర్మానాలు తారుమారుఅయ్యే పరిస్థితి ఏర్పడగలదనీ, ఈవల్ల ఎవరికీ న్యాయం జరగదని సమావేశం అభిప్రాయపడింది.

ఉద్యోగులు, ముఖ్యంగా ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఈ ప్రతిపాదనను ఖండిస్తున్నట్లు సమావేశం తీర్మానించింది.

54 కోటల రక్షణకు 5 కోట్ల పథకం సిద్ధం

విజయవాడ, జూలై 17:

ప్రాచీన సంస్కృతిని పరిరక్షించటానికి రాష్ట్రంలోని 54 చారిత్రక దుర్గాలను అభివృద్ధి చేయటానికి రాష్ట్ర పురావస్తు, ప్రదర్శనశాలల శాఖ పథకం సిద్ధంచేస్తోంది.

ప్రాచీన దుర్గాలుగా గుర్తించిన 54 కోటలను పునరుద్ధరించి, పర్యవేక్షణ జరిపి, పర్యాటకులకోసం రోడ్లు, యితర సౌకర్యాలుకల్పించటానికి కేంద్రమానవశక్తి వనరులశాఖ నుండి యీ పథకానికి ఐదు 5 కోట్లు సహాయం కోరనున్నట్లు రాష్ట్ర పర్యాటక మంత్రి శ్రీ అల్లాడి వి. రాజకుమార్ తెలిపారు.

ఆయా కోటల పరిహద్దులను గుర్తించి సంఘ వ్యతిరేక శక్తులు వాటిని పాడు చేయకుండా తగిన చర్యలు తీసికోవాలని జిల్లాకలెక్టర్లను ఆదేశించినట్లు ఆయన చెప్పారు.

విజయవాడ వద్ద కల కొండపల్లి కోటను ఆయన సందర్శించారు. ఇటీవలి కాలంలో యీ కోట చాలా విధ్వంసానికి గురైంది. ఈ కోటకు గల 18 కి.మీ. పొడవైన ప్రహరీ గోడలోని గ్రానైట్ రాళ్ళను వాలా వరకూ కొందరు దుండగులు ఎత్తుకుపోయారు. ఈ దాడుల్లానికి పాల్పడిన వారి వివరాలను కనుగొనవలసిందిగా పురావస్తు డైరెక్టర్ డాక్టర్ వి.వి. కృష్ణశాస్త్రిని మంత్రి ఆదేశించారు. ఆ దుండగులను శిక్షించవలసి, దారిత్రాత్మక కట్టడాల భద్రతకు శిక్షపడేలా ఆయన చెప్పారు. ఇలాటి దుండగాలు జరుగకుండా చూడటంలో ప్రజలు, స్థానికాధికారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

తీర్థంకర క్షేత్రట్రస్టు రు 1లక్ష విరాళం యివ్వటానికి ముందుకు వచ్చిందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో జైన మతాధ్యయానికి తోడ్పడే యీ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి శ్రీ రామారావు అవసరమైన నిధులు మంజూరుచేయడానికి అంగీకరించారని శ్రీ శాస్త్రి తెలిపారు.

జైనమతాధ్యయనానికి తోడ్పడే విధంగా ప్రస్తుతం ప్రభుత్వ ప్రదర్శనశాలల్లోనూ, పురావస్తుశాలల్లోనూ వున్న వందలాది ప్రాచీన కళాఖండాలు, వ్రాతప్రతులు, ప్రదర్శనలను దీనిలో వుంచుతామని ఆయన వివరించారు.

జైన ప్రదర్శనశాల

రాజధానిలోని ప్రభుత్వ ప్రదర్శనశాల ప్రక్కనే పబ్లిక్ గార్డెన్స్‌లో జైన పురావస్తు ప్రదర్శన పరిశోధనశాలను నెలకొల్పుతామని పురావస్తు డైరెక్టర్ శ్రీ కృష్ణశాస్త్రి తెలిపారు.

రాష్ట్రంలో యిలాటి ప్రదర్శనశాల నెలకొల్పటం యిదే ప్రథమం.

మొత్తం రు. 6.5లక్షలు వ్యయం కాగల యీ ప్రాజెక్టును దిగంబరజైన తీర్థంకరక్షేత్ర ట్రస్టు చేపడుతోంది.

ప్రస్తుతం 16జిల్లాలలో 22 ప్రదర్శనశాలలు వున్నాయి. ఆంధ్ర విశ్వవిద్యాలయం తమ ఆవరణలో ఒక ఎకరంస్థలం, రు 10లక్షలు ప్రదర్శనశాల స్థాపనకు యివ్వటానికి అంగీకరించిందని ఆయన చెప్పారు.

ఇటీవల 14వ శతాబ్దిబహమనీరాజు చెందిన 46 వెండి నాణేలు దొరికిన శ్రీకాకుళంలోనూ, విజయనగర కాలానికి చెందిన 500 బంగారు నాణేలు దొరికిన బుమ్మంలోనూ మ్యూజియంలనునెలకొల్పుతామనిశ్రీశాస్త్రి అన్నారు.

ఇదిలావుండగా మహబూబ్‌నగర్, కర్నూలు జిల్లాలలోకృష్ణానది సుంపుకు గురైన ప్రాంతాల నుండి తరలించి ప్రాచీన కళాఖండాలను, పురావస్తువులను భద్రపరచి అపురూప కళా ప్రదర్శనశాలను నెలకొల్పుటానికి హైదరాబాద్‌లో నిర్మిస్తున్న స్థూపాకార "శ్రీశైలం పెవిలియన్" పూర్తవగానే ప్రారంభిస్తామని శ్రీ కృష్ణశాస్త్రి చెప్పారు.

ప్రతిజిల్లాలోనూ...

రాష్ట్రంలోని 23జిల్లాలలోనూ కనీసం ఒకటి చొప్పున ప్రదర్శనశాలలను నెలకొల్పాలని ప్రభుత్వం పథకం సిద్ధం చేసిందని శ్రీ శాస్త్రి చెప్పారు.

ముగ్గురు ప్రధానుల అకస్మిక సమావేశం

న్యూఢిల్లీ, జూలై 17:

స్పెయిన్‌లో విశ్రాంతి పర్యటనకు వచ్చిన ఫ్రాన్స్ ప్రధాని శ్రీ మిషెల్ రోకార్డ్ అనుకోకుండా భారత ప్రధాని శ్రీ రాజీవ్, స్పెయిన్ ప్రధాని శ్రీ సిలిస్ గొన్జాలెజ్‌లను కలుసుకున్నారు.

శ్రీ రాజీవ్ మాడ్రిడ్‌లో వున్నారని తెలిసిన శ్రీ రోకార్డ్ ఆయనను కలుసుకోవాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. శ్రీ రాజీవ్ ఆ ఆహ్వానాన్ని ఆంగీకరించటంతో ముగ్గురు ప్రధానులూ సమావేశమయినారు. వారు 45 నిముషాలపాటు చర్చలు జరిపారు.

శుక్రవారంనాడు ఇన్‌సాట్ 1సి. ప్రయోగం

న్యూఢిల్లీ, జూలై 17:

ఇన్‌సాట్-1సి ఇంకా అంతరిక్షంలో ప్రవేశించనేలేదు. శుక్రవారంనాడు దాని ఆకాశంలోకి వెళ్ళదు. అయినా దానిశక్తిలో 95శాతాన్ని ఈ పరికే ఖరీదు సంస్థలు బుక్ చేసుకున్నాయని అంతరిక్ష సంస్థ చైర్మన్ ప్రొఫెసర్ యు.ఆర్.రావు వెల్లడించారు.

ఇన్‌సాట్ 1బికి హద్దుగా 1సిని పంపటంలేదనీ, ఇది 1బి భారాన్ని తగ్గిందనీ, దీని శక్తిలోని 95శాతం బుక్ అయినందున కక్ష్యలోకి పంపిన వెంటనే 1సిని పనిచేయించటం జరుగుతుందనీ శ్రీ రావు అన్నారు.

1బి చివరిరోజు వరకూ పనిచేయగలదనీ, అయితే దానికి రోజులు దగ్గర పడ్డాయనీ ఆయన అన్నారు.

1983 ఆగస్టు 30న ప్రయోగించబడిన ఇన్‌సాట్-1బిలో యింకా 30 కిలో గ్రాముల ఇంధనం మాత్రమే మిగిలి వున్నదనీ, ఇది 1989 జూన్ నుంచి 1990 జూన్‌లోగా ఏరోజయినా రిటైర్ కాగలదనీ ఆయన వివరించారు.

పాపం ఇన్‌సాట్ 1బికి అదినుంచీ అనేక కష్టాలు ఎదురయ్యాయి, 1బికి సమాంతరంగా పంపిన ఈ ఉపగ్రహం 1బికి పుత్రోనే నంది కొట్టటంలో ప్రారాన్నంతటినీ ఇన్వేస్టుగా భరించింది. ఇప్పుడు వయసు పైబడింది. వార్ధక్యంలో దానికి 1సినుంచి మద్దతు ఏమన్నా లభిస్తుందా అంటే 1సి శక్తిలో95శాతాన్ని ఈ పరికే బుక్ చేసుకున్నారు కాబట్టి అది 1బిని అదుపునే ఆ అవంత కూడలేదు.

జూన్ 30కి 1బి కక్ష్యలో 58 నెలలు పూర్తి చేసింది. 1984 అగస్టులో ఒక్క నెలరోజులపాటు "ఎక్లిప్స్" వల్ల లభించిన నెలవు తప్పితే మిగిలిన 57 నెలల కాలమూ అహర్నిశలూ, అవిశ్రాంతంగా పనిచేసింది. ఈ అయిదేళ్ళలోనూ మనదేశం 1బికి అందాటు పడటమే కాక దానిపై అనేక విధాలుగా ఆధారపడుతూ వచ్చింది.

1బి మన టెలికమ్యూనికేషన్ వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పు తెచ్చింది. దూరదర్శన్ దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం చేరుకున్నదంటే అది కేవలం 1బివల్లనే.

1988 జనవరికి దేశంలోని 200 టెలిపజన్ కేంద్రాలు, 98 రేడియో కేంద్రాలు ఇన్‌సాట్ వ్యవస్థ క్రిందికి వచ్చాయి.

ఇక ఇన్‌సాట్ 1బి ప్రతిరోజూ అటూఇటూ చేరవేసే టెలిఫోన్ సంభాషణల సంఖ్య వేలల్లో వుంది.

భూమికి 36000 కిలోమీటర్ల దూరంలో స్థిరకక్ష్యలోవున్న 1బి ఇప్పటికి 25000 వాతావరణ ఫోటోలను భూమికి పంపింది. ఈ ఫోటోలను రోజూ మనం దూరదర్శన్‌లో చూస్తూనే వున్నాం.

తుఫాన్ ఎప్పుడు ఎక్కడ తాకుతుందనే విషయం ముందుగాచెప్పి ప్రజలను అదుకోవడంలో 1బి కనీసం ఒక్కసారి సంపూర్ణ విజయాన్ని సాధించింది.

ఇన్‌సాట్ 1బి ద్వారా తంతితపాలాశాఖ లభిస్తున్న వార్షిక ఆదాయం దాదాపు 45 కోట్ల రూపాయలు.

అడ్వర్‌టైజ్‌మెంట్ల ద్వారా దూరదర్శన్‌కు లభించే ఆదాయం అనేకరెట్లు పెరగటంకూడా 1బి చలవే. 1బి వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతగానో మేలు జరిగిందనీ, 1బి మీద పెట్టిన ఖర్చును అది సంపాయించుకుందనీ ఒక శాస్త్రవేత్త అన్నాడు.

1సి ప్రయోగంవల్ల 1బి ప్రాధాన్యత అవంత కూడ తగ్గదనీ. 1989 ఏప్రిల్‌లో 1బికక్ష్యలో ప్రవేశించే వరకూ 1బి పని చేస్తూనే వుంటుందనీ. అతడు వారనే రిటైరౌతుందనీ అయనఅన్నాడు.

శుక్రవారం ప్రయోగించే ఇన్‌సాట్ 1సి అంతరిక్షంలో 1బికి కొద్దిదూరంలో స్థిర నివాసం చేయగలదని ఆయన వివరించారు.

పహాడియా తిరుపతి సందర్శన

హైదరాబాద్, జూలై 17:

అఖిలభారత కాంగ్రెస్(ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ జగన్నాథ పహాడియా రాష్ట్రంలో రెండురోజుల పర్యటనలో భాగంగా ఆదివారం మధ్యాహ్నం నగరంనుంచి తిరుపతికి విమానంలో బయలుదేరి వెళ్ళారు.

పట్టాలుతప్పిన గూడ్సుబండి

విశాఖపట్టణం, జూలై 17

ఇక్కడకు 50 కి.మీ దూరంలోని కోటబొమ్మాళి రైల్వేస్టేషన్‌వద్ద ఒక గూడ్స్‌రైలు వెళ్ళిన 30వాగన్లు పట్టాలుతప్పాయి. ఈ సంఘటన శనివారం జరిగిందంటే రైళ్లరాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

"అరుష్ ఉచిత బహుమతుల పథకం"లో పాల్గొనండి. అన్ని బహుమతులు పొందండి



TRANSPORT ARUSH
ARUSH PARCEL SERVICE
3-6-102/A/B/C, II Floor, Shahedyar Jung Road, Basheerbagh, Hyderabad-500 029. Phone: 241366
DAILY PARCEL SERVICE
మీ సరుకులు మేము తరలిస్తాం. మీ బహుమతులు మీరు పొందండి.
స్కీమ్ 100 రోజులు మాత్రమే. 18.7.88 నుంచి 25.10.88 వరకు మాత్రమే.
TARA • APS • 887

నిత్య భారతం

అబ్బుల్దాదా రగరు
అంతా తమాషా చేస్తున్నారు
అధికార పార్టీకి సపోర్టు
అన్ని ప్రతిపక్షాలకీ ఆల్ రైటు!
అదేదో పుస్తకమట
అంతా రాసి పారేస్తారట
అందరినీ కడుగుతారట
అక్రమాలను బైట పెడతారట!
ప్రజల సంగతో మరి
ప్రభువులు మరచారాయిరి
ఆ మరువు ముదిరితే మరి
అసలుంటుందా "గిరి"!

-శ్రీరమేశ

బడిమానే పిల్లలతో ప్రాథమిక విద్యకు గ్రహణం

న్యూఢిల్లీ, జూలై 17

ఒకదోతరగతి మొదలుకుని ఆయిదోతరగతివరకు 60శాతం విద్యార్థులు, మిగతా తరగతుల్లో 14ఏళ్ల వయోపరిమితిలోపు 75శాతం విద్యార్థులు మధ్యలో బడిమానేస్తున్నందువల్ల కేంద్ర ప్రభుత్వ సార్వత్రిక విద్యా పథకం అమలు విఫలమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ విషయం ఇటీవల పబ్లిక్ అకౌంట్స్ కమిటీ దృష్టికి కూడా వచ్చింది. అతిదుర్భరమైన పరిస్థితుల్లో కాయకష్టం చేసుకుంటూ ఏకరమైన విద్యార్జనకు పోరుకోసుందాడుతున్న బాలుర దీనావస్థ గురించి పరిశోధక బృందం ఒకటి పర్యే కూడా నిర్వహించింది. 6.14 సంవత్సరాల మధ్య వయస్కులైన పిల్లల జనాభా 1995 నాటికి 18కోట్లకు చేరుకుంటుందని అంచనా. సార్వత్రిక ప్రాథమిక విద్యా పథకాన్ని అమలు జరపడానికి రాష్ట్రాలు ఉత్సాహంతో ముందుకు వచ్చి, కేంద్రం కూడా త్వరితంగా వాటికి తగిన నిధులు సమకూరు చేయక పోతే ప్రగతి పూజ్యమని అంటున్నారు.

మధ్యలో బడిమానేసే పిల్లల విషయంలో అందుకు 56 కారణాలున్నాయని ఒక సర్వేలో వెల్లడయిన సంగతి పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పి.ఏ.సి)కి తెలియజేశారు. ప్రాంతాలవారీ, రాష్ట్రాలవారీగాను, ఇంకా మండలాలవారీగాను చదువుమధ్యలో ఆపేసే పిల్లలసంఖ్యలో తేడా ఉన్నందువల్ల అసలీ సమస్యకు మూలమేమిటో తెలుసుకుని యుద్ధప్రాతిపదికపై దాన్ని పరిష్కరించాలని పి.ఏ.సి. ప్రభుత్వానికి సూచించింది. పరకరాల ప్రోత్సాహంలో మరింతమందిపిల్లలను చదువువట్ల ఆకర్షించాలని కమిటీ భావించింది. బడిపిల్లలకు యూనిఫాంలు, పుస్తకాలు, షూస్‌వంటివి ఇవ్వజూపడం మధ్యాహ్నభోజనపథకం వంటివి ప్రవేశపెట్టడంవంటి కొన్ని రాష్ట్రాలు చేపట్టిన చర్యలను అభినందిస్తూ, అన్ని రాష్ట్రాలలోనూ ఇటువంటి పథకాలే ఏకరీతిగా అమలుజరిపే చర్యలు తీసుకోవాలని కమిటీ కేంద్రానికి సిఫార్సు చేసింది.

చదువుకోవలసిన వయసులో బలవర్కుల పరిస్థితులలోబడి పనిచేసి పొట్టపోసుకుంటున్న పసిపిల్లలమీద 1980-81లో జాతీయస్థాయిలో జరిపిన సర్వే ప్రకారం దేశంలో 45లక్షల 40లక్షల మంది పిల్లలు కష్టపడి పని చేస్తున్నట్లు తేలింది. వీరిలో అర్హతపరులు కేవలం 23 లక్షల మంది మాత్రమేనని వెల్లడైంది. చదువు మాని పని పాటలలో గడిపే పిల్లల జనాభాలో 80 శాతం గ్రామాల్లోనూ, మిగతా పట్టణాల్లోనూ ఉన్నారు. పట్టు విడుపుగాని బాల కార్మికులను ప్రాణాలకు భద్రతకూడా లేని వాతావరణంలో రోజుకు 10 నుంచి 15 గంటలదాకా పని చేయిస్తుండడం హృదయవిదారకరం. పోషకస్థానికి తగిన పరితపనున్న వారికి దక్కుతూన్నదాలంటే అదీలేదు. తమిళనాడు అగ్గిపెట్టెల పరిశ్రమలో రోజుకు లక్షరూపాయి నుంచి 3 రూపాయలలోపు కూలికి పనిచేసే పిల్లలున్నారంటే నమ్మశక్యం కాదు.

కేంద్రం చేపట్టే ఏ పథకమైనా సక్రమంగా అమలు కావడం దాని పర్యవేక్షణ మీద ఆధారపడి ఉంటుంది. ప్రాథమిక విద్యా వ్యాప్తి పథకం అమలు పర్యవేక్షణకు మంత్రిత్వశాఖలో ఒక్క డెస్క్ ఆఫీసర్ మాత్రమే ఉన్నాడు. ఈ పథకం అమలు పర్యవేక్షణ లోపాన్ని పి.ఏ.సి 1986లోనే అడిట్‌లో నూనిచినప్పటికీ ప్రభుత్వం తగిన నివారణ చర్యలు తీసుకోవడం రెండేళ్ళ తర్వాత ప్రారంభించింది. వృత్తి విద్యాపథకం గతంలో దెబ్బతిన్నదంటే, అది ప్రణాళికలో విశ్వాసం కలిగించలేక పోయింది. ఈ పథకం అమలుకు స్కూళ్ళలో ఏర్పాటు చేయవలసిన వసతులు, తగినన్ని నిధులవంటివి ప్రభుత్వం సమకూర్చలేకపోయింది. దీంతో వృత్తి విద్య అభ్యసించినవారు అర్హించిన స్థాయిలో నైపుణ్యం అలవరుచుకోలేక పోయారు. అంతేకాకుండా వృత్తి విద్య అభ్యసించే వారికి ఉపాధి దొరికే విధంగా ప్రభుత్వ రిక్రూట్‌మెంట్ విధానంకూడా మార్పు చెందలేదు. తర్ఫీదుపొందిన వారికి ఉద్యోగం దొరుకుతుందన్న హామీ లేకుంటే ఈ పథకంనిరూపయోగమవుతుంది. వృత్తివిద్యా విధానం అమల్లో ఈ లోపాలను సవరించడంతో పాటు, దీని అవసరతను ప్రజానీకం త్వరగా గుర్తించి ఆదరించేందుకు ప్రభుత్వం ప్రజాప్రచారసాధనాలు సేవలనుకూడా వినియోగించుకోవాలి.

ఇది రాక్షస శరకోపం కాదు- రష్యాలో భువన విజయం

వందమందికిఒకేసారిపెట్టే శరకోపంలాఉంది- చిత్రంలోని డోం. కొందరు దీన్ని చూసి బృహత్ కూర్మావతారం అన్నారు; ఎవరే విధంగా పోల్చినా ఈ చిత్రంలోనిది ఒక మహా భవనం. ఇప్పటిమాటల్లో చెప్పాలంటే సిటీ సైజ్



ఉంది. పైకప్పును పలుచటి కాంక్రీటు రేకులతో సర్దారు. ఈ రేకులకు సిమెంటు, ఇనుం ఎక్కువ పట్టదు.

సాధారణమైనరేకులకంటె ఇవి ఎక్కువకాలం మన్నుతాయి. రహస్యం అంతా ఎక్కడుందంటే ఈ రేకులలను అమర్చడంలోనే ఉంది.

ఇటువంటి భవనాలను చాలాకట్టుకోవడానికిప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

భవనం. దీనికడుపులో వ్యాయామశాలలు మార్కెటులు బస్ డిపోలు వస్తు ప్రదర్శనశాలలు ఇమిడి ఉంటాయి. మాస్కోలో, యుక్రేనియన్‌లోని స్నగరాలలో, సమర్‌ఖండ్‌లో ఇటీవల సంవత్సరాలలో ఇలాంటి భవనాలు కనబడతాయి.

ఇంత పెద్దగుమ్మటాకార భవనం సీలింగ్‌కి సపోర్టు ఏమీ లేదు. అయితే 1980లో మాస్కోలో ఒలింపిక్స్‌గేమ్స్‌కి ప్రత్యేకంగా కట్టిన డ్రుజ్‌బా క్రీడా కేంద్ర భవనానికి మాత్రం 96 మీటర్ల వెడల్పు స్పాన్ అమలు పర్యవేక్షణకు మంత్రిత్వశాఖలో ఒక్క డెస్క్ ఆఫీసర్ మాత్రమే ఉన్నాడు. ఈ పథకం అమలు పర్యవేక్షణ లోపాన్ని పి.ఏ.సి 1986లోనే అడిట్‌లో నూనిచినప్పటికీ ప్రభుత్వం తగిన నివారణ చర్యలు తీసుకోవడం రెండేళ్ళ తర్వాత ప్రారంభించింది. వృత్తి విద్యాపథకం గతంలో దెబ్బతిన్నదంటే, అది ప్రణాళికలో విశ్వాసం కలిగించలేక పోయింది. ఈ పథకం అమలుకు స్కూళ్ళలో ఏర్పాటు చేయవలసిన వసతులు, తగినన్ని నిధులవంటివి ప్రభుత్వం సమకూర్చలేకపోయింది. దీంతో వృత్తి విద్య అభ్యసించినవారు అర్హించిన స్థాయిలో నైపుణ్యం అలవరుచుకోలేక పోయారు. అంతేకాకుండా వృత్తి విద్య అభ్యసించే వారికి ఉపాధి దొరికే విధంగా ప్రభుత్వ రిక్రూట్‌మెంట్ విధానంకూడా మార్పు చెందలేదు. తర్ఫీదుపొందిన వారికి ఉద్యోగం దొరుకుతుందన్న హామీ లేకుంటే ఈ పథకంనిరూపయోగమవుతుంది. వృత్తివిద్యా విధానం అమల్లో ఈ లోపాలను సవరించడంతో పాటు, దీని అవసరతను ప్రజానీకం త్వరగా గుర్తించి ఆదరించేందుకు ప్రభుత్వం ప్రజాప్రచారసాధనాలు సేవలనుకూడా వినియోగించుకోవాలి.

ఆదిలాబాద్ జిల్లాలో కుటుంబ నియంత్రణ

ఆదిలాబాదు, జూలై 17 :

ఆదిలాబాదు జిల్లాలోని నాలుగు పట్టణాలలో ఈ క్రింద తెలియపరచిన శిబిరాలలో ఉచిత లాప్రోస్కోపిక్ పైరెక్టమీ శస్త్రచికిత్సా శిబిరాలు నిర్వహిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రకటించారు. జూలై 20 ప్రభుత్వ ఆస్పత్రి, బోథ్. 22- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తాంసూర్. 23. ప్రభుత్వ ఆస్పత్రి, లక్సెట్టిపేట. 28- ప్రభుత్వ ఆస్పత్రి, ఉట్నూరు.

తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రాలు

ఆదిలాబాదు, జూలై 17 :

ఈ సంవత్సరం ఆదిలాబాద్ జిల్లాలోని 12 మండల కేంద్రాలలో తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రాలు ప్రారంభిస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా॥ ఎ. వి. దేవరాజ్ తెలిపారు. క్రొత్తగా ప్రారంభించబోయే ఈ కేంద్రాలతో జిల్లాలోని మొత్తం 52 మండల కేంద్రాలలోను తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రాలను నెలకొల్పడం పూర్తవుతుందని ఆయన చెప్పారు.

స్టార్‌ఫార్స్‌కు నిధులు తగ్గింపు

వాషింగ్టన్, జూలై 17 :

అమెరికా కాంగ్రెస్ రక్షణ శాఖ బడ్జెట్‌ను రు.299 వందలకోట్లతో ఆమోదించిందని 'పెంటగాన్' ఒక ప్రకటనలో తెలిపింది. అయితే అధ్యక్షుడు శ్రీరీగన్ "స్టార్‌వార్స్" కొరకు అడిగిన మొత్తంలో కోత విధిస్తూ ఈ బిల్లును ఆమోదించాడు.

రక్షణ శాఖ బడ్జెట్‌పై జరిగిన ఓటింగ్‌లో శ్రీరీగన్ అభ్యర్థనకు వ్యతిరేకంగా 220మంది డెమోక్రట్‌లు ఓటు చేశారు. ఆయుధ బడ్జెట్‌పై విధించిన కోతకు వ్యతిరేకంగా రిపబ్లికన్ పార్టీ సభ్యులు 183మంది ఓటు చేశారు.

మత్తు పదార్థాల వినియోగంపై నియంత్రణలు విధించే సంఘాల వసులను విస్తృత పరిచేందుకు పెంటగాన్‌కు అదనపు కేటాయింపులు జరిగాయి.

అయితే రక్షణ శాఖ శ్రీరీగన్ ప్రతిపాదనకు విధించిన కోత అతి స్వల్పమయినదిగా 'పెంటగాన్' పేర్కొంది. గతంలో రు.301 వందల కోట్లు కేటాయించగా ఇప్పుడు 299.5 మాత్రమే కేటాయించారు.

సెప్టెంబర్ 5న సమ్మె: కాలేజిటీచర్ల నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 17:

తమ కోర్కెల సాధనకై సెప్టెంబర్ 5వ తేదీన దేశవ్యాప్తంగా మూకుమ్మడిగా సమ్మెజరపాలని అఖిల భారత విశ్వవిద్యాలయ, కళాశాల అధ్యాపకుల సంఘాల సమాఖ్య నిర్ణయించింది.

సమాఖ్య ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ మృణ్మయ భట్టాచార్య, ఉపాధ్యక్షుడు శ్రీ పి. భాస్కరరావు ఆదివారం పత్రికా ప్రతినిధుల సమావేశంలో పై విషయం తెలుపుతూ, ఉపాధ్యాయ దినోత్సవమైన సెప్టెంబర్ 5న దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులు "వెన్నుపోటు"దినంగా పాటిస్తారని తెలిపారు.

దేశవ్యాప్తంగా 2 లక్షల 30 వేల మంది విశ్వవిద్యాలయాలు, కళాశాలల లోపనిచేసే అధ్యాపకులు 32 రోజుల సమ్మె అనంతరం కేంద్ర ప్రభుత్వానికి, సమాఖ్యకు మధ్య ఒప్పందం కుదిరి ఏడాది అయినప్పటికీ, ఒప్పందంలో అంగీకరించిన కోర్కెలపై సమగ్ర ఉత్తర్వుల జారీ చేయంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని వాడు విమర్శించాడు.

ఈ విషయమై అనేక పర్యాయలు మంత్రిని, అధికారులను కలుసుకొని విజ్ఞప్తి చేసినప్పటికీ "అతిత్వరలో" ఉత్తర్వులు జారీ చేస్తామని చెప్పడమే తప్ప ఆ సమయం ఎప్పుడు వస్తుందో అర్థంగావడంలేదని వాడు అన్నాడు.

ఈలోగా కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ ఉపాధ్యాయ వ్యతిరేకమైన, అప్రజాస్వామికమైన అనుసప్రతులు, ఇతర సంస్థల బిల్లును తీసుకు వచ్చిందని వాడు పేర్కొన్నాడు.

గతంలో కుదుర్చుకొన్న ఒప్పందాన్ని అమలు జరపాలని, విద్యారంగంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉపాధ్యాయ వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, ఆగస్టు 4న ఢిల్లీలో పార్లమెంటుకు పెద్ద ఊరేగింపు జరపాలని నిర్ణయించినట్లు వాడు తెలిపాడు.

అనుసప్రతులు, ఇతర సంస్థల బిల్లుకు వ్యతిరేకంగా జరిగే ఈ ఊరేగింపులో ప్రాథమిక ఉపాధ్యాయులలో బాటు, అనుసప్రతులలో పని చేసే ఉద్యోగులుగూడా పాల్గొంటారని వాడు చెప్పాడు.

కేంద్ర ప్రభుత్వంలోబాటు అనేక రాష్ట్రప్రభుత్వాలుగూడా ఉపాధ్యాయుల పట్ల కక్ష సాధింపు చర్యలు అవలంబిస్తున్నాయనీ, అందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గూడా ఒకటనివాడు అన్నాడు. అన్ని సాయంకళాశాలలను, పరియంట్రల్ కళాశాలలను మూసివేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వాడు వ్యతిరేకించాడు.

కళాశాల విద్యాప్రమాణాన్ని మెరుగు పరచడానికి బదులు ఉపాధ్యాయుల పనిదినాన్ని పెంచాలన్న ప్రభుత్వ నిర్ణయం వారి ఉద్యోగానికే ఖేదకరం పరిణమించిందన్నాడు, తాత్కాలిక లెక్చరర్లను ఇంక్రిమెంట్లు నిలిపి వేయడం, సిబ్బందికి నెలవారీ జీతాలు జాప్యం చేయడం వంటి ఉపాధ్యాయ వ్యతిరేక చర్యలను వాడు నిరసించాడు.

విజయవాడలో వర్షాలు: రాయిదొర్లిపడి ఇద్దరి మృతి

(ఆంధ్రపత్రికప్రతినిధి)

విజయవాడ, జూలై 17:

ఇక్కడి రామరాజ్యనగర్‌లో శనివారంరాత్రి పదిగంటల సమయంలో కొండరాయి విరిగి ఒక ఇంటిపై పడగా ఇద్దరుపిల్లలు దుర్మరణం చెందారు. వారి తల్లి గాయాలతో ఆస్పత్రిపాలైంది.

ఇక్కడ గత 24గంటల్లో 102 మి.మీ.ల వర్షం కురిసింది. ఈ సీజన్లో ఒక రోజులో ఇంత భారీవర్షం పడటం ఇదే ప్రథమం.

నగరంలో అనేక పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. నగరంలో అగ్నిమాపకదళం వారి వంసింగ్ యంత్రాలు నీటిని తోడుతున్నాయి. అవి చాలక ఇతర చోట్లనుండి కూడా తెప్పించే ప్రయత్నాలు చేస్తున్నారు.

రాత్రి పదిగంటల సమయంలో రామరాజ్య నగర్‌లోని అరేడు కుటుంబాలు ఉన్న ఇంటిపై ఒక కొండరాయి భారీగా పడింది.

ఆ ఇంటి వెనుక బోర్డర్‌లో నరసింహులు అనే లారీ డ్రైవర్ కుటుంబం కాపురం ఉంటుంది. అతను డ్యూటీపై వెళ్ళాడు.

భార్య ఏసమ్మ, పిల్లలు మేరీ (6), పాపారావు (ఏడాదిబిడ్డ) ఇంట్లో ఉండగా ఈ దుర్ఘటన జరిగింది, ఏసమ్మ తీవ్రంగా గాయపడింది ఏడాది బిడ్డడు మాత్రం అక్కడికక్కడే చనిపోయాడు. మేరీకి కొనఊపిరిలోనుగా అక్కడికి చేరుకున్న కొత్తపేట అగ్నిమాపకదళం పాపను బయటికి తీసి ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా మేరీ ప్రాణాలు విడిచింది. ఏసమ్మను ఆస్పత్రిలో చేర్చారు.

శనివారం రాత్రి అదివారం పగలుకూడా ఈ ప్రాంతంలో వర్షం పడుతూనే ఉంది.

పంచాయత్‌లకు అదనపు నిధులు, అధికారాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 17 :

పంచాయతీరాజ్ సంస్థలకు అదనపు నిధులు, అధికారాలు ఇవ్వడంపై ప్రభుత్వం త్వరలో కొన్ని నిర్ణయాలు చేయగలదని తెలిసింది.

ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలలోని మండల, జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షుల ప్రాంతీయ సదస్సుల నిర్వహణ పూర్తి అయింది. ఈ సదస్సులో చేసిన తీర్మానాల ఆధారంగా ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు అధ్యక్షతన జరిగే ఉన్నత స్థాయి సమావేశంలో ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు చేయగలదని తెలిసింది.

ప్రాంతీయ సదస్సులలో 9 అంశాలపై పేర్కొన్న బృందాలు క్షుణ్ణంగా చర్చలు జరిపి తీర్మానాలు చేశాయి. మూడు ప్రాంతీయ సదస్సులలో ఆమోదింపబడిన తీర్మానాలను పంచాయతీరాజ్ శాఖ అధికారులుఇప్పుడు క్రోడీకరిస్తున్నారు.

ఈ కార్యక్రమం 3 రాజుల్లో పూర్తి అవుతోంది. అనంతరం ముఖ్యమంత్రి సమక్షంలో జరిగే ఉన్నత స్థాయి సమావేశంలో వీటిపై ప్రభుత్వం కొన్ని నిర్ణయాలుచేస్తుంది.

పంచాయితీరాజ్‌లో దివ్య, రోడ్ల నిర్వహణ, విద్య తరహా నిధి పథకాలు, ప్రస్తుత చట్టంలో చేయవలసిన సవరణలు, సామాజిక అడవులు మొదలైన అంశాలపై ప్రాంతీయ సదస్సులలో ప్రత్యేక గోష్ఠులు జరిగి, అనేక తీర్మానాలు చేయబడ్డాయి.

వివాహం

ధర్మవరం వాస్తవ్యుడు శ్రీ అవుల వెంకటనారాయణ (ఎస్.బి.హెచ్.సి. 547) ద్వితీయ పుత్రిక లక్ష్మీ భారతికి, న్యాయవాది గ్రామ నివాసి శ్రీ.కె. నారాయణస్వ కనిష్ట పుత్రుడు నాగరాజుకు ధర్మవరంలో వివాహం జరిగింది.

పెట్రోలు, డీసెల్ లెవీ పెంపు

న్యూఢిల్లీ, జూలై 17 :

రోడ్ల అభివృద్ధికి ఉద్దేశించిన కేంద్ర నిధి మొత్తాన్ని పెంచడానికి పెట్రోలు, డీసెల్‌పై లెవీని పెంచుతున్నారు.

ఈ కేంద్ర నిధికోసం విధించే లెవీని మొట్టమొదటిసారిగా, డీసెల్‌పై కూడా వర్తింపచేస్తున్నారు. డీసెల్‌పై 5శాతం లెవీని విధించాలని సంకల్పించినట్లు తెలుస్తోంది.

పెట్రోలుపై లెవీని 3.5 శాతం నుండి 5శాతానికి పెంచుతున్నారు. దీనివల్ల కేంద్ర రోడ్ల అభివృద్ధి నిధికి ఏటా రు320 కోట్లు లభిస్తాయి. ప్రస్తుతం దీనికి రు10కోట్లు మాత్రమే వస్తున్నాయి.

ఈమొత్తంలో దాదాపు 65శాతాన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తమ పరిధిలోని రోడ్ల అభివృద్ధికి, మరమ్మతు పనులకు వినియోగించుకుంటున్నాయి. ఆయా రాష్ట్రాలు ఉపయోగించుకునే పెట్రోలు, డీసెల్‌ప్రాతిపదికగా యీ నిధులు చేటాయిస్తాడు, మిగిలిన మొత్తాన్ని కేంద్ర జాతీయ రహదారుల అభివృద్ధి, మరమ్మతులకు వినియోగిస్తుంది.

మండేలా జన్మదినానికి పోలీసుల ఆటంకం

జోహాన్స్‌బర్గ్, జూలై 17 :

దక్షిణాఫ్రికాలో వున్న నల్లజాతి నాయకుడు శ్రీ నెల్సన్ మండేలా 70వ జన్మదినానికి సంబంధించిన అన్ని ఉత్సవాలనూ పోలీసులు దమనతీతితో అడ్డుతేశారు.

శ్రీ మండేలాను పుంచిన జైలుకు వెళ్ళే ప్రధాన మార్గాన్ని మూసివేశారు. సోవెటాలనాడు ఆయన పుట్టినరోజు అయిపోయే వరకూ యీ మార్గంలో ఎవరికీ ప్రవేశం లేదు.

"ఫ్రీడంరన్"లో పాల్గొంటున్న అయిదుగురిని నిర్బంధించారు. జోహాన్స్‌బర్గ్ సమీపంలో శ్రీ మతి విన్నీ మండేలా గౌరవార్థం ఏర్పాటు చేసిన సభకు హాజరవ్వడానికి వచ్చే అతిథులను తిప్పి పంపివేశారు. ఒక క్రీడోత్సవాన్ని కూడా అడ్డుకున్నారు.

1962నుండి వివిధజైళ్ళలో గడిపి 1984లో జీవిత ఖైదు శిక్ష విధింపబడిన శ్రీ మండేలా జన్మదినానికి సంబంధించిన ఏ కార్యక్రమాన్నీ జరగ నివ్వరాదని పోలీసులు యత్నిస్తున్నట్లు పత్రిక వివక్ష వ్యతిరేక పార్టీ నాయకుడు శ్రీ అలన్ బోసార్ అరోపించాడు.

సభలు - సమావేశాలు

తెలుగు లలిత కళాతోరణం

సా. 7.00

గిరికాకల్యాణం. (శోభన్‌బాబు, జయప్రద)

భారతీయ విద్యాభవన- కింగ్‌కోఠి రోడ్

ఉదయం. 9.00

5రోజుల వృత్తివిద్యా శిక్షణ ప్రారంభం, భారత డైనమిల్స్ జి. ఎం. తల్వార్ హెచ్.ఎస్.జగ్గి ప్రారంభోత్సవం

శంకరమఠం-నల్లకుంట

సా.6-30

భక్తహనుమాన్ జీవితచరిత్ర శ్రీ బుర్రాధాకృష్ణమూర్తి

రవీంద్రభారతి

సా. 6-30

సాంస్కృతిక కార్యక్రమం హైదరాబాద్ ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల

జూబిలీహాల్

ఉ. 9-00 న్యాయం న్యాయవట్టంపైవర్క్‌షాప్ ముఖ్యఅతిథి ప్రధాన న్యాయమూర్తి మోగేశ్వరదయాళ్. హోంశాఖ కార్యదర్శి, శ్రీ కె.వి.వి. సుబ్రమణ్యం అధ్యక్షులు.

ఇన్‌స్టిట్యూటుఆఫ్ ఇంజనీర్స్ భారతాబాద్

సా. 5-30

స్వర్ణోత్సవ ఉపన్యాసం. డా. ఎస్.ఆర్.వల్లూరి అధ్యక్షులు. ఆర్.ఆర్.ఎల్. డైరక్టరు డా. ఎ.వి. రామారావు.

కారంచేడు కేసు వాయిదా

(నిమ్మరాజు చలపతిరావు)

గుంటూరు, జూలై 17 : కారంచేడు సంఘటనపై పోలీసు కేసు సవరించగా దళితులు రడుపున శేళ్ల, జస్టిస్ ముఖ్యమంత్రి వియ్యంకుడు దగ్గుబాటి చెంచు రామయ్య ప్రధమ ముద్దాయిగా 117 మందిపై కోర్టులో దాఖలు చేయబడిన ప్రయివేటు కేసులో ముద్దాయిలపై చార్జి నమోదు చేయుటకు జిల్లాజడ్జి శ్రీ మోహనరావు అధ్రవార్తి నాడు జరిగిన విచారణలో జూలై 26న కేసు వాయిదా వేశారు.

ఈ సందర్భంలోనే ప్రయివేట్ కేసులోని ప్రధమ ముద్దాయి శ్రీ దగ్గుబాటి చెంచురామయ్య మరో ముగ్గురుని కేసు నుండి తొలగించడవల్లనదిగా వారి న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్‌ను జడ్జి త్రోసిపుచ్చాడు. గనుక ఈ కేసుతో దగ్గుబాటికి సంబంధముందని కోర్టువిశ్వసించినట్లేనని దళిత నాయకులు శ్రీ కత్తి పద్మారావు అన్నారు.

గుడువారంనాడు జరిగిన విచారణలో 97మంది ముద్దాయిలున్న పోలీసుకేసును సెప్టెంబర్ 5న వాయిదా వేసినవిషయం పాఠకులకు తెల్పింది.

దళిత మహాసభ విమర్శ

పోలీసు కేసు, ప్రయివేటు కేసులు వేర్వేరుగా విచారణ జరిపినట్లయితే ముద్దాయిలకే లాభమని దళితులకు నష్టమని పి.వి. దళితమహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ కత్తి పద్మారావు విలేఖరులతో అన్నారు.

తమకు విశ్వాసంకల్గిన న్యాయవాదులు తమ రడుపున వాదించుటకు అవకాశం కల్పించమని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయలేదుచున్నట్లు ఆయన తెల్పారు. అలాగే న్యాయవాదులు బొడ్డా శారదం (హైద్రాబాద్), మెట్లా వెంకటసుబ్బయ్య (ఒంగోలు) ఇద్దరిని ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ పానల్‌లో చేర్పించవల్సినదిగా శ్రీ పద్మారావు కోరారు. ముద్దాయి దగ్గుబాటిని బార్‌గదిలో కూర్చోపబెట్టి పోలీసులు అతిథి మర్యాదలు చేస్తున్నారన్నాడు.

కారంచేడు సంఘటనలో పోలీసుకేసు నడుస్తుండగా దళితులు ప్రయివేట్ కేసు ఎందుకు వేయాల్సివచ్చిందని ఆంధ్రపత్రిక అడగ్గా కత్తి పద్మారావు క్రింది వివరాలు తెల్పాడు.

1985 జూలై 17 వ తేదీ భూస్వాములు దళితుల ఇళ్ళపై దాడిచేసి అడుగురిని హత్యచేసి, స్త్రీలపై మానభంగాలు జరిపాడు. ఇళ్ళుబూటీలుచేశాడు. దళితుల అధ్యర్యాన కత్తి పద్మారావు నాయకత్వంలో క్రొత్త కాంచీ వెల్సింది.

దళితులపై దాడికి ముందురోజు రాత్రి శ్రీ దగ్గుబాటి చెంచురామయ్య ఇంట్లో పథకం వేయబడినదన్నాడు. పోలీసువాడు నిందితులపై కేసు రిజిస్టర్‌చేసి సి.ఐ.సి.ఐ.డి.కి బదలాయించగా వాడు వీరాల కోర్టులో దాఖలు చేశాడు. వీరాలలో జూన్ నాలుగు ప్రధాన న్యాయమూర్తి సెషన్స్ కోర్టుకు కేసు బదలాయించారు. (కేసు నెం-80/86)

దళితులు "కారంచేడు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంచే దర్యాప్తు జరిపితే న్యాయం జరుగదని నెల్లూరుకు చెందిన పెద్దబ్బాయి సుప్రీం కోర్టుకు టెలిగ్రాం పంపగా చార్జిషీటు సక్రమంగాలేదని భావిస్తే ప్రయివేట్ కేసు దాఖలు చేసుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేసింది.

దళితులు అనేక వ్యయప్రయాసలకు లోనై వీరాల కోర్టులో దగ్గుబాటి చెంచు రామయ్యతోసహా 140 మందిపై కేసు నమోదు చేయగా కోర్టు సెషన్స్‌కు పంపాడు. (కేసు నెంబర్ ఎస్.సి. 114/88) ఈ మధ్యలో ముద్దాయిలు చట్టపరిధిమండి తప్పుకొనానికి కారణాపన చేయడానికి జిల్లాకోర్టు, హైకోర్టులలో అనేక పిటిషన్‌లు దాఖలుచేసి దళితులను ఇబ్బందులు పెట్టారు.

పోలీసుకేసు, ప్రయివేట్ కేసులోని ముద్దాయిలు, సాక్షులు ఒక వివయమై ఉత్పన్నమైనవని రెండింటిని కల్పి విచారించాలని శ్రీ శేళ్ల జస్టిస్ రడుపున న్యాయవాది శ్రీ పెట్ల వెంకట సుబ్బయ్య జూలై 14న గుంటూరు కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. విచారణ దశలో ఏర్పాటు ఏర్పాటు చేసుకొన్న న్యాయవాది కోర్టులో వాదించడానికి వీలులేదని, అతని రడుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాత్రమే వాదించుటకు చట్టం అనుమతిస్తుందని 15 వ తేది పిటిషన్ కొట్టివేశాడు. (న)

ఉత్తమనటీనటులు విజయశాంతి, అక్కినేని

మద్రాసు, జూలై 17 : 1987 సినిమాఫేర్ అవార్డులలో తెలుగు చిత్రాలకు సంబంధించి ప్రముఖ నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ఉత్తమనటుడిగాను, విజయశాంతి ఉత్తమనటిగాను ఎంపిక అయ్యారు.

దక్షిణ భారత ప్రాంతీయ చిత్రాలకు సంబంధించి సినిమాఫేర్ అవార్డులు వారంనాడు ప్రకటించబడినాయి.

తెలుగు, తమిళం, మళయాళం, కన్నడ భాషలలో వచ్చే చిత్రాలకు ప్రతి ఏడాది ఉత్తమ సినిమా, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటుడు, ఉత్తమనటి అవార్డులను సినిమాఫేర్ యిస్తూ వుంటుంది.

తెలుగులో ఉత్తమ చిత్రంగా "పడమటి సంధ్యారాగం", ఉత్తమ దర్శకునిగా శ్రీ కె. విశ్వనాథ్ (శృతిలయలు), ఉత్తమ నటుడిగా శ్రీ అక్కినేని నాగేశ్వరరావు (అత్మబంధువులు), ఉత్తమ నటిగా విజయశాంతి (స్వయంకృషి) ఎన్నికయ్యారు.

తమిళంలో భారతీరాజా నిర్మించిన "నేదం పురిదు" ఉత్తమ చిత్రంగా ఎంపిక అయింది.

ఉత్తమ దర్శకునిగా భారతీరాజా, ఉత్తమ నటుడిగా సత్యరాజ్, ఉత్తమ నటిగా రాధిక ఎంపికయ్యారు.

కన్నడంలో "పుష్పక విమానా" ఉత్తమచిత్రంగా ఎన్నిక కాగా, ఉత్తమ దర్శకుడిగా సింగీతం శ్రీనివాసరావు, ఉత్తమ నటుడిగా రమేష్‌భాబూ, ఉత్తమ నటిగా గీత ఎన్నికయ్యారు.

మళయాళంలో కిరీయదర్శనంగా ఉత్తమ చిత్రంగాను, ప్రత్యేక్‌భోతన్ ఉత్తమ దర్శకుడిగాను, నేదుముడి వేణు ఉత్తమ నటుడుగాను, శారద ఉత్తమ నటిగాను ఎన్నికయ్యారు.

ఆగస్టు 14వ యిర్కుడి సంగీత అకాడమీలో జరిగే ఒక కార్యక్రమంలో వీరికి ఈ అవార్డులు బహూకరిస్తారు.

అంగబలం కోసం టెర్రరిస్టుల కొత్తప్లాన్

న్యూఢిల్లీ, జూలై 17:

పంజాబ్‌లో పోలీసులు, భద్రతా దళాల చర్యలో తీవ్రవాదులు అధిక సంఖ్యలో మరణించటం వల్ల తమ సంఖ్యాబలాన్ని పెంచుకోవటానికి వారు కొత్త పద్ధతిని అవలంభిస్తున్నారు.

పాశ్చాత్య దేశాలలో ఆశ్రయంకోరుతున్న ఆశ్రకు వంపడాలను వారు ధనాశచూపి తమలో చేర్చుకుంటున్నారు. ఇలాటి కుటుంబాలలో ఒకరినో, యిద్దరినో తమలో చేర్చితే పెద్ద మొత్తంలో డబ్బు యిస్తామని అభిల భారత సిక్కు విద్యార్థి సమాఖ్య, బబ్బర్‌ఖాల్సా, యితర తీవ్రవాద సంస్థలు ఆశ చూపుచున్నాయి. ఈ విధంగా తమలో చేర్చుకొన్నవారికి పాకిస్తాన్‌లో శిక్షణయిస్తున్నట్లు గూఢచారి వర్గాలు తెలిపాయి.

తమకు ఒక వ్యక్తిని అప్పగించిన కుటుంబానికి వారు కోరిన దేశంలో నీదో ఒక హోదా కల్పించటానికి తీవ్ర



ఉక్కు కర్మాగారానికి రైల్వే సౌకర్యాలు

విశాఖపట్నం, జులై 17 : తర వేగంతో నిర్మాణంలో వున్న విశాఖ ఉక్కు కర్మాగారానికి నిర్విరామంగా ముడిసరుకు, బొగ్గు దిగుమతి చేయడానికి కర్మాగారంలో తయారయిన సరుకుల్ని ఎప్పటికప్పుడు ఎగుమతి చేయడానికి అవసరం అయిన రైల్వే సదుపాయాలు సమకూర్చడానికి రైల్వేవారు రూ. ఎత్తున నిర్మాణ కార్యక్రమం చేపట్టి, చాలపని అప్పుడే పూర్తి చేశారు. ఈ విధంగా రైల్వే సదుపాయాలు చేకూర్చడానికి రు.65 కోట్లు రైల్వేవారు ఖర్చు చేయనున్నారు.

ఈ రైల్వే సదుపాయాలు రెండు విధాలు వుంటాయి. మొదటిది ఉక్కు కర్మాగారం లోపల వివిధ ప్రదేశాలలో రైల్వేయార్డులు నిర్మించి, సరకునిండడానికి, సరకు ఎత్తుకోవడానికి సదుపాయాలు. దీనికి రూ 33 కోట్ల 23 లక్షలు వ్యయం అవుతుంది. కర్మాగారం లోపల 4 రైల్వేయార్డులు నిర్మించి, మొత్తం 22 కి॥మీ॥ రైల్వేలైను నిర్మిస్తారు. ఈ రైల్వేలైను స్టిస్టర్‌యార్డు, పోస్టుటిప్లర్‌యార్డు, ఎంప్టీస్ యార్డు, ఫినిషరు ప్రొడక్షన్ యార్డులమధ్య నడుస్తుంది. ఇక్కడ అత్యంత ఆధునికమైన కిలే ఇంటర్ లాకింగ్ కేబిన్సు సిస్టమ్, అత్యాధునిక సిగ్నలింగ్ సిస్టమ్ ప్రవేశపెడుతున్నారు. సింహాచలం (నాడ్డు) నుంచి ఇనుపబనిజం, బొగ్గు సరాసరి కర్మాగారంలోకి వెళ్ళిపోయే సదుపాయం ఏర్పాటు అవుతుంది. అదే విధంగా పూర్తిఅయిన ఉక్కు పరికరాలు సరాసరి విశాఖపట్నం రైలులో చేరవేసే సదుపాయం కలుగుతుంది.

ఇక్కడ ఉక్కు కర్మాగారంనుండి పైకి సరకు వెళ్ళేందుకు కల్పించవలసిన రైల్వే సదుపాయాలకోసం రైల్వేవారు వ్యయం చేస్తున్నారు. ఈ వ్యయంలో మానేకరణ ఖర్చుకూడా కలిసివుంటుంది. ఈ పథకం క్రింద వడ్లపూడి నుంచి సింహాచలం 10.5 కి॥మీ॥ రైల్వేలైను, వడ్లపూడి నుంచి విశాఖ ఉక్కుకర్మాగారం గేటు వరకూ 4 కి॥మీ॥ రైల్వేలైను, వాల్టార్ మార్షలింగ్ యార్డునుంచి "హై ఓవర్ బ్రిడ్జి" వరకూ 1.8 కి॥మీ.లు దువ్వాడ నుంచి వడ్లపూడి వరకూ 4.2 కి॥మీ॥లు రైల్వేలైను నిర్మించబడతాయి. మొత్తం ఈ 4 రైల్వేలైను కూడా విద్యుద్దీకరణ చేయబడతాయి, ఇదికాక ఉక్కుకర్మాగారానికి వెళ్ళే నేవల్ హైవే నెం.5పై ఒక ఓవర్‌బ్రిడ్జి నిర్మాణమని కూడా రైల్వేవారే చేపడుతున్నారు.

భారతదేశంలో అతి పెద్దది, అత్యంత ఆధునికమైనదీ అయిన విశాఖ ఉక్కు కర్మాగారం రెండుదశలలో పూర్తి చేయడానికి చురుకుగా పనిసాగుతోంది. ఇందులో 1.7 మిలియన్‌టన్నుల స్టీల్ ఉత్పత్తిచేసే 2వ్లాట్లు పర్నిసెస్‌వుంటాయి మొదటిదశలో ఒక పర్నెస్, రెండవ దశలో రెండవపర్నెస్ ఉక్కు ఉత్పత్తి సాగిస్తాయి. ఇప్పటి అంచనా ప్రకారం 1990 నాటికి కర్మాగారం పూర్తి ఉత్పత్తి స్థాయికి చేరుతుంది.

అమెరికా చెల్లింపులకు సమితిలో సంస్కరణలతో ముడి

వాషింగ్టన్, జులై 17 : దేశాధ్యక్షుడు శ్రీ రీగన్, సమితి కార్యదర్శి శ్రీ పెరెజ్ డి కుయెలార్ 15వతేదీన కలుసుకుని ఐక్యరాజ్య సమితి ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభంపై చర్చించారు. ఈ ప్రపంచ సంస్థ యింకా మింగు "దివాళా" స్థితిని చేటుకున్నది.

సమితిపట్ల అమెరికా తన బాధ్యతలు గుర్తిస్తున్నది. అయినా కాంగ్రెసు ప్రభుత్వం కూడా కొన్ని అంశాలు గురించి అందోళన చెందుతున్నాయి, కనుక సమితి వ్యవస్థలో కొన్ని సంస్కరణలు అవసరం" అని రీగన్ చెప్పారు.

ఈ విషయం వైట్‌హౌస్ ప్రతినిధి శ్రీ మార్లిన్ ఫిట్జ్‌వాటర్ తెలిపారు. ఏటేటా ఖర్చుల వద్ద ఎలాటి వ్యాఖ్యలు చేయకుండా కుయెలార్ న్యూయార్కుకు తిరిగి వెళ్ళారు.

ప్రస్తుత ద్రవ్యసంవత్సరంలో అమెరికా 144 మి.డాలర్లు చెల్లింపులు అనుమతించింది. దానిసుంచి ప్రత్యేక మదింపులను మినహాయించారు.

తె.దే. లోపాలను బి.జె.పి. సమర్థించదు

గుంటూరు, జులై 17 : ప్రజా సమస్యలు రాష్ట్ర ప్రయోజనాలకోసం కాంగ్రెసేతర ఏ పార్టీతో నైనా కమ్యూనిస్టులతోసహా కలిసి పనిచేయడానికి ఉద్యమాలు సాగించడానికి బి. జె. పి. సిద్ధంగా ఉందని అయితే తమలక్ష్యాన్ని కోల్పోదని, తెలుగుదేశం పార్టీ చేసే పొరపాట్లనుసమర్థించదని భారతీయజనతా పార్టీరాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎం.వెంకయ్యనాయుడు శాసన సభాపక్ష నాయకులు శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు శుక్రవారం మధ్యాహ్నం తెనాలిలో విలేఖరుల సమావేశంలో తెలిపారు.

ఫ్రంట్‌గురించి కొన్నిపత్రికల్లోవచ్చిన వార్తలపట్ల శ్రీ వెంకయ్యనాయుడువివరాలు వెలిబుచ్చుతూ మొన్నటి సమావేశంలో ఫ్రంట్ గురించిన అలోచన ప్రతిపాదన ఏ మాత్రం జరగలేదని అలాంటప్పుడు తెలుగుదేశం ముందడుగు, తాము వెనుకడుగు ఎలా వేస్తామని ఆయన అన్నారు.

16, 17 తేదీలలో తెనాలిలో జరుగబోయే బి.జె.పి రాష్ట్ర కార్యవర్గ సమావేశాలలో చర్చించబోయే ముసాయిదాను శుక్రవారంనాడు అసీసుమేరకు చర్చించి ఖరారు చేశారు.

18వ తేదీ తిరిగి అసీసుమేరకు ఈ సమావేశమవుతారు.

ఘనస్వాగతం

సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన బి.జె.పి.రాష్ట్రఅధ్యక్షులుశ్రీఎం.వెంకయ్యనాయుడు, అఖిల భారత కార్యదర్శి శ్రీ బంగారు లక్ష్మణ్ రాష్ట్ర కార్యదర్శులు శ్రీ బండారు దత్తాత్రేయ, శ్రీ వేదుగోపాలరెడ్డి, డాక్టరు రాజేశ్వరరావు, శ్రీ నాగులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ రామచంద్రారెడ్డి తదితరులకు శుక్రవారం ఉదయం తెనాలి రైల్వేస్టేషన్‌లో రాష్ట్ర కార్యదర్శి శ్రీ టి.రామాచార్యులు(తెనాలి) జిల్లా కార్యదర్శి శ్రీ భీమిరెడ్డి అంజిరెడ్డి, బి.జె.పినాయకులు శ్రీ అన్నవరపు మాణిక్యరావు, శ్రీహనుమంతరావు శ్రీ బి.సీతారామరాజు యువమోర్చా నాయకులు శ్రీ గారి సూర్యనారాయణ శ్రీసుబ్రహ్మణ్యం తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.

నేడు జరిగిన అసీసు బేరర్ల సమావేశంలో 1988 పార్టీయొక్క కార్యక్రమాలు ప్రణాళిక, రాజకీయ పరిస్థితి, రైతాంగానికి ఋణవిమోచన ఉద్యమం తెండవదశ, యువకులు, మహిళలను చైతన్యపరచి సాంఘిక దురాచారానికి వ్యతిరేకంగా ఉద్యమం తదితర విషయాలపై చర్చించి ముసాయిదాను రూపొందించారు.

అనంతరం శ్రీ వెంకయ్యనాయుడు విలేఖరులతో మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ ఇతవార్తాలాపాలు అసీ గరంలో చేసిన వార్తాలాపాలు అమలు పరచడానికి నడుం కట్టాలని, తెలుగుదేశం పొరపాట్లు ప్రతిపక్షాలు గ్రహపాటుగా కాంగ్రెసుపక్షప్రపాదంగా కారాదన్నదే బి. జె. పి. యొక్కఅభిప్రాయమని ఆయన అన్నారు.

అన్ని పార్టీలు కలిసివచ్చే ప్రజలలో నమ్మకం కలిగించాలన్నారు.

ఢిల్లీ, హైదరాబాద్‌లలో ఫ్రంట్‌లు ఏర్పడినంత మాత్రాన లాభంలేదని, జిల్లా స్థాయిలో కూడా ఒకరిని ఒకరు అవగాహన చేసుకుని నిర్మాణాత్మక చర్యలు చేపట్టాలని మొన్నటి సమావేశంలో బి.జె.పి. సూచించిందని అంతేగాని ఫ్రంట్ అనే మాట ఎత్తలేదని శ్రీ నాయుడు అన్నారు. (ని)

కర్నూలుజిల్లా గ్రంథాలయ సంస్థ

కర్నూలు, జులై 17

కర్నూలు విద్యానగర్‌కు చెందిన శ్రీ టి.హుచప్ప అధ్యక్షులుగా కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థను రాష్ట్ర ప్రభుత్వం పునర్ నిర్మాణం చేసింది.

సంస్థలో ఇతర అనధికార సభ్యులు: శ్రీ కె. వెంకటస్వామి, అశోక్‌నగర్, కర్నూలు; శ్రీ యం. నారాయణగౌడ్; శ్రీ పి.చంద్రమౌళి, అధ్యక్షులు. వాసవి గ్రంథాలయం; అళ్ళగడ్డ; శ్రీ మిద్దే చిన్న హుస్సేన్, నంద్యాల పురపాలక సంఘం సభ్యులు; శ్రీ బి.వి.నాగిరెడ్డి, సకలజనుల మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ రామచంద్రయ్య చిట్టికోనిగి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు.

శ్రీ విద్యా శాఖాధికారి, వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు, జిల్లా పౌర సంబంధాల అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, సంస్థలో ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉంటారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయం లైబ్రేరియన్ సంస్థలో ఎక్స్ అఫీషియో సభ్యుడు. కార్యదర్శిగా వ్యవహరిస్తాడు. సంస్థ సభ్యుల పదవీ కాలం మూడు సంవత్సరాలు.

ప్రపంచ తెలుగుసభల కోఆర్డినేటర్ కృష్ణంరాజు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 17

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఇంటర్నేషనల్ కో అపరేషన్ అధ్యక్షుడు డాక్టర్ టి.కృష్ణంరాజును 1990లో మారిషస్‌లో జరగనున్న మూడవ ప్రపంచ తెలుగు సమావేశాలకు కోఆర్డినేటర్‌గా మారిషస్‌లోని ఆంధ్ర మహాసభ నామినేట్ చేసింది.

పీడాధి ప్రాంతంలో ఒ.ఎన్.జి.సి. త్రవ్వకాలు

బరోడా, జులై 17 :

థార్ ఎడారి ప్రాంతంలోని పోఖర్ వద్ద భారత చమురు, సహజవాయువుల సంస్థ (ఓఎన్‌జిసి) తన త్రవ్వకాలను సాగించడానికి క్రొత్తరకం రిగ్గులను ఏర్పాటుచేసింది.

ఎడారి ప్రాంతాలలో వాతావరణానికి తగ్గట్టు ఈ ప్రత్యేకమైన రిగ్గును 7కోట్ల రూపాయలఖర్చుతో భారత భారీవిద్యుత్ పరికరాల సంస్థ తయారుచేసిందని ఒక అధికారి తెలిపారు.

"థార్ ఎడారి వంటి ప్రాంతాలలో రిగ్గుల ద్వారా త్రవ్వకాలు సాగించడం కఠినమైన, ఖర్చుతోకూడిన పని" అని ఆ అధికారి వివరించారు. రోడ్లు లేకపోవడం, ఉష్ణోగ్రతలు మూడుందడం, ఇసుక దిబ్బలులేవడం వంటివిత్రవ్వకాలకు అటంకమౌతున్నాయని ఆయన తెలిపారు. అయినప్పటికీ ఈ ప్రత్యేకంగా తయారుచేసిన రిగ్గుతో ఈ అటంకాలను అధిగమించవచ్చునని అన్నారు.

శ్రమదాన శిబిరం

మహబూబ్‌నగర్, జులై 17 : స్థానిక ప్రభుత్వ జూ॥ మహిళా కళాశాల ఎన్.ఎస్.ఎస్. విద్యార్థినులు, జిల్లాలోని రూడ్‌పూర్ మండలం క్రొత్త మొలగర గ్రామంలో ఈనెల 18నుండి 27వరకు ఒక శ్రమదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ శిబిరం ద్వారా తారురోడ్లను చేయడం, మొక్కలు నాటడం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ ప్రజల సహకారంతో నిర్వహిస్తామని ఆయన వివరించారు.

ఉద్యోగ అవకాశములు ప్రభుత్వ పరీక్షకు ఉచిత శిక్షణ

ప్రభుత్వ పరీక్షకు అర్హత 7th Class pass, 8th నుండి డిగ్రీ వారు/పెయిల్ అయిన స్త్రీ పురుషులు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలలో "Drawing Teachers"గాను, Govt. డిపార్టుమెంట్లలో 'Tracer-S'గాను, వార్తాపత్రికలలో 'Artist'గాను నియమించుటకు A.P. అంతటా 38 సెంటరులలో A.P. ప్రభుత్వంవారు నిర్వహించుచున్న ట్రైయింగ్ ప్రభుత్వ పరీక్షలకు మా కాలేజ్ పోస్టలద్వారా ఉచిత శిక్షణ ఇచ్చుచున్నది. ట్రైయింగ్ ప్రభుత్వ పరీక్ష పాస్ అయినవారు పైఉద్యోగములను నెలకు రు. 1050/- నుండి రు. 1250/- జీతంపై పొందవచ్చును. పరీక్ష పాసఅయిన వారికి Govt. of A.P. వారిచే సర్టిఫికెట్లు ఇవ్వబడును. పూర్తి వివరములకు ఈ క్రింది బ్రోషరు రు. 5/- M.O./P.O చేసినచో, స్వయంగానూ 30-7-1989 లోపుగా చెల్లించి దరఖాస్తు పారాలను పొందవచ్చును.

PRINCIPAL

SRI VENKATESWARA INSTITUTE OF CORRESPONDENCE STUDIES

Beside: J.N Govt. Polytechnic College, 2-3-529/1/13, Ramanthapur, Hyderabad-500 013

(Regd. by Govt. of A.P.)

అనంత గరేలి

సరిగ్గా మీకు అనుకూలమైన ధరలో

VIP-2

* పరిశీలన చేసినపుడు ఒకలీటరుకు అద్భుతమైన 81 కి.మీ.
* దేశంలోని ఏకైక సంపూర్ణ ఆటోమేటిక్, ఇద్దరితో-వేగము కల్గిన మోపెడ్.
* ఇద్దరికి సరిపోను ధృఢత్వము కలిగినది.

స్థానికపన్నులతో కలిపి ఆం.ప్రదేశ్ ధర రు. 5785/-

VIP-2

ఇది కైనెటిక్ సేఫ్టీ ఇండియా వారి ఉత్పాదన.

1) M/s. రాయల్ ఆటో సెంటర్
4-2-1071/3, రామకోటి, హైదరాబాద్-500001
ఫోన్ : 44937 / 552909

2) M/s. క్రిష్ణయ్య మోటార్స్
4, మేనైర్ ట్రేడ్ సెంటర్, సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్-500003, ఫోన్ : 73129

ఎయిర్‌పోర్టులో మాయమైన క్యాన్సర్ రోగి

బొంబాయి, జులై 17 :

బొంబాయి నుంచి ఇండియన్ఎయిర్ లైన్స్ విమానంలో బెంగుళూరు చేరుకున్న ఒక వృద్ధుడు కనిపించడం లేదు. 60 ఏళ్ల జి. డి. పాలన్ అనే ఆ వ్యక్తి క్యాన్సర్ రోగి. మంగుళూరు వెళ్లడానికి పాలన్‌కొంతాక్రత్ విమానాశ్రయంలో విమానం ఎక్కాడు. అయితే వాతావరణం సరిగా లేనందువల్ల విమానాన్ని బెంగుళూరుకు మళ్లించారు. ఇక ఆ తర్వాత విమానం ఇంజన్‌లోకొన్ని లోపాలు ఏర్పడి అదే రోజు ప్రయాణీకులను అది మంగుళూరుకు తీసుకు వెళ్లలేక పోయింది. మరుసటి దినం ప్రయాణీకులను భారీ గమ్యం చేర్చే ఉద్దేశంతో ఆ రోజుకు ప్రయాణీకులందరికీ హోటల్‌లో వసతి ఏర్పాటు చేసినట్లు ఎయిర్‌లైన్ కమర్షియల్ మేనేజర్ శ్రీ కె, లాల్ చెప్పారు. అయితే నవాతన సంప్రదాయాలు పాటించే పాలన్ మాత్రం హోటల్‌లో ఉండడానికి ఇష్టపడలేదని ఆయన తెల్పాడు.

సీనియర్ ఎయిర్‌లైన్ అధికారి తీసుకువెళ్ళాడు. మరుసటి దినం ఉదయం అతడికి పాలన్‌కు మళ్లీ విమానాశ్రయానికి తీసుకువచ్చి మంగుళూరు విమానం ఎక్కించే ఏర్పాటు చేశారు, పాలన్‌కు మంగుళూరు టిక్కెట్టు కూడా ఇచ్చారు. ఇక ఆ తరువాత పాలన్ విమానం ఎక్కనూలేదు, అతని జాడ ఎవరికీ తెలీలేదు కూడా. విమానం మాత్రం మంగుళూరు వెళ్ళిపోయింది. మంగుళూరులో దిగిన విమానంలో తన తండ్రి కనిపించకపోయే సరికి కంగారుపడ్డ పాలన్ పెద్ద కుమారుడు బెంగుళూరు ఎయిర్‌లైన్ అధికారులను, బొంబాయిలోని తన బంధువులను సంప్రదించాడు.

కర్నాటకలోని స్వస్థలమైన ఉడిపి నుండి కాన్సర్ చికిత్సకు పాలన్ బొంబాయి వచ్చినట్లు ఆయన అల్లుడు శేఖర్‌పూజారి తెలిపాడు. టాటా మెమోరియల్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని స్వస్థలం తిరిగి వెళుతుండగా ఈ దురదృష్టకర సంఘటన జరిగిందని ఆయన వివరించాడు.

బెంగుళూరు ఎయిర్‌లైన్ సిబ్బంది కర్నాటక పోలీసులకు కూడా ఈవిషయం అందజేసి పాలన్ జాడకోసం నగరమంతా గాలిస్తున్నట్లు ఎయిర్‌లైన్ అధికారులు తెలియజేశారు. పాలన్ ఫోటో స్థానిక దినపత్రికల్లో ప్రచురించి నగరంలోని ఆస్పత్రులన్నీ వెతుకుతున్నాడు. బొంబాయి నుంచి ఐయిదు దేశేటవుడు తమ మామగారి మానసిక స్థితి సవ్యంగానేఉన్నట్లు పాలన్‌అల్లుడు పూజారి తెలియజేస్తున్నాడు. ఎయిర్‌లైన్స్ చరిత్రలో కనీవినీఎరుగని సంఘటనకు సిబ్బంది తబ్బిబ్బవుతున్నారు.

సెంట్రల్ రిజర్వ్‌పోలీస్ ఫోర్స్‌నందు ఆంధ్రప్రదేశ్ నుండి కానిస్టేబుళ్ల(జనరల్ డ్యూటీ)రిక్రూట్‌మెంట్

ఈ క్రింద తెలిపిన స్థలాలలో వాటికి ఎదురుగా చూపిన తేదీలలో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌నందు కానిస్టేబుళ్ళ (జనరల్ డ్యూటీ) పుద్యోగాలయందు నియామకంనకు రిక్రూట్‌మెంటు నిర్వహించబడును.

విజయవాడ (డిస్ట్రిక్ట్ పోలీస్ పేరేడ్ గ్రౌండ్స్) 18/7 మరియు 19-7-1988 నాడు ఉ॥ 9గం॥ నుండి మ. 1గంట వరకు.

నెల్లూరు (జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్) 23/7 మరియు 24-7-88 నాడు ఉ॥ 9గంటల నుండి మ. 1గంట వరకు.

ఈ ఉద్యోగానికి కనీస రిక్రూటుమెంటు స్టాండర్డు యీ క్రింది విధంగా వుండును ;

వయసు : 18నుండి 23 సం॥ మధ్య. ఎస్.సి/ఎస్.టి అభ్యర్థులకు వయో పరిమితి 5యేండ్లు సడలించబడును. మాజీ సైనికోద్యోగుల విషయములో అసలు వయసునుండి సైన్యంలో పనిచేసిన కాలంను తీసివేయబడుతుంది. అయితే ఇది సి.ఆర్.పి.ఎఫ్ నకు నిర్ణయించిన గరిష్ట వయో పరిమితి అనగా 23యేండ్ల వయసుకు 3యేండ్లు మించకుండా వుండాలి.

విద్యార్హతలు : కనీసం ఎస్.ఎస్.సి./మెట్రిక్ నందు వుత్తీర్ణత.

ఎత్తు : జనరల్ మరియు ఎస్.సి అభ్యర్థులకు – 167.5 సెం.మీటరు, ఎస్.టి. అభ్యర్థులకు 162.5 సె.మీటరు

బరువు : 48.10 కేజీలు (167.5 సెం.మీటరు 48.10 కేజీల ప్రకారం ఎత్తును బట్టి బరువు).

ఛాతి : 80 సెం.మీటరు (పెంచకుండా) 85 సెం.మీటరు(పెంచి నపుడు)

అభ్యర్థులు యీ క్రింది శారీరిక పరీక్షలలో యీ దిగువ యివ్వబడిన కనీస స్థాయినందు వుత్తీర్ణులు కావలెను.

(i) లాంగ్ జంప్ : 11 అడుగులు, (ii) హై జంప్ : 4 అడుగులు (iii) 1 మైలు పరుగు : 6 నిమిషాలు.

పైన చెప్పిన శారీరక దారుఢ్యం పరీక్షలో అర్హత పొందిన అభ్యర్థులకు పిండీలో గాని, లేదా అభ్యర్థి ఇష్ట ప్రకారం ఏదైన ప్రాంతీయ భాషలో 15 వాక్యాల వరకు డిక్టేషన్ యివ్వబడును.

మాజీ సైనికుల స్థాయి : (i) విద్య మరియు సాంకేతిక ప్రమాణాలు : పూర్తిగా పరిపాలి (ii) ప్రవర్తన : కనీసం 'Good' క్యాటగిరి (iii) సర్వీసునందు నిలుపుదల (Breack in Service) : 24నెలల కంటె మించరాదు.

(iv) మెడికల్ క్యాటగిరి : క్యాటగిరి 'ఏ'

జీతం స్కేలు : రూ. 825-15-900-ఇది-20-1200 మరియు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు అనుమతించు మామూలు అలవెన్సులు, ఇవి కాకుండా రేషన్ డబ్బు, వుచిత యూనిఫారం, వాషింగ్ అలవెన్స్, ఉచిత వైద్య సౌకర్యం, ఎల్.టి.సి. లేదా ఫ్రీ పాస్ యివ్వబడును.

జనరల్ : అభ్యర్థులు తమలో యీ క్రింది సర్టిఫికేట్లు తీసికొనిరావలెను; (1) ఎడ్యుకేషన్ సర్టిఫికేటు(ఒరిజినల్) (2) నివాస సర్టిఫికేటు (ఒరిజినల్) 3) కులం సర్టిఫికేటు (ఎస్ సి/ఎస్. టి) (ఒరిజినల్)

davp 566 (120)88

పిచ్చెక్కిన 'దేశం' నేతల పిచ్చిప్రకటనలు : ఈలి

తాడేపల్లిగూడెం, జులై 17

కావూనాడు సభలో శ్రీ ముద్రగడ పద్మనాభంచేసిన ప్రసంగంతీరును విమర్శిస్తూ తెలుగుదేశం నాయకులు కొందరు ముద్రగడకు పిచ్చిపట్టిందని అనడాన్ని కాపు అర్గనైజింగ్ కమిటీ చైర్మన్ శ్రీ ఈలి వెంకట సత్యనారాయణ తీవ్రంగా అండించాడు.

15లక్షల మంది ప్రజలు హాజరైన కావూనాడు అనూహ్యమైన రీతిలో జయప్రదం కావడంతో విచ్చిపట్టిన తెలుగుదేశం నాయకులు ఇలాంటి పిచ్చి ప్రకటనలు చేస్తున్నారని శ్రీ సత్యనారాయణ అన్నారు.

కేంద్ర ప్రభుత్వం నుంచి బయటకు వచ్చిన వి.పి.సింగ్‌ను అకారానికి ఎత్తుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీముద్రగడను విమర్శించడం అర్థరహితమని శ్రీ సత్యనారాయణ అన్నారు.

శ్రీ వి.పి.సింగ్‌పై అనేక అరోపణలు ఉన్నాయని కానితెలుగుదేశం పార్టీఅధినేత చేత నిష్కర్షమైన వ్యక్తిగా మన్నలేని నిజాయితీ పరుడిగా పేర్కొనబడ్డ శ్రీ ముద్రగడను తెలుగుదేశంవారు విమర్శించడం హాస్యాస్పదమని శ్రీ ఎన్.టి.ఆర్ అక్రమాలను సహించలేక శ్రీ ముద్రగడ ఆ పార్టినుండి బయటపడ్డారని ఇంకా అయన అందులో ఉండి వుంటే నిజంగా పిచ్చిపట్టి ఉండేదని శ్రీ ఈలి అన్నారు.

చెలరేగిన కాపు సందోహాన్ని చూసి పిచ్చిప్రశ్నలు మానుకోవడం మంచిదని శ్రీ ఈలి హెచ్చరించారు.

కాపునాడు సభను జయప్రదం చేయడానికి కృషిచేసిన కార్యకర్తలకు, ఎన్నో కష్టాలకోర్చి సభకు హాజరైన 15 లక్షల ప్రజలకానికి అర్గనైజింగ్ కమిటీ తరపున శ్రీ సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపాడు. (సవా)

వీడియోల పేరుతో చిత్రపరిశ్రమతో కోడెల చర్చలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 17 :

వీడియోల పెరుతను,అనుమతి లేకుండా 16 ఎం.ఎం. చిత్రాలను ప్రదర్శించడాన్ని అరికట్టేందుకు హోంశాఖ, చలనచిత్ర అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ కె. శివప్రసాదరావు తనెల 19వతేదీన చిత్రపరిశ్రమ ప్రతినిధులతో చర్చలు జరుపుతారు.

వీడియో గ్రంథాలయాలు, వీడియో థియేటర్లు పంపిణీదారులు, 16ఎం.ఎం. చిత్రాల పంపిణీదారులు, చలనచిత్ర పరిశ్రమ ప్రతినిధులుగంటలోపాల్గొనవచ్చు. చర్చలలో పాల్గొనదలచిన వారు రాష్ట్ర చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి సంస్థకు తెలపాలని ఒక ప్రకటనలో కోరారు.

పామోలిన్ నూనె అమ్మకం నిలిపివేత

అదోని, జులై 17 :

అదోని పట్టణంలో ఈనెల పామోలిన్ నూనె డబ్బాలలో సరఫరా చేయడం జరిగింది. ఇది లేబలం వసువు పచ్చ కార్డుల వారికి 2 కేజీల డబ్బాలు. 37శ విక్రయించడం జరిగింది. అయితే ఈ డబ్బాలు కొన్ని 2 కేజీలు కన్న తక్కువ తూగడంతో అధికారుల దృష్టికి తీసుకొని రాబడింది, కొలతలు తూనికలాఖా కూడ ఈ విషయాన్ని దృవపరచింది. వినియోగదారులవిర్యాదు మేరకు పామోలిన్ నూనె గల డబ్బాల విక్రయం నిలిపివేయడం జరిగింది. అధికారులు ఈ విషయంలో ఏమి నిర్ణయించారో తెలియకుండావుంది. (కం)

గ్రోమోర్ రైతు యెల్లప్పుడు బంగారు పంటలనే పండిస్తాడు

ఎందుకంటే అంచనాలను మించి మీకు గ్రోమోర్ యిస్తుంది. గ్రోమోర్ 28-28-0 యొక్క ప్రతి బస్తాలోనూ—

- ఎక్కువగా సత్రజని వుంటుంది.
- అత్యధిక మోతాదులో పోషకపదార్థాలు వుంటాయి.
- సరియైన 1:1 రీతిలో పోషకపదార్థాల కలయిక- ఎంతో ఎక్కువ సాంద్రతలో.
- దుక్కిలోనే కాక పైరు మీద కూడ వుపయోగించవచ్చు.

పుష్కలమైన పంట రైతులో క్రొత్త ఆశలు చిగురింపచేస్తుంది. ఇక జీవితంలో స్వల్ప ఆనందాలను పొందగలడు. ఉదాహరణకు తన చిన్నారి కొడుకు ఎప్పటినుంచో అడుగుతున్న "ఈగే కొమ్మ గుర్రం" కొనడం వంటివి. ఇటువంటి మంచి పనులు గ్రోమోర్ రైతుకు సులభంగా సాధ్యమవుతాయి. అందుకు కారణం అతనికి తెలుసు - గ్రోమోర్ తనకు కావలసిన ఎరువని. అది యితర ఎరువుల కన్నా తనకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని.

ప్రతి బస్తాలోను ఎక్కువ సత్రజని: మరి యే యితర కాంపైన్స్ ఎరువు కన్నా - అనగా గ్రోమోర్‌తో అదనంగా మరి యే యితర ఎరువును మీరు వుపయోగించనక్కరలేదు. కేవలం గ్రోమోర్‌తోనే పంటలు పచ్చగా, ఆరోగ్యంగా పెరుగుతాయి - ధాన్యము సమృద్ధిగా వుంటుంది

దుక్కిలో మరియు పైరుమీద వేయదగినది : దుక్కిలోనేగాక, మరి పైరుమీద మొట్టమొదటిసారి కూడా గ్రోమోర్ వాడవచ్చు. పంట చివరివరకు దృఢంగాను, వీడ పట్టకుండా వుండటానికి గ్రోమోర్ కావలసినంత సత్రజని మరియు భాస్వరం అందిస్తుంది.

కొండనాను శాంబయ్య
సుంకర పోస్టు, గుడ్లపల్లేరు మండలం
12 సంవత్సరాలుగా గ్రోమోర్ రైతు

ఎంతో ఎక్కువ సాంద్రతలో సరియైన 1:1 మిశ్రమము : గ్రోమోర్‌లో పోషకపదార్థాలు సమృద్ధిగా వున్నాయి. పోషకపదార్థాలు సరియైన నిష్పత్తిలో ఉండడంమూలాన పంట ఎంతో బాగా పెరుగుతుంది.

అఖరుగా గుర్తుంచుకోండి. 40 కిలోల ఎరువుల బస్తా చౌక కావచ్చు. కాని 50 కిలోల గ్రోమోర్ బస్తా మీ ధనానికి సరియైన విలువను, మీ పైరుకు సరియైన పోషణను యిస్తుంది.

అందుకే నాంచారయ్య వంటి గ్రోమోర్ రైతు 1986లో గ్రోమోర్ 28-28-0తో ఎకరానికి 3000 కిలోల వరి ధాన్యము పండించ గలిగారు—అవును, గ్రోమోర్ వంటి శక్తివంతమైన ఎరువులతో పసిడిపంటలు పండించగలగడం అత్యంత సహజమైన విషయము.

గ్రోమోర్ 28-28-0

గ్రోమోర్ 14-35-14

చేనుకు చేవ, రైతుకు రొక్కం - గ్రోమోర్

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంకశంభుప్రసాద్
సంపాదకుడు: 1938-1972

సినిమా-సినిమా

విజయవంతంకావాలంటే కథ ఉండాలి

నేటి మన తెలుగు సినిమా మూడు పైట్లు, అరు డ్యూ యెట్లుగా వెలిగిపోతోంది. వీటికితోడు సెక్స్, క్రైమ్ వన్నె పేకాటలు, క్లబ్‌డాన్సులు కూడా కలిపి పావులర్ హీరోలతో రీళ్లచుట్టేసి జనం మీద వదిలేస్తున్నాడు. ఇలాంటి సినిమాలే ప్రేక్షకుల ఆదరణ పొందుతోంది. కాబట్టి మేమిలాంటి చిత్రాలు తీస్తున్నామని కొందరు నిర్మాత, దర్శకులంటున్నారు. కాని ఈ అభిప్రాయం సరికాదనటం పై తరహా చిత్రాలు అధికశాతం "ఫ్లాప్"అటు విరూపిస్తున్నాయి. తక్కువ కథతో లో బడ్జెట్‌లో చిన్న జానరలతో తీసిన సినిమాలెన్నో ఇటీవల విజయవంత మవుతున్నాయి. కాబట్టి ముందుగా మంచి కథను ఎన్నుకుని, తతువాత ఆయా పాత్రలకు తగ్గ నటీనటులను ఎన్నుకుని, కుటుంబ కథా చిత్రాలు విరిస్తే తప్పక విజయవంత మవుతాయి.

-యస్. శ్రీనివాసమూర్తి

కథ ఉండాలి

నేటి సినిమాలో కథ ఉండటం లేదు. ముఖ్యంగా "చాలా సినిమాలో క్లబ్ డాన్సులు, పాటల్లోపాడు. మాటలు, వాన పాటల్లో హీరో హీరోయిన్లు క్రింద పడి ఒకరిపై ఒకరుపడి దొర్లాడటం, అదదాన్ని అర్థనగ్నంగా చూపటం, లేవ్ సీన్లూ" ఇలా ఏన్నో అసభ్యకరమైనవి పెట్టి చిత్రాన్ని పూర్తిచేసి ఒక సినిమా వెనుక మరొక సినిమా విడుదల చేస్తున్నారు. అవి చూసిన ప్రజలకు చెడు అలవాట్లు అబ్బుతున్నాయి అనటలో తప్పు లేదనుకుంట.

అందుకే పిన్నలు, పెద్దలు ఇలా కుటుంబ సమేతంగా చూడ కలిగే చిత్రాలను విరిస్తే ప్రేక్షకులు ఆ మంచి సినిమాలనే మళ్ళీ, మళ్ళి చూస్తారని నా అభిప్రాయం.

-పేర్ని మధుసూదనరావు

[గత సంచిక తరువాయి]

64 పవన్ కళ్ళు తెరిచాడు.

సీలింగ్‌ఫాన్ బద్ధకంగా తిరుగుతోంది. లేవకుండానే నెమ్మదిగా ఎడమ ప్రక్కకు తిరిగాడు. అతడు పడుకున్న ట్యూబ్‌మంచం కిర్రుమంది.

ప్రక్కనేవున్న చిన్న టేబుల్ మీద- బత్తాయిలు, యాపిల్స్, బ్రెడ్ వందలు!

"గుడ్‌మార్నింగ్ సార్!" తియ్యగా వినిపించింది స్వరం.

తల కొద్దిగా పైకెత్తి చూశాడు.

తెల్లని యూనిఫాంలో- హర్షప్రఫుల్ల వదనంతో- కరుణదేవతలాగ కనిపిస్తున్న సుమలత!

నిజానికి ఆమె పేరు అదికాదు. నన్నని లంతమీద అప్పుగా వికసించిన ఒంటరి పువ్వులాగ వుంటుంది ఆమె ముఖం. అందుకని పవన్ ఆ పేరు పెట్టాడు.

"సుమా! ఈపూట నీ డ్యూటీ కాదుకదా!"

"కాదు. కాని వేయించుకున్నాను. ఈరోజు మీ కట్లువిప్పే శుభదినం. అప్పుడు దగ్గర ఉండాలని!"

ఆ అభిమానానికి ముగ్ధుడయాడు పవన్.

"టైమ్ ఎంత?"

రిస్ట్‌వాచ్ చూసింది సుమలత. "అమ్మగారు, మంజుగారు రాడాన్కి- యిరికో ఆరగంట టైమ్‌ఉంది సార్" అంది నవ్వుతూ.

"అంటే అడున్నర అయిందన్నమాట యిప్పుడు!"

కళ్ళు మూసుకున్నాడు పవన్.

"నిద్రా?" అడిగింది సుమలత.

"కాదు! గత నెలరోజుల కథ మననం చేసుకుంటున్నా" అన్నాడు పవన్ కళ్ళుమూసుకునే.

సుమ కూడా గోడని అనుకొని ఆలోచనలోకి జారిపోయింది.

సరిగా నెలరోజుల క్రితం పవన్ దోర్‌మూస్తున్నప్పుడు కారులో విప్రోహులు పెట్టిన బాంబ్ పేలింది. అప్పుడు అతని ముఖం కాడుపైపు లేదు. ఉన్నట్లయితే. గాయాలతో ముఖం భయంకరంగా తయారయి ఉండేది.



అప్పటికప్పుడే అతని అరచేయి రెగిపోయి కాడతో పడడం, అరదేమో స్పృహతప్పి లోడ్డుమీద పడడం జరిగిపోయాయి.

ఆ బాంబ్ అస్థిశక్తివంతమైనది కాదు. అందుకే ప్రాణాపాయంతప్పింది.

ఒక అరగంట క్రితమే ఏడేడ్‌మీదకూడా హత్యాప్రయత్నం జరిగింది. అదృష్టవశాత్తు అతడు తప్పించుకొని, నేరస్తుల్ని అరెస్ట్ చేసి, పవన్‌ని హెచ్చరించ దానికని వస్తున్నప్పుడు అతని కళ్ళఎదుటనే ఈ ఘోరం జరిగిపోయింది.

వెంటనే డ్రైవర్‌ని అరెస్ట్‌చేశాడు.

చెయిర్‌మీద విరిగడల అయిన ధనిక్ పదిపేలియిస్తానని ఆశపెడితే డ్రైవర్ ఈ పాపాన్ని పూనుకున్నాడని తేలింది.

ధనిక్ తన గొయ్యి తనే తవ్వుకున్నట్లు అయింది. వెంటనే చెయిర్ రద్దుచేసి ధనిక్‌ని అదుపులోకి తీసుకున్నాడు.

రాజమండ్రి చరిత్రలో బాంబ్‌దాడి యిదే మొదటిసారి.

ప్రజలు భయభ్రాంతులయారు. రాష్ట్రమంతటా ఈ సంఘటన విశేష సంచలనం కలిగించగా- అదేరోజు అర్థరాత్రి జరిగిన మరో బాంబ్‌దాడి రాజమండ్రిలో మరింత సంచలనం సృష్టించింది.

అయితే ఈ రెండో దాడివల్ల భయపడినవారికంటే సంతోషించినవారే ఎక్కువ. "న్యాయం జరిగింది. దేవుడు లేడా!" అని సమర్థించినవాళ్ళు వున్నారు.

పన్నాలుపయం-

లాయర్‌కోటు ధరించిన ఒక యువకుడు పోలీసుల అనుమతి తీసుకుని లాకప్‌లో వున్నే ధనిక్‌ని కలుసుకొని- గతరాత్రి జరిగిన దుర్ఘటన గురించి చెప్పాడు.

"నేనెవరైంది నీ కనవసరం. కాని ఒకటి గుర్తుంచుకో. బాంబు దాడులు నీవేకాదు మేమూ చేయించగలం! నీకంటే సమర్థవంతంగా చేయించగలం! నిన్న జరిగిన దాడిలో నీ భవనం నేలమట్టం అయింది. శిథిలాలలో చిక్కుకొని నీ భార్యాపిల్లలు చచ్చారు."

ధనిక్ దిగ్భ్రాంతిగా చూశాడు. అతనికి నమ్మకం కలగలేదు.

"అప్పుడు నమ్మనక్కరలేదులే. నీ శ్రేయోభిలాషులు వచ్చి చెప్పాక నమ్ముదువుగాని! నీకు బాంబులదాడి తప్ప మనుషుల ఘోష అర్థంకాదని నీ భాషలో నీకే చెప్పాం... ఇప్పుడు చెప్పేది శ్రద్ధగా విను. కోర్టులో న్యాయంగా నీపుచేసిన నేరాలన్నీ ఒప్పుకో. శిక్ష తప్పించుకోడాన్కి ప్రయత్నించకోబాకు- ఆ శర్వాత మేము విధించే శిక్ష మరింత భయంకరంగా వుంటుంది! జాగ్రత్త!!"

గిరుక్కున వెనక్కితిరిగి విసవిస వెళ్ళిపోయాడు అతడు.

పవన్‌కి రెండురోజులవరకు స్పృహరాలేదు.

నీపుమీదకూడా గాయాలు అవటంతో- ఆసుపత్రి స్పెషల్‌రూంలో బెడ్‌మీద బోర్లా పడుకోబెట్టారు. ఒంటినిండా కట్లుతో, దూరంనుండి చూస్తే- మంచంమీద బాండేజిరి మూటలాగ కనిపిస్తున్నాడు!

అతనికి కలిగిన కష్టానికి ప్రజలు ఎలా స్పందించారో చూసి ఆశ్చర్య పోయింది సుమ.

బంధువులు, అధికారులు, స్నేహితులేకాదు-

అతడ్ని ఏరోజూ చూడనివాళ్లు, అతనితో ఏవిధమైన సంబంధమూ లేని వారు, మాన్యులు, సామాన్యులు, బీదాబిక్కీ- ముసలీముతకా- తండోపతండాలుగా రావడం-

స్పృహలేని స్థితిలో కదలక మెదలక పడివున్న అతనిని చూస్తూ మూగగా రోదించడం-

ఆ కన్నీళ్ళు, ఆ ప్రార్థనలు, ఆ పొగడ్తలు, ఆ భక్తి, ఆ ఆరాధనా- అపురూపంగా తోచాయి సుమకు.

కొందరైతే- దీనవదనాలతో దిక్కుదిక్కుమంటూ చూస్తూ ఒకమూల గంటల తరబడి అలాగేకూర్చునేవాడు, అతని పాదాలకునమస్కరించే వాళ్ళు కొందరు... ఆలయాల్లో పూజలుచేయించి ఆ శుంఠకు, విభూతిపెట్టి అతని పాదాలచెంత ఉంచేవారు కొందరు... [కొంకావుంది]



పురాణ వికృతీకరణం తగునా?

(గత సంచిక తరువాయి)

ఇటువంటి (డిస్టార్టెడ్) కథలు చెబుతూఉంటే వినేవాళ్ళు ఏట్లా వినగల్గుతున్నారు? అనే సందేహం ఒకటి కలుగుతోంది. "చెప్పేవాడు పండితుడు గదా! పరిజ్ఞానవే చెబుతారనుకొంటారు. సూక్ష్మమైన తేడాపాడాలు మాకు ఎట్లా తెలుస్తాయి? అనేది అనేకక్రోశం సమాధానం. జాగ్రత్తగా గమనించగా క్రోశలలో అనేకుంకు సరియైన శుద్ధకథనే తెలుసుకుందామనే జిజ్ఞాసలేదు. కాశీమజిలీ కథలవంటి అల్లిదిల్లిగాఅల్లబడిన కథలువిని "ఆశ్చర్యరూప ఆనందం" పొందడానికో, తమకు ప్రియమైన నటీనటులనటననుచూచి, మైమరచి ఊహాస్వర్గంలో విహరించడానికో వెళ్తున్నట్లు కనబడుతుంది. "సత్సంగం క్షేత్రం గదా. ఇంటిదగ్గర కూర్చుండడానికి బదులు "అక్కడ" కూర్చుందాం" అనుకొని క్రోశంయ్యేవారు ఉంటారు.

"బలే, ఇన్ని రామాయణాలు ఉన్నాయి గదా! వాటిని ఎవరూ చదువనేకూడదా, ప్రవచనం చేయనే కూడదా?" అంటారేమో! వాల్మీకి రామాయణానికి అనువాదంగా ఉన్నవీ. ఇంచుమించుగా దానినే అనుసరించినవీ జనవిగ్రహించవచ్చును. వాల్మీకి రామాయణానికి విరుద్ధంగా ఉన్న కథాంశాలు స్వల్పంగా ఉంటే, వాటిని ఎప్పటి కప్పుడు వదిలిపెడుతూ ఉండడంఅవసరం. ప్రధాన కథకు విరుద్ధం కానంతవరకు, మనకాలానికి కోసం ఏవైనా వర్ణనలు వివరించవచ్చును. "రామాయణ కల్పవృక్షం"లో అహల్యాశాపమోచన ఘట్టంలో ఉన్న సొంపు మొదలైనవి అటువంటివి, ప్రామాణిక గ్రంథం అనే ఒకవిధిరాతికి పట్టించకుండా, ఏ విషయమూ చెప్పగూడదు.

"ఇన్ని రామాయణాలు ఉన్నా; అవి యేవీ అసత్యాలు కావు; అవి పేర్లేడు "కల్పము"లో జరిగిన రామాయణ కథలు అనేవింతసమర్థనం ఒకటి ఉన్నది. అట్లా చెప్పడానికి ప్రమాణం (ఆధారం)ఏదైనా ఉందాలిగదా! ఏమీ ఉన్నట్లు లేదు. ఎక్కడయినా ఉంటే, అదికూడా సాధారణ మానవకల్పితమే అయిపుంటుంది. ఒక కల్పంలో జరిగిన రామాయణ చరిత్రలో రావణుడు సీతను శారీరకంగా స్పృశించి దొంగతనం పోగా, మరొక కల్పపు చరిత్రలో భూమిగర్భతోసహా ఎత్తుకొని పోయినా దనుకోవాలా? ఒక రామాయణ పుస్తకంలో రామలక్ష్మణ భరత శత్రుఘ్నులు ఒకే లగ్నంలో పుట్టారని ఉన్నది. అదికూడా ఒప్పుకోవలసిన దేనా, మరీ అట్లా ఒప్పుకొనే యెడల సినిమాలో చిత్రవిచిత్రాలైనమార్పులు చేసేవాడు కూడా అసాధే చెపుతాడు. ఒకప్రొడ్యూసరు తాను తయారుచేసిన "రామాయణ ఫిడేరి" "తారకకల్పం"లోని కథ అంటాడు. మఱొకాయన తన రామాయణ పలాప్, "నాగకల్పపు"గా తయారంటాడు. అనేక రామాయణాలను సమయోచితముగా ఉపయోగించుకో దలచిన వాడు చెప్పే యుక్తులు అంతటితో ఆగవు.

వాటిని నమ్మేవాళ్లు ఉంటే, తమ నమ్మకాలను తమకే పరిమితం చేసుకొంటే పరవాలేదు గాని, జనసామాన్యంలో "సూత" పీఠంమంచి ప్రచారంచేస్తే మాత్రం ఒప్పుకోదానికి వీలులేదు. దేవుడు దయ్యం పుణ్యం పాపం పరలోకం జన్మాంతరం మొదలైన వాటిని విశ్వసించే అమాయకులు, కాషాయవస్త్రం కట్టిన ప్రతివాడికి పాదపూజచేసే అజ్ఞానులు స్వార్థపరులు అపమార్గాన్ని పట్టించడం న్యాయం కాదు.

రావణానుడుడు రాముని యిండు గల భక్తిచేతనే సీతాదేవిని ఎత్తుకునిపోయినాడని ఒక భావ్యం! సీతాదేవియందు వానికి "కామవాంఛ"యే ఉన్నట్లు రామాయణంలో ఉన్నదిగదా! అది అసత్యమా లేక ఇది పక్షపాతమా? హనుమంతుడూ భక్తుడే, గుహుడూ భక్తుడే. విభీషణుడూ భక్తుడే, రావణుడూభక్తుడే, కుంభకర్ణుడూ భక్తుడేఅన్నట్లవుతోందిగదా! శబరీ భక్తురాలే పూరనాభక్తురాలే అన్నట్లవుతోందిగదా! ఇక మంచికీ చెడుకూ తేడా ఏమిటన్నది? వైవాసుర సంపదలకు వేర్వేరు పరస్పర విరుద్ధ ఫలాలు ఉంటాయన్న భగవద్వాక్యానికి దుర్గతి కలదా? దయానంద సరస్వతి స్వామి "పరిధవలో" చెప్పవలసినట్లే తదృక్ భృత్యుల యొక్క పరివారిక భక్తులలో రావణానుడుని వంటి భక్తులు కూడా ఉంటే కామ ఎంత సంతోషిస్తారో. శ్రీరామపరూప నారాయణుడుకూడా అంతే సంతోషించి ఉందాలి! దేవుని పేరిట ఎన్నో అకృత్యాలు జరుగుతున్నాయని హేతువాదులు విమర్శిస్తే అందులో కొంతసత్యం లేకపోతే దనిపిస్తుంది, ఇట్లాంటివ్యవహారాలు చూస్తే.

అసలు పురాణాలు అన్నీ వ్యాసుడే రచించాడనేది కూడా యథార్థంకాదని పరిశోధనచేసిన అభిజ్ఞులు చెపుతున్నారు. సంస్కృత భాషాజ్ఞానము, శాస్త్రజ్ఞానము, కలిగిన దెవరో కొన్ని పురాణాలు రచించి వ్యాసుని రచనలుగా ప్రచారం చేశారని చెపుతున్నారు. [మహాపురాణాలు అనబడినవి 18+1; దేవీభాగవతాన్నే గాక, (వైష్ణవ) భాగవతాన్ని గూడా లెక్కిస్తే వచ్చే అంతే అయి. పేరే ఉపపురాణాలు అవి 18 ఉన్నాయి.] "ఉపపురాణాలు అనేవి వచ్చి, వేదధర్మాన్ని మరుగు పరచి-లేక వికృతపరచి - (హిందువులైన) మన కొంపతీశా" యని. దయానంద సరస్వతి వంటి సాంప్రదాయక పండితులే కాక, డా. సంపూర్ణానంద్ వంటి అధునిక విద్వాంసులు కూడా పక్కాణించారు. గాఢ విశ్వాస పరులైనా, వారిమాటలను పూర్తిగా కొట్టిపారవేయడానికి వీలు లేనట్లున్నది. ఆ విమర్శను పూర్తిగా యథాతథంగా అంగీకరించక పోయినా అసలు ఆ విమర్శ రావడానికి కారణం ఏ మిటి? అని పరిశీలించి, వాపు అన్నట్టే హాని కలుగకుండా, పురాణ ప్రవచనాలను సుకారంగా అనిధారా వ్రతంగా నడుపుకొని పోవలసి ఉండగా, పురాణాంతాంగు వేదధర్మములు చెప్పడానికి దారితీసేట్లు ప్రవర్తించడం దురదృష్టం, పురాణ ప్రవచనాల చేత వేదధర్మాన్ని పోషించవలసిన వారు దానికి భంగము కలగించడం కంటెయే చేసు చేసినట్లవుతుంది.

మొత్తంమీద చూడగా, "ఓ భగవంతుడా! పురాణాలను ఇతిహాసాలను ఈ మిత్రులదారినుంచిరక్షించు"అనిప్రార్థించవలసిన అవస్థ కలిగినది, కనుక, పీఠాధిపతులు ఈ వికృతీకరణాన్ని అరికట్టించ వలసినట్లున్నది. అవసరమైతే ప్రభుత్వమే నిషేధించవలసి వస్తుంది. క్రోశలు కాదంచే జనులుగూడా తమకు నిజంగా కావలసినవి ఆధ్యాత్మిక జ్ఞాన అభివృద్ధికి పనికివచ్చేటి మా త్రమే చెప్పండి అని కోరవలసి ఉన్నది.

(అయిపోయింది)

-చిపుకుల వేంకటసుబ్బావధానులు

డాక్టర్ ⊕ కబుర్లు

పెప్టిక్ అల్సర్-4

గత మూడువారాలుగా పెప్టిక్‌అల్సర్ రావటానికి దోహదంచేసే కారణాలను గురించి తెలియచేయటం జరిగింది.

ఈ వారం అల్సర్ ఉన్నప్పుడు కనబడే రోగలక్షణాలను పరిశీలిద్దాం!

రోగలక్షణాలు:

కడుపునెప్పి- కడుపులో మంట రోగ ప్రధానలక్షణం.

కడుపు పైభాగాన మంట-నెప్పిరావటం, అనెప్పి కొన్నాళ్ళపాటు ఉండటం గమనించవలసిన విషయం. రోగం ప్రారంభదశలో కొన్ని రోజులపాటు నెప్పిఉండి తగ్గినా, పోనుపోను కొన్ని వారాలపాటుఉండి పోయే పరిస్థితి ఏర్పడుతుంది.

ఆహారం తీసుకున్న రెండుగంటల తర్వాత నెప్పి ప్రారంభమయితే డుయోడినల్ అల్సర్‌ని సూచిస్తుంది. రాత్రి భోజనంచేసి పడుకున్న తర్వాత సగం నిద్రలో కడుపులో మంట-నెప్పి ప్రారంభమవటం ముఖ్య లక్షణం కడుపు ఖాళీగా ఉన్నప్పుడుగాని, ఆహారం తీసుకున్న వెంటనేగాని నెప్పి-మంట ప్రారంభమయినప్పుడు అది గాస్ట్రిక్ అల్సర్‌ని సూచిస్తుంది.

నెప్పి ఉండే స్థలంలోకూడా ఎంతో వ్యత్యాసం ఉంటుంది. కొందరికి వాతి మధ్య భాగంలోనూ మరికొందరికిపొడ్డు దగ్గరా, మరికొందరికి ప్రక్కటెముకల దగ్గరా, కొంతమందికి వీపువెనుక భాగంలోను ఈ పెప్టిక్ అల్సర్ నెప్పి వచ్చే అవకాశం ఉంది.

నెప్పితీవ్రతలోకూడా ఎన్నోవ్యత్యాసాలుంటాయి. కొందరికి స్వల్పంగా అస్వస్థత ఉంటే మరికొందరికి మంట, మరి కొందరికి భరించలేనంత నెప్పి ఉంటుంది.

నెప్పి ప్రారంభం అయ్యే సమయాలుకూడా మారుతూ ఉంటాయి. సాయంసమయాలలో ప్రారంభం అయ్యే నెప్పికి ఆహారం తీసుకోవటానికి సంబంధం ఉండదు.

ముందుగా మందులు వాడటం వల్ల నెప్పి తగ్గినా కొన్నాళ్ళ తర్వాత ఇవి ఎక్కువగా పనిచేయవు.

అదుదూగా నెప్పి లేకుండానే పెప్టిక్ అల్సర్ ఉండే అవకాశం లేకపోలేదు. రక్తవాంతులు, కడుపు గోడలు చిల్లడం మొదలయినవి జరిగిన తర్వాతే రోగం ఉన్నట్లు తెలియవస్తుంది.

వాతి భాగంలో మంట, వికారం, వాంతులు, కడుపునెప్పి ఏ మాత్రమూ లేకుండానే వచ్చే అవకాశం ఉంటుంది.

కొన్నాళ్ళపాటు రోగలక్షణాలు ఉండి చాలా రోజులు లేక పోవటం, మళ్ళీ రోగ లక్షణాలు ప్రారంభమవటం ఈ రోగ ప్రత్యేకత.

అల్సర్ ఉన్న ప్రాంతాన్నను పరించి ఇతర రోగ లక్షణాలు కనబడే అవకాశం ఉంటుంది.

అల్సర్ ఉన్న రోగులు తమ కడుపులో కత్తితో కోసినట్లు ఉన్నది అని అంటు ఉంటారు.

స్టూలులో విత్తాశయంలో రాళ్ళుచేరే అవకాశం ఎక్కువ. అప్పుడు కడుపు నెప్పి రావడం ఆనెప్పి పెప్టిక్ అల్సర్ వల్ల వచ్చిందని అపోహ పడటం జరుగుతుంది.

నెప్పితీవ్రతలో వ్యత్యాసాలు ఉండటానికి చాలా కారణాలు ఉంటాయి. పుండ్లు మధ్యభాగం కుళ్ళిపోయినప్పుడు నెప్పి ఎక్కువగా ఉండదు, అలాగే పుండ్లు కడుపు పైభాగంలో ఉన్నప్పుడు నెప్పికొంతవరకు తక్కువగాఉంటుంది. కొందరు ఎంత నెప్పి వచ్చినా భరించగలతత్వంగలిగి ఉంటారు. కొందరు ఏ మాత్రం అస్వస్థత వచ్చినా ఇల్లగిరిపోయేటట్లు చేస్తారు.

రోగ నిర్ధారణ:

రోగలక్షణాలను నిశితంగా తెలుసుకోవటంతోపాటు రోగిశరీరాన్ని జాగ్రత్తగా పరీక్షించవలసిఉంటుంది, డియోడినల్ అల్సర్ దీర్ఘకాలంగా ఉండి తద్వారా అవరోధం ఏర్పడినప్పుడు కడుపు కదలికలు కడుపుగోడం ద్వారా స్పష్టంగా కనబడతాయి.

కడుపులోని యాసిడ్ ప్రమాణాన్ని "ఎఫ్-టి-యం" ద్వారా కనుగొనటం కడుపు భాగాన్ని బేరియం పల్పేటు ద్రవాన్ని మింగిన తర్వాత ఎక్స్-రే తియ్యటం రోగనిర్ణయానికి తోడ్పడే సాధనాలు, ప్రస్తుతం గాస్ట్రోస్కోపీవల్ల పుండుఉన్న భాగాన్ని అతిజాగ్రత్తగా పరిశీలించే వీలుఉంది.

-డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

కాశ్మీర్‌కు మూటా ముల్లె సర్దుతున్నారా?

కాంగ్రెస్ (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ గులామ్ నబీ ఆజాద్ త్వరలోనే జమ్ము - కాశ్మీర్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షుడిగా బదిలీ అవుతారని వదంతులు వినవస్తున్నాయట. అలహాబాద్ పారమెంట్ ఉపన్నికప్పుడు కాంగ్రెస్ (ఐ) పార్టీ తరపున యిన్‌ఛార్జ్‌గా ఉన్న ఈయన ఓటమికి బాధ్యత వహిస్తూ తప్పుకుంటున్నారని కొందరు అంటున్నారట కాని అసలు కారణం అది కాదట.

శ్రీ ఆజాద్ అంటే ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీకి ఎంతో నమ్మకమట. ఆ నమ్మకం కొద్దీ ఆయనకు అప్పజెబుతున్న కొత్త బాధ్యత కాశ్మీర్ ప్రదేశ్ కమిటీ నాయకత్వం అని కొందరు చెబుతున్నారట.

జమ్ము- కాశ్మీర్‌లో కాంగ్రెస్ (ఐ) పరిస్థితి మెరుగ్గా లేదనే మాట ఎవరైనా ఒప్పుకొంటారు. పోతే కాంగ్రెస్ (ఐ)తో ఇప్పుడు సఖ్యంగా ఉంటున్నా నేషనల్ కాన్ఫరెన్స్ ముఖ్యమంత్రి డా. ఫరూక్ అబ్దుల్లా ఎప్పుడూ ఎడమొగం పెడమొగంగా ఉండడమే కాకుండా అవకాశం వస్తే దెబ్బ కొట్టడానికి కూడా సిద్ధంగా ఉన్నారట. ఈ కారణం చేత అక్కడ గట్టివారు ఒకరు ఉంటే మంచిది అనే నిర్ణయానికి ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ వచ్చారట.

ఆయన దృష్టిలో శ్రీ ఆజాద్ ఒక్కరే గట్టితనం ఉన్న వ్యక్తిగా కనిపించి ఉంటారు. అదీకాక ఆయన జమ్ము- కాశ్మీర్‌కి చెందిన వారే కాబట్టి శ్రీ రాజీవ్‌గాంధీకి మరింత గురి కుదిరి ఉండవచ్చు అని అనుకునే వారి మాటలు నమ్మశక్యంగానే ఉన్నాయి.

మరి శ్రీ ఆజాద్ కాశ్మీర్ ప్రయాణం ఎప్పుడో...

-నేస్తం



లేఖలు

పచ్చి వ్యాపారము

అయ్యా; విద్యార్థులు తమ మొదటి సంవత్సరములు నుండి పదవ తరగతి వరకూ, ఉపాధ్యాయులు నోట్సు ఇ్చి చెబితే దాని ద్వారా వారు చదువుకొనుచుండిరి. కాని పదవ తరగతి నుండి బయటకొచ్చిన పిమ్మట ఇంటర్మీడియట్ కేవలం గైడులమీద ఆధారపడుచుండిరి. వీరు కేవలము గైడులో ఎంత అవసరము, ఎంత అనవసరమో తెలపటం లేదు. బుక్స్ షాపుకు వెళ్ళి ఏది ఎంత లావున ఉంటే అది కొనుక్కోవటం, సంవత్సరమంతా దానికి పూజ చేయటం తప్ప చదివే దిలేదు. విక్రమ్, వి. జి, యస్, గైడులు బ్రాహ్మినందుకు లెక్చరర్లకు ఒక చెయ్యి రూ. ఇవ్వడం, మిగతా లక్షలు వీళ్లు సంపాదించుకోవటం జరుగుతుంది. ఈ విధముగా విద్యార్థులు 20, 18 రు. పెట్టి గైడులు కొని వారిని పైకితీసుకు రావడం వారిని ఇంకా ప్రోత్సహించడం జరుగుతుందని మా మనవి.

షేక్ బాషాబాబు, మున్ని, హిమయత్‌నగర్, విన్నన్నపేట 521215

పరిశుభ్రంలేని పాఠశాలలు

అయ్యా, చిక్కవోలు మండలం కొంకుదుడు పంచాయితీ పరిధిలో ఉన్న ఎనిమిది ప్రాథమిక పాఠశాలలు ప్రారంభం నుండి ఇప్పటివరకు ఎటువంటి పరిశుభ్రతలు లేక శిథిలావస్థలో వున్నాయి. కనీసంవెల్ల కూడా వేయించలేదు. కనుక మండల కార్యాలయం వారు తగు చర్యలు తీసుకొని పాఠశాలల పరిశుభ్రతకు పాటుపడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

నల్లమెల్లి సుబ్బారెడ్డి (యుగుందర్) వెంకటరెడ్డి కుమారుడు కొంకుదుడు- 533345.

రైతులను ఆదుకోవాలి

అయ్యా, వర్షాధార పొలాలకుజలాలు అందించే తెలుగుగంగ, శ్రీశైలం ఎడమ గట్టుకాలువ, సోమశిల, దూరాల,ఏలేటు, శ్రీరాంసాగర్, పోలవరం, పులిచింతల, వంశధార మొదలగు అతిముఖ్యమైన నీటిపారుదల ప్రాజెక్టులకు కేంద్రప్రభుత్వంనుండి రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని విజ్ఞప్తులుచేసినా అనుమతి లభించలేదు. ఎల్లప్పుడు తెలుగుదేశం ప్రభుత్వంమీద విమర్శల వర్షం కురిపించే కాంగ్రెస్ నాయకులు పై ప్రాజెక్టులలో ఏ ఒక్క ప్రాజెక్టుగురించిఅయినా కేంద్రంనుండి అనుమతి తీసుకురాలేదు. కేంద్ర ప్రభుత్వం చూస్తాం చేస్తాం అనకుండా పై ప్రాంతాల శాశ్వత కరువు నివారణకు వెంటనే అనుమతిఇచ్చి పైప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికపై పూర్తిచేసి ఆంధ్ర రాష్ట్రంలో నూటికి 90మంది ఉన్న సన్నకారు, చిన్నకారులైనరుణం కేంద్ర ప్రభుత్వమే ఆదుకోవాలి.

పి. గంగునాయుడు, ఇ.నెం. 1-3-138, బలగ, శ్రీకాకుళం జిల్లా.

అదండీ సంగతి!

సర్గ-110

ఉత్తరకాండ

(యామినీకాల పర్యవశాధ్యాయము)

అగస్త్య! విష్ణో! భద్రంతే
విష్ట్యాప్రాప్తోఽసి రాఘవ! 8
విష్ణుదేవా! మా అదృష్టం- దయచెయ్! శుభమస్తు

భ్రాత్యభస్పహ దేవాత్రి!
ప్రవిశస్వ స్వికాం తనుం
యామిచ్ఛసి మహాబాహో!
శాం తనుం ప్రవిశ స్వికామ్ 9

దివ్యమూర్తులైన తమ్ముంతోసహా దయచేసి నీ నిజమూర్తిని స్వీకరించుప్రభూ!

వైష్ణవీం శాం మహాతేజో
తదాకాశం సనాతనం
త్వం హి లోకగతిర్దేవ!
నత్వాం కేవి ర్భజాసతే 10

ఆ మూర్తి విష్ణుసంబంధమైన అప్రమేయ తేజోవిరాజమానం సనాతనమైన ఆకాశ స్వరూపం. అవిధంగా లోకస్థితికి గతియైనవాడవు, నిన్ను ఆ మూర్తిగా కొందరు తెలుసుకోలేరు.

ఋతే మాయాం విశాలాక్షీం
తవ పూర్వ పరిగ్రహాం
భ్రాసమచింత్యం మహద్భూతం
అక్షయం సర్వసంగ్రహం
యామిచ్ఛసి మహాతేజ!
శాం తనుం ప్రవిశస్వయమ్ 11

నీ పూర్వపత్ని లక్ష్మీరూపాన ఉన్న మాయ. నీవు ఊహకి అందని నాశ వికారంలేని సూక్ష్మ తేజోమూర్తివి. ఈలాటి శుద్ధ సాత్విక తేజోమూర్తిని నిన్ను ఎవడు గుర్తించగలడు ఈశ్వరా! దయచెయ్! నీ సంకల్పం ప్రకారం ఆ శరీరమును స్వీకరించు!

పితామహ వచశ్శ్రుత్వా
వినిశ్చిత్య మహామతిః
విశేష వైష్ణవంతేజః
సశరీర స్వహానుజః 12

పితామహుని వాక్కువిని ఆ మహానుభావుడు రాముడు మూర్తి నిర్ణయం గుర్తించి తమ్ముంతోసహా ప్రాచీన వైష్ణవ తేజోమూర్తిని స్వీకరించాడు.

(సశేషం)

ధర్మవరంలో షె. తె. విద్యార్థిహాస్టలు ఆవశ్యకత

ధర్మవరం, జులై 17 :: అనంతపురంజిల్లాలోని రెవిన్యూ డివిజన్ కేంద్రమయిన "ధర్మవరం" పట్టణమందు షెడ్యూల్డు తెగం వారికి హాస్టల్ సౌకర్యం లేక పోవడంతో. దూర ప్రాంతంలోని షెడ్యూల్డు తెగం కుటుంబీకులు తమ పిల్లలను చదివించలేక పోతున్నారనే వెల్పారి.

ధర్మవరం మండలంలో సుమారు 10 వేల దాకా షెడ్యూల్డు తెగం వారున్నారు. ముఖ్యంగా మండలంలోని నేలకోట, నిడిమిగుడ్డవల్లి, చూలుమండ్లపల్లి, రావులచెరువు తదితర గ్రామాలలో కాందావారనే కం వున్నారు. ఆర్థిక స్థోమత అంతగా లేని వీరు తమ పిల్లలకు నచ్చిన విద్యాభ్యాసం చేయించలేక పోతున్నారు. వీరికి ధర్మవరం పట్టణంలో షెడ్యూల్డు తెగం విద్యార్థులకు ప్రభుత్వం ఒక హాస్టల్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా వుంది.

ప్రస్తుతం ధర్మవరం మండ. బి.సి, మరియుఎస్.సి.విద్యార్థులకుహాస్టళ్లున్నాయి దాలిత హాస్టళ్లు కూడా వున్నాయి.అయితే ఎస్.టి. లకు హాస్టలు లేదు. సుమారు వేయి మందికి పైగా విద్యార్థులు(ఎస్.టి) యీ మండలంలో చదువుకొంటున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వంవీరికిహాస్టలు సౌకర్యంలేక పోవడంతో. దూర ప్రాంతంలోని కాగందు.

ఈ విషయమై "దెపనుప్ప" యందు మ్యూమంత్రి శ్రీ రామారావుగారికి కూడా విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగింది. శ్రీ రామారావుగారు దీనిని మంజూరు చేసినట్లు కూడా తెలుస్తోంది. ఈ హాస్టలు భవనానికి గాను పోతుకుంట (ఆర్.ఎస్.) మీపాన 35 సెంట్ల స్థలం కూడా కేటాయించినట్లు అధికారులద్వారా తెలిసింది. (కం)

అదోని కాలేజి అభివృద్ధి కార్యక్రమాలు

అదోని, జులై 17 : ఏడవ ప్లాను పీరియడులో అంచర్ గ్రాడ్యుయేట్ విద్యాభివృద్ధికిగాను రు.7లక్షల అభివృద్ధి పనుల ప్రతిపాదనలు పంపడం జరిగిందని, వాటిలో పుస్తకాలు, జర్నల్స్ కొనుగోలుకు, లాబరేటరీ అభివృద్ధికి, అదనపు క్లాసు రూంల నిర్మాణంకు ప్రతిపాదనలు పంపినట్లు కార్యదర్శి శ్రీ శంకరప్ప తెలిపారు. దేనికి గ్రాంట్సు క్రింద బుక్కులు,జర్నల్సు కొనుగోలుకు రు.50 వేలు యు. జి. సి. గ్రాంట్లు లభించిందని కాలేజి అభివృద్ధికి రు. 1 లక్ష, రు. 25 వేలు గ్రంథాలయంకు బుక్కులు జర్నల్సుకు ప్రత్యేక సహాయం లభించిందని కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ వంకట్ కార్యదర్శి శ్రీ శంకరప్ప తెలిపారు.

కాలేజీభవనము, క్లాసుల విస్తరణకు అదనపుగదులు లాబరేటరీకి అభివృద్ధికి రు 2.40 లక్షలు, గ్రంథాలయ భవన విస్తరణకు రు 1.70 లక్షలు హాస్టలు భవన విస్తరణకు రు 1.50 లక్షంతో ప్రతిపాదనలు పంపినట్లు కాలేజి ప్రిన్సిపలు శ్రీ కమలనాథ్ వంకట్, కార్యదర్శి శ్రీ శంకరప్ప తెలిపారు.

ఇంతవరకు కాలేజియాజమాన్యం రు. 4,95,000 ఖర్చుపెట్టి 5క్లాస్ రూంలు ఆర్.సి.సి. రూఫింగ్ కెమిస్ట్రీ లాబరేటరీ నిర్మించడం జరిగిందన్నాడు. 3 క్లాసు రూంలకు నిర్మాణానికి ఖర్చుపెట్టిన రు. 3.59 లక్షలకుగాను రు 1.25 లక్షలు గ్రాంటు లభించిందని మిగిలింది యాజమాన్యం భరించినట్లు వారన్నాడు.

పేరెంట్సు అసోసియేషన్ నిధులతో ఒక పెద్దహాలు వరండాతో సహా రు. 1,45,000 ఖర్చుతో నిర్మించడం జరిగిందన్నాడు. (కం)

వీరాచారికి అవార్డు

పరకాల, జులై 17 : వరంగల్లు జిల్లా పరకాల సాహిత్య భారతివాడ నిర్వహించిన రాయప్రోలు పద్య రచన పోటీలో వరంగల్ రీజనల్ ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ శ్రీ దెవదాస్ కోటి వీరాచారి ప్రథమస్థానం పొంది అవార్డు అందుకున్నాడు. ట్రస్టీయ బహుమతి శ్రీ ఎం. పుదుశోత్తమాచార్య (నల్లగొండ)కి తృతీయ బహుమతి ఏలూరు ఓరియంటల్ కళాశాల లెక్చరర్ శ్రీ చిర్రావూరి శివ రామకృష్ణశర్మకి లభించాయి.

దినఫలం

గంటల పంచాంగం

శ్రీ విభవనామ సం. ఆషాఢ మాసం, శు. చవితి సోమవారం.

1988 వ సం. జులై 18 : సోమవారం, శు. చవితి ప. 11.58 హు.ఫ. :రా : 1.16. వర్జ్యం : ఉ : 7.08 మొదలు 8.57 వరకు.

1988 వ సం. జులై 19 : మంగళ వారం, శు. పంచమి ప. 2.35 ఉ.వ : తె : 4.21 వర్జ్యం: ప :9.24 మొదలు 11.12 వరకు.

18-7-1988 సోమవారం
శక సం. 1910-ఆషాఢం-27

మేషం: అనుకూల వార్తాప్రవణం. ఆదాయమున్నది. మిత్ర సమాగమమున్నది. వ్యాపారాన లాభమున్నది, సభా గౌరవ మున్నది. మరేంకావాలి?

వృషభం: ఉత్తముల స్నేహమున్నది. ఆదాయమున్నది. సభాగౌరవ మున్నది. రాజకీయంగా అనుకూల దినం యత్నించి చూడండి.

మిధునం: కృషికి తగిన లాభమున్నది, అటపాటల్లో ప్రావీణ్యమున్న వారికి మేలున్నది. వ్యాపారంలోఎలాటి ఇబ్బందిలేదు, గ్రహించండి.

కర్కాటకం: సజ్జనసాంగత్యం, రాజకీయరంగాన మేలున్నది. మాటకు అధిక గౌరవమున్నది, "టాయింటు" వ్యాపారస్తులకు మేలు, గ్రహించండి,

సింహం: దూరధారాలనుండిసందు మిత్రులు రానున్నారు, సహకారంగాన ప్రసిద్ధి ఏర్పడుతుంది. అపూర్వ వస్తు నేకరణకు ఆస్కారమున్నది, గ్రహించండి.

కన్య: రాజకీయనాయకులకు మేలైన దినం. మాటకు గౌరవమున్నది. సభా గౌరవ మున్నది, ఉత్తముల స్నేహం లభ్యమవుతుంది, గ్రహించండి.

తుల: అనుకూలమిత్ర సమాగమం, సుఖకాంక్షలున్నాయి, రాజకీయ రంగాన మేలున్నది. సుఖకాంక్షలున్నాయి. శ్రీ మూలక ఆనందమున్నది,

వృశ్చికం: ఆదాయంలో లోపం ఏర్పడుతుంది. అనవసర గొడవలకు అస్కారమున్నది గమనించండి కార్యాలందు కృషిచేయువారికి అనుకూలం.

ధనుస్సు: మిత్రసమాగమమున్నది సభాగౌరవ మున్నది. పత్రికా గౌరవం కొందరకు చేకూరనున్నది. పిల్లలకై చేసిన ఉద్యోగ యత్నాలు రాణింపనున్నవి.

మకరం: రాజకీయంగా మేలయిన దినం. గౌరవాభిక్యతకు అస్కారమున్నది. ప్రజారంగాన ప్రసిద్ధి ఏర్పడుతుంది. రాజకీయంగా మేలుగాడు.

కుంభం: లేనిపోనిగొడవలురాకుండా చూచుకోండి. వ్యాపార రీత్యా అధిక లాభదాయకదినం. ఉత్తమంస్నేహానికి అస్కారం, గ్రహించండి. అప్పులిచ్చుటగాః ప్రమంగా వసూలు చేసికోండి.

మీనం: సూచనమిత్ర సమాగమం. రాజకీయాలందు అనుకూలం, సభా రంగాన అధికగౌరవం, మిత్రానుకూలం, "టాయింటు" వ్యాపారాన అనుకూలత, ఏర్పడనున్న దినంగా భావించండి.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

త్వరలో ప్రారంభం
సరికొత్త డెయిలీ సీరియల్
శ్రీ హెచ్. ఎస్. బ్రహ్మానందగారి
ఎన్ కౌంటర్!

స్వాతిఫిలింస్ "ఇల్లు-ఇల్లాలు-పిల్లలు" షూటింగ్ముహూర్త సమావేశం ఊర్వశి శారద, విసులతో అరుణ, నిర్మాత గంగాధరరావు

"ఇల్లు ఇల్లాలు పిల్లలు" ప్రారంభం

ఊర్వశిశారద విజయాల దర్శకుడు విన్సు కాంబినేషన్‌లో స్వాతి ఫిలిం అందిస్తున్న విశిష్టమైన చిత్రం "ఇల్లు ఇల్లాలు-పిల్లలు" షూటింగ్ జూలై 11వతేదీ ఉదయం మద్రాసు అర్వార్ పేటలో ఒక గృహంలో ఆరంభమైంది.

అనవాయితీగా ఈ చిత్రాన్ని అతి నిరాడంబరంగా ఊర్వశి శారద విన్సులతో తొలిషాట్ చిత్రీకరించారు. ఈ తొలిషాట్‌లో...

"ఏవిటండీ ఆ సంతోషం?" అనుకుంటుంది లక్ష్మి. నేచేసిన శపథం చెల్లించుకోబోయేస్తున్నాను లక్ష్మి!" అన్నాడు మధ్యతరగతి సుబ్బయ్య.

"రమిళంలో సూపర్‌హిట్ అయిన నీడు మనవి మళ్కాళ్ చిత్రం ఈ చిత్రానికి ఆధారం. మధ్యతరగతికి చెందిన నలుగురుపిల్లలున్న దంపతుల కథ ఇది. ఆ ఇద్దరూ ఒక ఇల్లు కొనుక్కోవాలని అనుకోవడం కొనుక్కోలేక పోవడం ఈ చిత్రకథ.ఈచిత్రంలో నాపాత్రగా ఊర్వశి శారద నటిస్తున్నారు. నేను ఆమెకు మళయాళం చిత్రాల్లో నటిస్తున్నప్పటినుండి అభిమానిని" అన్నాడు దర్శకుడు విన్సు.

"ఇప్పుడు నేను నటిస్తున్న చిత్రాల్లో వెరైటిపాత్ర. ఇలాంటి పాత్ర మనుషులుమారాలో నటించిన గత ఏడు సంవత్సరాలుగా చేయకపోవటం వలన ఇప్పటిచిత్రాల్లోఇది వెరైటీ అయింది. ఇప్పుడు ఈపాత్ర రావడం ఆశ్చర్యముగా,ఆనందంగాఉంది. ఈపాత్రలో నన్ను దర్శకులు ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. అయినదానికాని తగ్గట్లు నటించడానికి నా శాయశక్తులా కృషిచేస్తాను" అన్నారు ఊర్వశిశారద ఈ చిత్రంలో తనపాత్ర గురించి వివరిస్తూ.

జులై 11నుండి 23 వరకు ఒకే షెడ్యూల్ షూటింగ్ జరుపుకునే ఈ చిత్రంలో ప్రధాన పాత్రలను ఊర్వశి శారద, విసు, చంద్రమోహన్, గోగినేని రాఘవ, ఆనందబాబు, రమణ మూర్తి రుసిరాం, దేవిశ్రీ, వి.ఆర్. వరలక్ష్మి, అరుణ, కుట్టిపద్మిని, దివ్య తదితరులు నటిస్తున్నారు.

ఈ చిత్రానికి మాటలు అకెళ్ళ, పాటలు : సీతారామశాస్త్రి, సంగీతం : విజయానంద్, కెమెరా : దాలకృష్ణ, కూర్పు : గణేష్‌కుమార్, ప్రొడక్షన్ : డాబ్జి ప్రసాద్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం : విన్సు, నిర్మాతలు : శ్రీపతి పుష్పావతి, గంగాధరరావు.

— కె. ఉమామహేశ్వరరావు

"పెళ్ళి సంబరాలు"లో విజయభూషణ్, దేవి

"పెళ్ళిసంబరాలు"

శ్రీ చంద్రమౌళి ఆర్ట్ క్రియేషన్స్ అనే నూతన సంస్థ యువకుడు జయప్రసాద్‌ని దర్శకుడుగా ఎన్నుకుని తూకాలంచిన "పెళ్ళి సంబరాలు" చిత్రం ఇటీవలనే షూటింగ్ కార్యక్రమాల్ని పూర్తిచేసుకుంది.

"ఈ చిత్రాన్ని పూర్తి బోర్డోర్... దాదాపు నూతన తారాగణంతో పెనకవర్ల, సంధ్యాలమున్నగువారు ముఖ్యపాత్రల్ని పోషించారు.

ఆగస్టు నెలలో విడుదలకు సిద్ధమైన చిత్ర కథ ఓ విచిత్రంగా సాగే కథ." అని దర్శకుడు జయప్రసాద్ తెలిపారు.

విజయభూషణ్ - దేవి జంటగా నటించిన ఈ చిత్రంలో సంధ్యాల వెంకటరమణ, రాధాకృష్ణ, హనుమయ్య, చంద్రమౌళి, చందన, నందిని, రాణి, కన్యాణి, రమాదేవి మున్నగువారు ముఖ్యపాత్రల్ని పోషించారు.

సినిమా వార్తలు

నిర్మాణం జరిపాము. డబ్బింగ్ కార్యక్రమాలు కూడా యీ మధ్యనే పూర్తి అయ్యాయి. ఈనెల 20నుండి రీ.రికార్డింగ్‌ని జరుపుదున్నాము. ఆగస్టు నెలలో చిత్రాన్ని విడుదల కావించేందుకు సన్నాహాలు చేస్తున్నాము. యుక్త వయసులోకి వచ్చాక పెళ్ళిళ్ళు చేయడం జరుగుతుంది. అయితే ఈ పెళ్ళిళ్ళలో జరిగే రంకులు రకరకాలుగా వుంటాయి. పెళ్ళి జరిగాక జరిగే సంబరాలు కూడా అనేక విధాలుగా వుంటాయి. మా "పెళ్ళిసంబరాలు" ఈ చిత్రానికి కథ-మాటలు- పాటలను చంద్రమౌళి వ్రాయగా, సంగీతం : పాణ్యం, ఛాయాగ్రహణం : రేదాల సుధాకరరెడ్డి, ఎడిటింగ్ : నాయిని మహేశ్వరరావు, ప్రొడక్షన్: టి. వీరారెడ్డి పనిచేస్తున్న సాంకేతికవర్గం.

నమర్పణ : శివప్రసాద్, నిర్వహణ : నారాయణశెట్టి, నిర్మాత: ఎ. ఎస్.ఆర్. గుప్త, దర్శకత్వం: జయప్రసాద్.

—బి. ఎ. రాజు

కడప జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో కలెక్టర్ శ్రీమతి చందనఖాన్, మంత్రులు శ్రీ పి. శివారెడ్డి, శ్రీ సి. రామచంద్రయ్య

కడప జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం

కడప, జులై 17 : నిరుద్యోగ విద్యావంతులకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం. గ్రామోదయ పథకం ప్రవేశపెట్టిందని, ఈ పథకం క్రింద ఎన్నిక చేయబడిన నిరుద్యోగ విద్యావంతులకు సకాలంలో వివిధ వ్యాపారాల ద్వారా ఋణసౌకర్యంకల్పించే గురుతర బాధ్యత అధికారులు స్వీకరించాలని లేకుంటే ఈ పథకం ద్వారా అనుకున్న ఆశయాలు సాధించలేమని రాష్ట్ర ఆర్థిక కార్యక్రమాల మంత్రి శ్రీ సి. రామచంద్రయ్య పేర్కొన్నారు.

స్థానిక సభాభవనంలో కార్యక్రమంత్రి శ్రీ పి. శివారెడ్డి అధ్యక్షతన గత గురువారం జరిగిన జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామోదయపథకంక్రింద గత సంవత్సరం మూడు వందల యాభై మందికి ఋణాలు ఇవ్వవలసి వుండగా వాటిలో 98 మందికి మాత్రం ఋణసౌకర్యం కల్పించడం మరియు అని గ్రాంటు కావడంవల్ల ఆయన తమ విచారాన్ని వ్యక్తం చేశారు.

జిల్లా పరిశ్రమల కేంద్రం చేపట్టిన కార్యక్రమం సమీక్ష సందర్భంగా కమలాపురం శాసనసభ్యులు డాక్టరు యం. వి. మైసూరారెడ్డి మాట్లాడుతూ వాణిజ్యబ్యాంకులు తమ బ్యాంకులు పరిధి పద్నాలుగు కి. మీ. అని, దానికి అతీతంగా ఉన్నటువంటి ప్రాంతాల వారికి ఎటువంటి ఋణ సౌకర్యం కల్పించడం లేదన్నారు. ఈ నిబంధనను కొనసాగిస్తే "గ్రామోదయ పథకం" ద్వారా నిరుద్యోగ విద్యావంతులకు న్యాయం జరగదు అన్నారు. బ్యాంకర్లు తమను రోచినవారికే ఈ పథకం క్రింద ఋణాలు ఇస్తున్నారన్నారు. జిల్లా కన్సల్టేటివ్ కమిటీలో ఈ విషయంగా చర్చించాలని అంతేగాక అర్హత్థులు ఎన్నికలో వాణిజ్య బ్యాంకుల ప్రతినిధులు తప్పకుండా హాజరయ్యేలా తగు చర్యలు గైకొనాలని శ్రీ రామచంద్రయ్య కలెక్టరు శ్రీమతి చందనఖాన్‌ను కోరారు.

ప్రభుత్వ వసతి గృహాలలో పంట పనిమనుషులు లేని కారణంగా అందులోని విద్యార్థులు అనేక సాధక బాధకాలు ఎదుర్కొంటున్నారని పార్లమెంటు సభ్యులు డాక్టర్ డి. యస్. రెడ్డి తెలిపారు. వాటిని శీఘ్రగతి చేయడంలో ప్రభుత్వధ్యానము లోపించాలని లేనిపక్షములో దినకూలీమీద పంట పనివారిని నియమించాలని కోరారు.

హాస్టల్ విద్యార్థులలో ప్రతిభనుపెంచడానికి హాస్టళ్ళలోనే ట్యూటర్లను నియమించాలని కమలాపురం శాసన సభ్యులు డాక్టర్ మైసూరారెడ్డి కోరారు. ట్యూటర్ల నియామకానికి ఒక్కొక్కనజెట్టరు చేపలం నెలకు యాభైరూపాయలు మాత్రమే ప్రభుత్వం ఇస్తుందని ఆ తరగతికిచెందిన మొత్తం విద్యార్థులకు అరను బోధించవలసివస్తుందని అందుకు ఎవ్వరూ ముందుకు రావడంలేదని ఈ అంశం అయా ప్రాంతాల హాస్టలు సలహా మండలుల ద్వారా పరిశీలించి పరిష్కరించవచ్చునని పంచాయితీరాజ్ ఉపసంచాలకులు శ్రీ ఫకీరధరామిరెడ్డి తెలిపారు.

జిల్లా హరిజనాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహక ఇంజనీరు చేపట్టిన ఏడవ నిర్మాణమైన ప్రతిమానము అయా నిర్మాణాలను సమీక్షించి సకాలంలో వాటి నిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలని బద్వేలు శాసనసభ్యులు శ్రీ పిరారెడ్డి కోరారు శాసనసభ్యులు శ్రీ సెంచయ్య కోరారు. అంతేగాక విభజితసంబంధిత కంట్రాక్టరుకు ఒక నెలగడువు నోటీసు ఇచ్చి ఆ వ్యవస్థలోగా పని పూర్తి చేయలేకపోతే కంట్రాక్టు రద్దు చేయవలసిందిగా మంత్రి శ్రీ శివారెడ్డి ఆదేశించాడు.

హాస్టల్లో విద్యార్థులు ప్రవేశాలను వెంటనే చేపట్టాలని కోరారు. అంతేగాక వివిధ విద్యాలయాలకు చెందిన విద్యార్థులకు అందించే హాస్టల్ ఫీజులలో అనేక అవకతవకలు ఇటీవలకే జరిగిన కారణంగా ఇకనయినా హాస్టల్ విద్యార్థులకు చెల్లించే హాస్టల్ ఫీజులను సంబంధిత విద్యాసంస్థల ప్రిన్సిపాలుల ద్వారా కాక సూటిగా విద్యార్థులకు అందించే నర్సుకు గైకొనాలని డా॥ మైసూరారెడ్డి కోరారు. ప్రస్తుతం ప్రిన్సిపల్‌కు ఈ మొత్తాన్ని అందించే పద్ధతి రద్దుచేస్తూ సహాయ సాంఘిక సంక్షేమ అధికారుల ద్వారా ప్రిన్సిపల్‌ల సమక్షంలో సంబంధితవిద్యార్థికి అందించే పద్ధతి ప్రవేశపెట్టామని కలెక్టర్ వివరించారు.

రోడ్డు రవాణా సంస్థ బస్సుల రాకపోకల సామర్థ్యాన్ని పెంచి బస్సులు సకాలంలో నడిచేలా చూడాలని కమలాపురం శాసన సభ్యులు డాక్టర్ మైసూరారెడ్డి కోరారు. రాయలసీమ ప్రాంతాలకు బస్సులు నడిపించాలని కోరారు. ఈ విషయంలో మంత్రి శ్రీ సి. రామచంద్రయ్య మాట్లాడుతూ రోడ్డు రవాణా సంస్థ తమ బస్సులను కేవలం ఆదాయమే ధ్యేయంగా కాక సామాజిక సేవే ధ్యేయంగా బస్సులు నడపాలని ప్రజాభిమానాన్ని అందుకోవాలని ఇది ప్రస్తుతం అవసరమన్నారు.

సిద్ధవటం నుండి బద్వేలు ప్రభుత్వ ఆసుపత్రికి లేడి డాక్టరును ఇటీవల చేశారని ఆమె 3 రోజులు మాత్రమే బద్వేలుకు వచ్చారని ఆమెను బదిలీ చేసే ముందు ఆమె అంగీకారాన్ని తీసికొని నియమించి వుంటే బాగుండేదని శ్రీ పి. పీరారెడ్డి పేర్కొన్నారు. ఈ విషయంలో స్థానికులు ఇటీవలకే తమ ఆందోళన వ్యక్తం చేశారని అన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ కార్యదర్శి దృష్టికి ఇటీవలకే తాము తీసికు వచ్చామని రెగ్యులర్ నియామకం అయిన చేయవలసి ఉందని ఇది తాత్కాలిక నియామకమేనని కలెక్టరు తెలిపారు. ఎర్రగుంట్లలో కార్మికుల సంఖ్య అధికమని ఇక్కడి ఇ.యస్.ఐ, డిస్పెన్సరిలో యస్.టి.టి.యస్. డాక్టరును నియమించాలని శ్రీ మైసూరారెడ్డి కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం చిన్న తరహా చేపల చెరువు లన్నింటిని జిల్లా ప్రజాపరిషత్తుల పరిపాలన క్రింద బదిలీచేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని ఇవి ఈనెల మొదటి తేదీ నుండి అమలులోకి వస్తాయని సహాయ సంచాలకులు శ్రీ అబ్దుల్ సత్తార్ సమీక్ష మందరికి తెలిపారు. జిల్లాలోని 101 చిన్నతరహా చేపల చెరువులన్నీ బదిలీ చేస్తున్నామని, పైలవరానికి చెందిన పెద్ద తరహా చేపల జలాశయం మాత్రం తమ స్వాధీనంలో ఉంటుందన్నారు.

రబీపంటకాలంలో వ్యవసాయ శాఖ రైతులకు అందించే సహాయ కార్యక్రమాలు ఆయా మండల ప్రజాపరిషత్ అధ్యక్షులను సంప్రదించి చేపట్టాలని కార్మికమంత్రి శ్రీ పి. శివారెడ్డి వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులకి సూచించారు. పట్టు పరిశ్రమాభివృద్ధికిగాను అందిన దరఖాస్తులు మొత్తం నెరోజులలోగా పరిశీలించి పరిష్కరించాలనికూడా మంత్రి సంబంధిత అధికారిని సూచించారు.

"నేడ్‌క్యాప్" గోబర్ గ్యాసు ప్లాంటుల నిర్మాణానికి డి.ఆర్.డి.ఎ, ఐడి. హెచ్.డి.సి ద్వారా బ్రోలను పొందిన లబ్ధిదారులను ఎన్నుకోవాలని తద్వారా లక్ష్యాన్ని సాధించాలని మంత్రి శ్రీ రామచంద్రయ్య కోరారు.

నర్సాపురం మండలంలోని నర్సింగపల్లె గ్రామంలో చేపట్టిన బలహీనవర్గాల కాలని నిర్మాణంలో ఉత్పన్నమయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని బడ్జెట్ శాసనసభ్యులు కోరగా శ్రీ ఆకి ద్వారం (ఆర్.డి.ఓ రాజంపేట) మరియు జిల్లా మేనేజరు గ్రామాన్ని సందర్శించి సమస్యను పరిష్కరించాలని కలెక్టరు కోరారు. ఎర్రగుంట్ల మండలం పోట్లదుర్తి గ్రామంలో నిర్మిస్తున్న వెనుకబడిన తరగతుల కాలనీవాసులకు చెల్లించవలసిన మొత్తాన్ని వెంటనే చెల్లించాలని డాక్టర్ మైసూరారెడ్డి కోరారు. కలెక్టరు ఈ విషయాన్ని అంగీకరిస్తూ తక్షణం చెల్లించవలసిందిగా జిల్లా మేనేజర్ శ్రీ మహమ్మద్ షరీఫ్‌కు ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లాప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ సి. యమ్. బలరామిరెడ్డి, జాయింట్ కలెక్టర్ శ్రీ జి. నరేంద్రనాథ్, రాజంపేట శాసనసభ్యులు శ్రీ వి. రత్నసభాపతి మోదుకూరు శాసన సభ్యులు శ్రీ రామురామిరెడ్డి కూడా పాల్గొన్నారు. ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టరు (జమ్మలమడుగు) కుమారి ఉదయలక్ష్మి కూడా పాల్గొన్నారు. (ని)

కర్నూలులో ఉదరవ్యాధి

కర్నూలు జులై 17 : ఈ నెల 4వ తేదీనుండి ఇప్పటివరకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి 106 ఉదరవ్యాధి కేసులు వచ్చాయి. మంగళవారంనాడు ఒక్కరోజులోనే 19కేసులు వచ్చాయి.

నీటి పంపిణీ విధానంలో లోపాలను కనుగొనడం ద్వారా పురపాలక సంఘ ఆరోగ్య అధికారులు తగు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారని పురపాలక సంఘం చైర్మన్ శ్రీ సుధాకర్‌బాబు తెలిపారు.

కరీంనగర్ జిల్లా రైతుల ఆందోళన

హుస్నాబాద్, జులై 17 : కరీంనగర్ జిల్లాలోని మెట్ట ప్రాంతాలయిన బెజ్జంకి, కోహెడ, హుస్నాబాద్, చిగురుమామిడి మండలాలు, రామ్నూపూర్, వైరా మండలాలు, ధీమ దేవరపల్లి మండలాలు, హుజూరాబాద్, ఎలుకతుర్తి మండలాలలో కొంతభాగం వేములవాడ, చొప్పదండి, గంగాధర మండలాలు, సిరిసిల్లా, చెందుర్తి మల్యాల మండలాలలో కొంతభాగం సీడులేక పంటలు పండక కొన్యత కడువుప్రాంతాలుగా మారి పోయాయని అఖిలపక్షం రైతుబంధు కార్యాచరణ కమిటీ కరీంనగర్‌జిల్లా శాఖ కరపత్రం ద్వారా తెలిసింది.

పైన తెల్పిన మెట్ట ప్రాంతాల కొన్యత కడువు నివారణదుగాను లోయర్ మానేరు ప్రాజెక్టు లోపల ఒక లిఫ్టు రెండవ లిఫ్టు, కోనెపెల్లిపద్ద ఏర్పాటు చేయాలని రైతులు ఆందోళన చేస్తున్నారు.

కరీంనగర్‌జిల్లా మెట్ట ప్రాంతాల ప్రజలు గత నాలుగు, ఐదు సంవత్సరాలుగా కడువు రక్కసి కోరలు మధ్య నలిగిపోతున్నా, ఈ సంవత్సరం కడువు విలయ తాండవం చేసినా, ప్రభుత్వం కడువు ప్రాంతంగా ప్రకటించలేదని, పైన తెల్పిన ప్రాంతాలు కొన్యతంగా కడువు నిలయమై పోగం ప్రమాదం నష్టంగా కనబడుతున్నదని, అఖిలపక్షం రైతుల ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా శాఖ తెల్పింది.

ఈ విషయముపై జిల్లా రైతాంగం వర్షా కాలంలోనైనా చెరువులు, కుంటలు నింపే కార్యక్రమం చేపట్టమని జిల్లా ప్రజా ప్రతినిధులు, నభలు, సమావేశాల సదస్సులు ద్వారా ప్రభుత్వానికి ప్రత్యేకించి ముఖ్య మంత్రి శ్రీ ఎన్.టి. రామారావు గార్కి విజ్ఞప్తులు, వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని, ప్రభుత్వం ఈ ఎత్తిపోతల పథకం వల్ల అభివృద్ధి చేస్తున్న దృష్ట్యా తిరిగి ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చేందుకై 9-5-88 నుండి 13-5-88 వరకు పైన తెల్పిన మండలాల రైతులు సుమారు 2300 మంది సామూహిక సత్యాగ్రహం చేసినారని ఆ. వ. రైతు కార్యాచరణకమిటీ పేర్కొంది.

అయినా ప్రభుత్వం ఎత్తిపోతల పథకాల గురించి ఏమీ మాట్లాడక పోయినందున ఈ ప్రాంతాల రైతులు కరీంనగర్ జిల్లాలో రాస్తారోకో ఉద్యమానికి సిద్ధపడ్డారు.

జూన్ 29 న రాస్తారోకోకు పిలుపునిచ్చిన సందర్భంగా హుస్నాబాద్ తాలూకాలోని హుస్నాబాద్, చిగురుమామిడి, కోహెడ, బెజ్జంకి మరియు హుజూరాబాద్ తాలూకాలోని వైరాపూర్ ధీమదేవరపల్లి మండలాం రైతులు రాస్తారోకోసందర్భంగా హుస్నాబాద్ తాలూకాకుపడిచేబన్నులను నిలిపివేశారు. చిగురుమామిడి మండల రైతులు, గడ్డం రాంరెడ్డి, జి. మల్లారెడ్డి. పరుశురాములు. పాల్గొన్నారు.

ప్రభుత్వం చర్య తీసుకొని కొనసరపరైనాపెట్టి తగు న్యాయం చేకూర్చాలని శ్రీ ముకుందరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఏకాక్షులు వికలాంగులు కాదా?

తుంగతుర్తి, జూలై 15: ఒకకన్ను కలవారిని వికలాంగునిగా చేరా అందరితోనూ సమానంగా చూడటంలేదని దీని వల్ల విద్యావంతులయిన ఏకాక్షులు నిరుద్యోగులుగానే మిగిలిపోయన్నారని నల్లగొండజిల్లా ఏకాక్షులసంఘం కన్వీనర్ శ్రీ ముకుందరెడ్డి విమర్శించారు.

ఒకకన్ను కలవారిని ప్రభుత్వము అనర్హులుగా ప్రకటించడంవల్ల ముకుందరెడ్డి అసంతృప్తి వెలిబుచ్చారు. ఏకాక్షుల పరిస్థితి ఇటు వికలాంగుల జాబితాలోగాని అటు మామూలువారిలోగాని గాక రెండింటికిచెడ్డ రేవడిగా తయారయింది. వీరు జిల్లా ఉపాధి కల్పనా కేంద్రంలో తమ పేర్లను నమోదుచేసుకుని సంవత్సరాల తరబడి వేచిఉన్నా అర్హతకొద్దీ ఏదైనా కాల్‌లెటర్‌వస్తే ఇంటర్వ్యూలో అనర్హులుగా ప్రకటిస్తున్నారు. వీరిని వికలాంగుల జాబితాలోనయినా చేర్చుకోవాలని ప్రభుత్వానికి విన్నవించుకున్నా ఒక కన్ను కలవాడు వికలాంగులు కాదని ప్రభుత్వం అంటున్నది.

రాష్ట్రంలో సుమారు పదివేల మంది ఏకాక్షులు ఏ ఉద్యోగానికి అర్హులుకాక వికలాంగుల జాబితాలో లేక త్రిశంకు స్వర్గంలో కొట్టు మిట్టాడుతున్నా, ప్రభుత్వం పట్టించుకోక పోవడం శోచనీయమని, ఇటీవల కొందరికి ఆర్. టి. సి. డ్రైవరు, పోలీసు ఉద్యోగాలు, జిల్లా ఉపాధికల్పనా కేంద్రంనుండి కాల్స్ వచ్చాయని ఇంటర్వ్యూలో అనర్హులని ప్రకటించి అవమానకరంగా బయటికి పంపివేశారని శ్రీ ముకుందరెడ్డి తెలిపారు ఈ ఏకాక్షులలో బి. ఏ, ఎం, ఏ వగైరాలు పుచ్చుకొని ప్రభుత్వం గుర్తింపు ప్రభుత్వ ఉద్యోగానికి నిర్ణీత దాటి నిరాశా నిస్పృహంతో కృంగిపోయున్నారు.

ఆంధ్రపత్రిక పాఠకులకి చక్కటి అవకాశం
కళ్యాణవేదిక
ఉచిత సమాచారం

వధూవరుల సమాచారము ఉచితంగా
ప్రతి బుధవారం ప్రకటిస్తాము.
సమాచారం పంపేవారు
ఈ దిగువ నిబంధనలు పాటించాలి.

* వధువు / వరునికి సంబంధించిన వివరాలు సమగ్రంగా, అచ్చులో 150 అక్షరాలకు మించనట్లుగా తెలుగులోనే స్పష్టంగా వ్రాసి పంపాలి.
* వధువు / వరుల తల్లిదండ్రులు, సంరక్షకులు తాము యిచ్చే సమాచారము వాస్తవమని, ఎవరికీ కించపర్చే విషయము అందులో లేదని హామీ ఇవ్వాలి.
* సమాచారం పంపేవారి పేర్లు వగైరా రహస్యంగా వుంచబడతాయి. ప్రతి ప్రకటనకు ఒక బాక్సు నెంబరు కేటాయించి, వచ్చిన జవాబులు ఉచితంగానే వాటికి సంబంధించిన వారికి నెల రోజుల లోపు పంపడం జరుగుతుంది.
* ఈ శీర్షికను కులమత వర్గ భేదాలు లేకుండా అందరూ వుపయోగించుకోవచ్చును.
* అందిన సమాచారము ప్రతి బ

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నెం. W. Con. 5/88 (ST) తేది 5.7.88

అత్యవసరంగా అవసరమైన ఈ క్రింది ట్రాక్ మెటీరియల్స్ తయారుచేసి సరఫరా చేయుటకు అనుభవంగల తయారీదార్ల నుండి సీలువేసిన టెండర్లు ఈ క్రింది సంతకందారునిచే కోరబడుచున్నవి. 1వ అంతస్తుకి మాత్రమే ఆర్డీఎస్ఓ/ఎల్‌కెజి ఆమోదంపొందిన సంస్థలు మాత్రమే పరిశీలింపబడును.

క్రమ సంఖ్య	టెండరు నెం., సామగ్రి వివరణ	సంవత్సరానికి పరిమాణం	దరావత్తు సొమ్ము	కనీస నిర్ణయించిన ధర, 10 లోపే టెండరు ఖరీదు	ఉత్పత్తి అందుకొన్న తరువాత పని పూర్తిచేయు కాలం	టెండరుకు గడువు తేది
1)	W.Con. 503/MLJ/197/ST. Supply of modified loose jaws B.G. as per RDSO Drg. No.T. 1801 Alt. No. 2 and specification No.T, 36/81.	Rs. 4,16,000	Rs. 43,700/-	60/- +3.00 ST.	6 months	17-8-88
2)	W.Con. 503/FBN/198/ST: Supply of fish bolts and nuts for 52kg. and B. S. No. 90'R', rails to Drg. No. T. 11501 Alt. 2 specification IRS.T 23/67Corrigendum No. 4 of June, 85	154MTS	17,000/-	50/- +3.00 ST.	4 months	17-8-88
3)	W.Con. 503/FBN (L)/199/ST: Supply of fish bolts for insulated rail joints special size with hexagonal nuts25 mm. diax200mm long similar to track manual part No. S. 22110 (RF 5/Sheet No. 7 of 8 and sheet No. 8 of 8) and IRS specification T. 23/67, Corrigendum No. 4 of June, 85	38 MTS	4,200/-	30/- +1.00 ST.	2 months	18-8-88
4)	W.Con. 503/ACCBP/200/ST: Supply of two-way bearing plates anticreep cast ironBG for 52kg B.S No. 90 'R' to RDSO Drg No. 10142 Adv. Alt. 3 with 22mm dia holes for use with plate screws and confirming to IRS Specification No. T/67	17,000 Nos.	11,000/-	40/- +2.00 ST.	2 months	18-8-88
5)	W. Con. 503/MSCBP/201/ST: Supply of rolled steel canted bearing plates BG for 52kg. and BS No. 90 'R' using rail screws to RDSO Drg. No. T. 516.	91,940 Nos.	60,000	60/- +3.00 ST.	4 months	19-8-88
6)	W.Con. 503/CFP/202/ST: Supply of fish plates combination of different sections- 52kg/90R-Drg. No. CSO (C) 1900(M) to 1901 (M) -380 sets 90 R/75R-Drg. No. T. 10491 to 10494 -40sets 75 R/60R Drg.No.T.10495 to 10498 -40sets	460 sets.	5,600	40/- +2.00 ST.	5 months	19-8-88
7)	W.Con. 503/SPLB/203/ST: Supply of adjustable self reversing spring point lever boxes RS type with still handle to RDSO Drg. No. A/3040 and with full rod to Drg. No. S. 54/M, S. 3630/M, S. 3625/M and S. 3624/M along with split pins and nuts as per part Nos. A,Band C for use in BG traak.	210 Nos.	2,800	30/- +1.00 ST.	3 months	22-8-88
8)	W. Con. 503/FBP/204/ST: Supply of special size (flat) bearing plates to Drg. No. 13164 with round holes.	1,3050 Nos.	10,500	40/- +2.00 ST.	3 months	22-8-88
9)	W. Con. 503/TP/205/ST: Supply of M. S. insulated tie plates for drawings mentioned below; 1) T. 15086, T. 15087, T. 15088 — 39 sets; 2) T. 15083, T. 15084, T. 15085 — 55 sets; 3) T. 15081, T. 15082 — 97 sets; 191 sets (items 9(nine) only)	191 Nos.	1,800	30/- +1.00 ST.	3 months	22-2-88

గమనిక :

1) టెండరు ఫారములు ఖరీదు క్రింద చీఫ్ క్యాషియర్, ద.మ.రైల్వే, సికింద్రాబాదు-500025 వారికి నగదు చెల్లించి, అపై పొందిన నగదు రసీదునగాని లేదా సైనవ్వియర్ అక్రెడిటెడ్ బ్యాంకర్స్ అఫీషియల్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాదు వారిపై తీసికొన్న డిమాండు డ్రాఫ్టును అర్థప్రకటనతో పాటు చీఫ్ ట్రాక్ ఇంజనీర్, ద.మ.రైల్వే రైల్ నిలయం, సికింద్రాబాద్-500071 వారికి పంపి 20-7-88 నుండి ఏపని రోజుననైనా ఉ. 10.30 గంటల నుండి మ. 3.00 గంటల వరకు ఈ క్రింది సంతకందారుని కార్యాలయం నుండి టెండరు ఫారములు పొందవచ్చును. పనిఅర్డర్లు, పోస్టల్ ఆర్డర్లు లేదా చెక్కులు అంగీకరించబడవు. టెండరు ఫారముల ఖరీదు తిరిగి యివ్వబడదు.

2) ఒకటేక టెండరు దాఖలుచేయుట స్వయంగా పొందగోరిన పక్షంలో పైన చెప్పిన టెండరు ఫారము ఖరీదు నుండి రు. 10/-లను మినహాయించి టెండరుదారుడు చెల్లించవలెను.

3) టెండర్లు గడువు తేదీలోగా మ. 3.00 గంటల వరకు అందుకోబడి అదేరోజు మ. 3.30 గంటలకు తెరువబడును. అలాగానూ/పాక్షికంగానూ/తరువాత అందుకొన్న టెండరు అర్హత పరిగణించబడవు.

4) నిర్ణీత టెండరు ఫారములోనే టెండర్లు దాఖలు పర్చవలెను. లేనిపక్షంలో అవి తిరస్కరించబడును.

5) టెండర్లు సీలువేసిన కవర్లలో వుంచి కతదుమీద టెండరు నెం., సామగ్రి వివరణ మరియు టెండరు గడువు తేది తప్పనిసరిగా స్పష్టంగా వ్రాసి దాఖలు పర్చవలెను.

6) గ్రాయింగులను వాటి ఖరీదును చెల్లించి డైరెక్టరు జనరల్, ఆర్.డి.యస్.ఓ, మనక్‌నగర్, లక్నో-226011 వారినుండి పొందవచ్చును.

7) గడువు తేదీకి (మినహాయించి) 3 రోజుల ముందు స్వయంగా టెండరు ఫారములు జారీ చేయడం నిలిపివేయబడుతుంది గడువు తేదీ (మినహాయించి) 5 రోజులముందు పోస్టుద్వారా టెండరు ఫారములు జారీ చేయడం నిలిపివేయబడుతుంది.

8) ఏ విధమైన రసాలా అలక్ష్యమునకు రైల్వే బాధ్యత వహించదు.

9) దరావత్తు సొమ్ము డిపాజిట్ : పై 4వ కాలంలో చూపిన దరావత్తు సొమ్మును చీఫ్ క్యాషియర్, దక్షిణమధ్య రైల్వే, సికింద్రాబాదు-500025 వారికి నగదుగా గడువు తేదీలోగా మ. 2.00 గంటలకు ముందు చెల్లించి నగదు రసీదును టెండర్లరోపాటు దాఖలు పర్చవలెను. లేదా ఎస్.ఎ. మరియు ఎస్.ఎ.ఇ. దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ నుండి ఏదేని జాతీయ బ్యాంకుపై తీసికొన్న డిమాండ్ డ్రాఫ్టును టెండరుతోపాటు దాఖలు పర్చవలెను. చెక్కులు అంగీకరించబడవు. పైన స్పష్టపరిచిన విధంగా దరావత్తు సొమ్ముతోపాటు కాని టెండర్లు తిరస్కరించబడును.

ఎక్స్‌టెన్షన్ ఆర్డర్లు ఆర్డీఎస్ఓ వారిచే ఆమోదించబడిన సంస్థలు మరియు ఆదివరకే ఆర్డీఎస్ఓ వారిచే ఆమోదించబడిన సంస్థలు మాత్రమే ప్రత్యేకంగా పైన 4వ అంశానికి అర్హులు యివ్వబడును.

10) ఏ కారణం తెలియజేయకుండా టెండరును రద్దుచేయుటకు రైల్వే అధికారం కలదియున్నది.

చీఫ్ ఇంజనీర్/కన్‌స్ట్రక్షన్
దక్షిణమధ్యరైల్వే, "రైల్ నిలయం"
సికింద్రాబాద్-500371

PUB 199/88-89

భర్త ఎదుట ఆత్మాహుతి

(నిమ్మరాజు చలపతిరావు)

గుంటూరు, జూలై 17 : కుటుంబాన్ని గడవటం చేతకాని భర్త తనపై చెయ్యి చేసుకొన్నాడన్న కోపంతో భర్త, తండ్రి సమక్షంలో కిరోసిన్ పోసుకొని నిలువెనా అగ్నికి ఆహుతి అయిన ఓ ఇల్లాలి ఉదంతం వెల్వింది. కుటుంబ దారిద్ర్యం ఆమె ప్రాణాలను బైకొన్నది.

పోలీసుల కథనం ప్రకారం స్థానిక ఏ. టి. అగ్రహారంలో పౌరోహిత్యం చేసుకొనే శ్రీ వెంకటేశ్వరశర్మ ఆర్థికంగా చితికిపోయి కుటుంబాన్ని పోషించలేని స్థితిలోకి వచ్చాడు.

ఆయనకు ముగ్గురు కుమార్తెలు ఇద్దరు కుమారులు, పెద్ద కుమారుడు పని కర్ల వ్యాపారితో ఇటీవలె మరణించాడు. గుడివారంవాసు పిల్లలు వల్లి శ్రీమతి వెంకట లక్ష్మిని ఏలా వివహమై వేధించాడు. తను ఎక్కడ నుండి తెచ్చిపెట్టేదని విసుక్కొంటి. ఆ సమయంలో భర్త ఆమె తండ్రి అక్కడే ఉన్నారు. పిల్లలను పిసుక్కొంటూనా అని భర్తఆమెపై చెయ్యి చేసుకొన్నాడు.

తనతండ్రి ముందు ఇంతవరకుమ్మలో అయిదుగురు పిల్లల తల్లిని కొడతావా అని ఆమె అవమానం భరించలేక కిరోసిన్ పోసుకొని చస్తానని బెదిరించింది. చస్తే చావు అని భర్తఅన్నాడట. వెంటనే ఆమె కిరోసిన్ డబ్బా తీసుకొని బాత్‌రూంలోకి వెళ్ళి ఒంటిపై పోసుకొని నిప్పంటించుకొన్నది. ఇది గమనించిన తండ్రి, భర్త పిల్లలు అనుపత్రికి చేర్చగా వెంటనే మరణించింది. డి. ఎస్. పి. కామరాజు కృష్ణమూర్తి నేతృత్వంలో ఎస్.ఐ. భగీరథరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రంగా రిమాండ్ పొడిగింపు

విజయవాడ, జూలై 17 : కానవ పత్యుడు వంగవీటి మోహనరంగారావు రిమాండ్‌ను ఆగస్టు 1 వరకు పొడిగిస్తూ వింకలబూరిపేట మేజస్ట్రేట్ ఉత్తర్వు చేసారు.

జూన్ 10 నుంచి రంగా రిమాండ్‌లో ఉన్నాడు.

రంగాను విజయవాడ జైలునుంచి వేరేచోటికి తరలించాలని జైలు సూపరింటెండెంట్, తరలించరాదని కోర్టుతీరంగా దాఖలు చేసుకొన్న పిటిషన్లు గుంటూరు సెషన్సుకోర్టు ముందు విచారణలో ఉన్నాయి.

నల్గొండజిల్లా గ్రంథాలయ సంస్థ

నల్గొండ, జూలై 17 :

మిర్యాలగూడకు చెందిన శ్రీ సి. హెచ్. విజయకుమార్ అధ్యక్షుడుగా, నల్గొండ జిల్లా గ్రంథాలయ సంస్థను రాష్ట్ర ప్రభుత్వం పునర్ నిర్మాణం చేసింది.

సంస్థలో ఇతర అధికార సభ్యులు:- శ్రీ వి.నరేంద్రరెడ్డి, చింతపల్లి; శ్రీ ఎల్. భగవాన్‌సింగ్, సూర్యాపేట; శ్రీ మారం శెట్టి వర్షయ్య, వివేకానంద గ్రంథాలయం అధ్యక్షులు, పడిగిరి, తిరుమలగిరి మండలం; శ్రీ పి. అగమయ్య, భువనగిరి పురపాలక సంఘం సభ్యుడు శ్రీ బయ్యా నారాయణ, అధ్యక్షుడు, మోతే మండల ప్రజాపరిషత్; శ్రీ గారి ఐంగయ్య, అధ్యక్షుడు, గుర్రంపోడు మండల ప్రజాపరిషత్.

జిల్లా విద్యా శాఖాధికారి, వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు, జిల్లా పౌర సంబంధాల అధికారి, జిల్లా పంచాయతీ అధికారి సంస్థలో ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉంటారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయం పబ్లిక్ లైబ్రేరియన్ ఎక్స్ అఫీషియో సభ్యుడు కార్యదర్శిగా వ్యవహరిస్తారు. సంస్థ సభ్యుల పదవీ కాలం మూడు సంవత్సరాలు.

తప్పిపోయిన బాలుడు దొరికాడు

అలేరు, జూలై 17

అదుపోజులక్రితం కాకతీయ పానింజర్ నుండికి తప్పిపోయినరాజు, అనే బాలుడు అలేరు రైల్వేస్టేషన్‌లోదిగగా స్టేషన్‌లో పనిచేస్తున్న శ్రీ జోసెఫ్ అనే వ్యక్తికి దొరికాడు. ప్రస్తుతం రాజు జోసెఫ్ ఇంట్లోనే ఉంటున్నాడు. తన తండ్రి లక్ష్మణ్ అని తల్లి లక్ష్మీబాయి అని రాజు చెప్పాడు. రాజుకు సంబంధించిన ఎవరైనా జోసెఫ్, రైల్వే పోస్టల్ ఇంటి నెంబరు 4/4 అలేరు-508101 నల్లగొండ జిల్లా అడ్రస్‌కు వచ్చి తీసుకోవచ్చునని శ్రీ జోసెఫ్ తెలిపాడు.

జాతీయ ఫ్రంటుపై లోక్‌దళ్ చర్చలు

న్యూఢిల్లీ, జూలై 17 : దేవీలాల్ నాయకత్వం గల జాతీయ పార్టీలతో లోక్‌దళ్ విలీనం ప్రతిపాదన "జాతీయ ఫ్రంటు" ఏర్పాటు - లోక్‌దళ్ కార్యవర్గ సమావేశంలో చర్చలన్నారా ఏకాభిప్రాయం సాధనకు చేస్తున్న కృషి ఉద్దేశ్యమని పార్టీ అధ్యక్షుడు శ్రీ హెచ్.ఎన్. బహుగుణ తెలియజేశారు.

ఈ 13వ సీనియర్ ప్రతిపక్ష నాయకులు ఎరారు చేసిన వి.పి.సి, కమ్యూనిస్టేతర ప్రతిపక్షపార్టీల "జాతీయ ఫ్రంటు"కు సంబంధించిన ముసాయిదా పత్రం తమకు ఈ రోజే అందిందని శనివారం నాడిక్కడ శ్రీ బహుగుణ విలేఖరులకు తెలిపారు.

పార్టీ కార్యవర్గ సమావేశం యింకా కొనసాగుతున్నదని ఆయన అన్నారు.

"జాతీయ ఫ్రంటు" సమన్వయానికి తన వైఖరిని ఖరారు చేసేందుకు, భావసారూప్యంగల జనతా, కాంగ్రెస్ (ఎస్), జనమోర్చాలతో విలీనంఅయ్యే విషయమై పార్టీ కార్యవర్గం ఆదివారం కూడా చర్చలు కొనసాగిస్తుందని ఆయన వివరించారు.

జాతీయ ఫ్రంటు ఏర్పాటును నిరాటంకం చేస్తూ, కోరుతున్నవిధంగా భావసారూప్యంగలపార్టీలతో విలీనం అయ్యేవిధంగా ప్రతిపక్షాల ముసాయిదా పత్రం రూపొందించబడింది,

దానున్నవన్నికలలోకాంగ్రెస్(ఐ)ను ఎదుర్కొనేందుకు రెండు వామపక్ష పార్టీలతోను, వి. పి. సి.తోను "జాతీయ ఫ్రంటు" నీడ్లు నడ్డాటు చేసుకుంటుందని ఆ ముసాయిదా పత్రం స్పష్టం చేసింది.

"జాతీయఫ్రంటు" నాయకత్వం సమస్యపై వ్యాఖ్యానిస్తూ ప్రతిపక్ష ఐక్యతా మార్గానికి తాను అడ్డుకానని ఫ్రంటులో ఏ పదవినైనా కాంక్షలేదని తాను స్పష్టం చేయదలచుకున్నానని శ్రీ బహుగుణ పేర్కొన్నారు.

కార్యవర్గ సమావేశం వర్షల్లో పాల్గొనేందుకు హర్యానాముఖ్యమంత్రి శ్రీ దేవీలాల్ 5గురు మంత్రులను పంపారు.

జాతీయ ఫ్రంటుకోసం ముసాయిదా పత్రం బరారు చేసిన సీనియర్ ప్రతిపక్ష నాయకులలో ఒకరైన శ్రీ దేవీలాల్ కొత్తపార్టీకి శ్రీ వి.పి.సింగ్‌నాయకత్వం పట్ల సుముఖంగా వున్నప్పటికి శ్రీ బహుగుణ, శ్రీ చంద్రశేఖర్ వంటి కొందరుసంధి సీనియర్ నాయకులు వ్యతిరేకిస్తున్నారు.

విలీనం ప్రశ్నపైన, ఫ్రంటు నాయకత్వ సమస్యపైన శ్రీదేవీలాల్‌కు-తనకు మధ్య బేధాభిప్రాయాలు ఏర్పడినాయన్న విషయాన్ని శ్రీ బహుగుణ అంగీకరించారు.

పార్టీ మండల సమావేశం

కామారెడ్డి, జూలై 17 :

నిజామాబాదుజిల్లా కామారెడ్డి రెవెన్యూ డివిజన్ పరిధిలోగల సదాశివనగర్ మండల 'దేశం'పార్టీ సమావేశం ఈనెల 21న జరుగుతుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

సమావేశం 21న ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు జరుగుతుంది. సాంకేతిక విద్యాశాఖ మాత్యులు శ్రీ డి. సత్యనారాయణ, జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి విలాసేట లలితామల్లేష్, జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ పి. శ్రీనివాసులురెడ్డి పాల్గొనే ఈ సమావేశంలో పార్టీలో జరిగే మార్పులగూర్చి సమీక్ష జరుగుతుందని వారు తెలిపారు.

అదే రోజు 2 గంటలకు సదాశివనగర్ మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో వీరు పాల్గొనవున్నట్లు మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ జి. నాగేశ్వర్ తెలిపారు.

భూపరిహ్యాకర్షణ లోపాలవల్లే ఎ.ఎస్.ఎల్.వి. పతనం

భోపాల్, జూలై 17 : శ్రీహరికోట ప్రాంతంలో పరిశోధనాత్మక సముదాయం ఆకర్షణ లోపాల కారణంగా ఏర్పడిన ఆకస్మిక కంపనం కారణంగా తొలిదశ మోటారు చెడిపోయినందున రెండవ ఎ. ఎస్. ఎల్. వి - డి 2 విఫలమయ్యిందని ఇండోర్‌కు చెందిన శాస్త్రజ్ఞుడు డా॥ రామ్ శ్రీవాస్తవ పేర్కొన్నాడు.

శ్రీహరికోటపై ఆకర్షణ శక్తివల్ల చెదురుపడిన మందలాన్ని ఎ.ఎస్.ఎల్.వి. కాటుతుండగా వాహనం విడిచిపెట్టిన అస్థవ్యస్తమైన గమన మార్గం, దరిమిలా అది విడిచిపెట్టిన పొగలోని కుదుపులు, అతిగతి మార్చిడి దశలో తొలిదశ మోటారు కల్చరంగా చెడిపోయి ఉండాలనే విషయాన్ని సూచించిందని ఇండోర్‌లోని హోల్కార్ కైన్సు కళాశాలలో భౌతికశాస్త్ర శాఖలో ప్రొఫెసర్ అయిన డా॥ రామ్‌శ్రీవాస్తవ వివరించారు. అంతకు ముందు ఎ.ఎస్.ఎల్.వి. కార్యక్రమం కూడా ఇదే కారణంతో విఫలమయ్యిందని ఆయన అన్నారు.

ఆకస్మిక కంపనాలు లేదా తొలి మోటారు సర్క్యూట్‌లకు ఇచ్చిన అధిక రక్షణ అది పగిలిపోవడానికి హేతువు అయి ఉండవచ్చునని ఆయన యు. ఎన్. ఐ విలేకరికి వివరించారు. నీటివల్ల రాకెట్ వెళ్ళేదశలో సహకారం సక్రమ నిర్వహణపై ప్రభావం చూపాయన్నారు.

రాకెట్ ప్రేల్చిన తరువాత రెండవ దశస్ట్రాప్‌ఆన్ విడిపోవడానికి ముందు నాలుగు సెకండ్లవరకు తొలిదశ మోటారుపనిచేసి ఉండవలసిందన్నాడు. రెండవదశ మోటారు వాహనం దార్లిని తీసుకున్న తరువాతజీరో స్టేజ్ స్ట్రాప్‌ఆన్స్ పనిచేస్తూన్నట్లయితే కంపనలవల్ల అది కుదుపులు కలిగించి ఉండవచ్చునని ఆయన అన్నారు.

శ్రీహరికోటపై సముదాయం ఆకర్షణ క్షేత్రంలో ఏర్పడిన నియమరహిత భావ ప్రకంపనలు కూడా ఉపగ్రహ కక్ష్య మార్పునకు కారణం అయ్యిందని, ఫలితంగా బంగాళాఖాతంలో అది పడిపోయిందని డా॥ శ్రీవాస్తవ అన్నారు.

ఉపగ్రహ ప్రయోగ వాహనం తొలి దశపై వాతావరణశక్తులేకాక ఆకర్షణ సంబంధమైన అంగాలు కూడా పని చేయన్నారి రాత్రియాంగా నువరిచినమైనదే నని ఆయన చెప్పారు.

అమావాస్యరోజున, సూర్య,చంద్రులు దిగాలు భూమి ఒడగుడున్నప్పుడు ఏ విధమైన ఉపగ్రహాన్ని ప్రయోగించడానికి రోదసీ శాస్త్రవేత్త ఎవరూ సాహసించరని చెబుతూ రాకెట్ ప్రయోగ కాలాన్ని కూడా డా॥ శ్రీవాస్తవ ప్రశ్నించాడు. భూమి ఒడగుడున్న ఆ సమయంలో శీఘ్ర అటుపోట్లు సంభవిస్తాయని ఆయన అన్నారు.

ఒక నూతి అడుగు నుంచి ఒక రాయి విసిరినట్లుగా శ్రీహరికోట నుంచి ఉపగ్రహ ప్రయోగాన్ని అయన అభివర్ణిస్తూ భారత భూభాగంలోని అతి పెద్ద గంటు వంటి భాగమయిన 130 మీటర్లలోతయిన ప్లేటు మాదిరిగా ఉన్న ప్రాంతం దక్షిణ భారతంలో ఉన్నదని భారత్ బంధం యొక్క భండవలన నిర్ధారణ జరుపు చేస్తున్నదని డా॥ శ్రీవాస్తవ వివరించాడు.

1987 మార్చి 24న తొలి ఎ. ఎస్. ఎల్.వి విఫలమయిన వెంటనే ఉపగ్రహ ప్రయోగ స్థలాన్ని పికోర్‌ట్‌పుంకు తరలించాలని తాను సూచించిన విషయాన్ని ఆయన గుర్తుచేశాడు.

తొలి ఎ.ఎస్.ఎల్.వి పైపల్యంపై డా॥ శ్రీవాస్తవ వ్యాఖ్యలు వార్తావ్యతిరేకలలో ప్రచురించబడ్డాయి.

1987 ఏప్రిల్‌1న పార్లమెంటులో ప్రస్తావనకు వచ్చింది. అయితే ఉపగ్రహం ప్రయోగానికి శ్రీహరికోట తగిన స్థలమని శాస్త్ర సాంకేతికశాఖ సహాయ మంత్రి శ్రీ కె.ఆర్. నారాయణన్ అప్పుడు చెప్పారు.

యువతీ యువకుల అనుమానాస్పద మృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జూలై 17 : ఇక్కడ కృష్ణానదిలో భవానీపురంబండ్ వద్ద బోటెపాటి జ్యోతి, మక్కపాటి అమరకుమార్ అనే యువతీయువకుల మృతదేహాలు శనివారం బయటపడ్డాయి.

ఈ ఇద్దరు మరో యువతి 14సాయంత్రం బోటు షికారుకు వెళ్ళారని, ముందుగా ఆ యువతి వచ్చేసిందని తెలిసింది.

బూరిశం శాఖారి బోటు ఆ యువతిని దింపివేసి, తిరిగి బ్రిడ్జ్‌కు వెళ్ళాక ఎంతసేపటికీ ఆ యువతీ యువకులు రాకపోవడంతో తన అపీసుకు పోలు అ బోటు వ్యక్తి ఫిర్యాదుచేసాడట. వారు పోలీసులకు ఫిర్యాదు చేసారు.

తరువాత అర్థరాత్రి శవాలు తేలుతున్న సమాచారం తెలిసి పోలీసులువెళ్ళి వాటిని వెలికితీసి పరీక్షార్థంపంపించారు: శవాలు పాడయిన స్థితిలో ఉన్నాయి.

నీటిలోనికి దిగి మునిగిపోయారా, లేక వారి దాపునెనుక వేరే కారణాలు ఉన్నాయా అన్నది పోలీసుల దర్యాప్తులో తేలవలసివుంది.

దేవినేని గాంధి స్థాపించిన యూనైటెడ్ స్టూడెంట్స్ అర్గనైజేషన్ తరపున అనుమానమార్‌పనిచేస్తూంటారు. 1వ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హెచ్.ఎం.ఎ అధ్యక్షురాలు సుశీలారావు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 17 :

హైదరాబాదు మేనేజిమెంట్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా డాక్టర్ సుశీలారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒక మహిళను ఈ విధంగా ఎన్నుకోవడం మేనేజిమెంట్ అసోసియేషన్లకు దేశంలో ఇదే మొదటిసారి.

డాక్టర్ సుశీలారావు యాజమాన్య నిర్వహణలో ప్రముఖ సలహాదారు మాత్రమేగాక యాజమాన్య అంశాలపై వందిరచనలు కూడా చేశారు. అమెరికాలోని ఇండియానా విశ్వవిద్యాలయంలో బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో డాక్టరేట్‌ను సంపాదించిన ఆమె ఇండియను ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజిమెంట్‌లో ఎం.బి.ఎ. డిగ్రీ కూడా పొందారు.

బోస్టన్ విశ్వవిద్యాలయం పాకల్టీలోను, అడ్మినిస్ట్రేటివ్ సైన్స్ కళాశాలలోనూ, ఎం.ఐ.టి స్లోన్ మేనేజిమెంట్ స్కూల్‌లోనూ, అమె పని చేశారు. సంఘం ఉపాధ్యక్షులుగా జె.నరసింహారావు, అసోసియేట్స్‌గా, కార్యదర్శిగా డాక్టర్ బి.ప్రేమచంద్రగౌడ్(బిపిఎల్) సంయుక్త కార్యదర్శిగా శ్రీ గోపీచంద్ (గోదావరి డిస్టిలరీస్)ను ఎన్నుకున్నారు.

పల్నాడు పహిల్వాన్ ఆత్మహత్య ?

బ్రూనెల్స్, జూలై 17 :

"బెల్జియం హెర్క్యులస్" గా పేరుపొందిన జాన్ మెసిన్ ఈ నెల 115 అత్మహత్య చేసుకున్నట్లు ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలిసింది. 48 ఏళ్ళ మెసిన్ "ప్రపంచం మొత్తం మీద బలవత్తరమయిన పహిల్వాన్"గా 1988గిన్నిస్‌బుక్‌లో ఎక్కాడు. 1977లో ప్రాన్స్‌లో జరిగిన ఒక పోటీలో 233 కిలోల బరువును తన పళ్ళతో మైతెత్తి ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. 1987లో 126.3 టన్నుల బరువున్న ఒక రైలును తన పళ్ళ సహాయంగా లాగి అపాడు. అదేవిధంగా ఒక హెలికాప్టర్ గాలిలోకి ఎగిరే సమయంలో తన పళ్ళకు, ఒక ట్రాక్టర్ ట్రాలీకి మధ్య ఒక తాడు బిగించి ఆ హెలికాప్టర్‌ను ఆపాడు. ఇలా ఎన్నో అద్భుతాలు చేసిన మెసిన్ మరణించాడు.

లంచం పట్టిన ఇ. ఓ. అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 17 :

ఖమ్మం జిల్లా నర్సుపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి నుంచి 700 రూపాయలు లంచం తీసుకున్న సయీద్ అంజాద్ అలీ అనే గ్రామ పంచాయతీ ఎక్జిక్యూటివ్ అధికారిని అవినీతి నిరోధక శాఖ అధికారులు వలపన్ని పట్టుకున్నారు.

ట్రాక్టర్ల ద్వారా గ్రామంలో నీటి సరఫరా చేయడానికి చెల్లించవలసిన బిల్లులను చెల్లించడానికి ఈ అధికారి లంచం తీసుకున్నాడని ఎ. సి. బి ఒక ప్రకటనలో తెలిపింది. అతనివద్దనుంచి ఆ సొమ్మును స్వాధీనం చేసుకుని అరెస్టుచేసి, వ్యక్తిగత పూచీపై విడుదల చేసినట్లు ఎ.సి.బి డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

సభాపతి ఉస్మానియా అనుపత్రి సందర్శన

హైదరాబాద్, జూలై 17 :

శాసనసభ సభాపతి శ్రీజి. నారాయణరావు, రహదార్లమంత్రి శ్రీ జానారెడ్డి 10పడకల నగరంలోని ఉస్మానియా అస్పత్రి సందర్శించారు. నూపరింటెండెంటు శ్రీరసంజయ స్వాగతమిచ్చారు.

కులీనుకుతుబ్‌షా కడుగ్నాస్టిక్ సెంటర్ నిర్మాణ స్థలం వారు చూశారు. ఇది అంతస్థుల భవనం. మొదటి 4 అంతస్థులకు రు. 294 లక్షలు ఖర్చవుతుందని అంచనా.

దీనివలన నాటికి క్రింది అంతస్థు నిర్మాణమవుతుంది. పామ్రగి కొమ్ము గోలుకు టెండరు ఖరారయింది. ఎండోస్కోపి, నెఫ్రాలజీ, కార్డియాక్, గ్యాస్ట్రో ఎంటరాలజీయూనిట్లను సభాపతి సందర్శించారు. అవసరమైన పనులను అధికారులు వారికి వివరించారు.

విజన సమీక్ష సంఘం సమావేశానికి పలువురు డాక్టర్లు హాజరయ్యారు. అనుపత్రికి అవసరాలు గురించి చర్చించారు. ఇందుకు ప్రత్యేక కేటాయింపులు జరగాలని పలువురు సూచించారు. అనుపత్రి నిర్వహణ మెరుగు పరచడానికి వీలయిన అన్ని ప్రయత్నాలు జరుగగలవని శ్రీ నారాయణరావు హామీ నిచ్చారు. లాభనష్టాలతో నిమిత్తం లేని విధంగా ఒక పాలక మండలి వుండాలని అభిప్రాయపడ్డారు.

ఆరోగ్యశాఖ కార్యదర్శి శ్రీ కుమార స్వామిరెడ్డి శీఘ్రీకరణ సాధనాలఅవసరతను ప్రస్తావించారు. అనుపత్రికి నీటి, విద్యుచ్ఛక్తి నిరంతరం సరఫరా అవుతూ వుండేందుకు ప్రభుత్వంచర్యలు తీసుకుంటున్నదని చెప్పారు.

డైరెక్టరు శ్రీ వి.వి. కృష్ణారావు భూగర్భంలో 8 లక్షల లీటర్ల నీరు నిల్వచేసే పదుపాయం కల్పించాలని ఓవర్‌హెడ్ టాంకులో 2 లక్షలలీటర్ల నీరు ఎప్పుడూ వుండాలని సూచించారు.

తరగతుల బహిష్కరణ

అదోని, జూలై 17 :

రాష్ట్రీ భారత విద్యార్థి సమాఖ్య పిలుపునందుకొని ఈ నెల 7వతేదీ స్కూలు విద్యార్థులు తమ సమస్యలను పరిష్కరించుకోడానికి తరగతులను బహిష్కరించారు. హార్వి కౌశాలం తుంగభద్ర, మంత్రాలయం హైస్కూళ్ళ విద్యార్థులు తరగతులకు గైడుహాజరై ఊరేగింపుగా వెళ్ళి అయా యం.ఆర్.వోలకు,యం.డి.వోలకు వినతి పత్రాలు సమర్పించారు.

రాష్ట్రంలోని 20 వేల ఖాళీగా టీచర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, పాఠ్య గ్రంథాలను వెంటనే సప్లయి చేయాలని, స్కూళ్ళలో వర్కి టర్ కల్పించాలని, లేబరేటరీ సౌకర్యం పెంచాలని, మంత్రాలయం స్కూలో అదనపు గదులు నిర్మించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనకు దిగవలసివస్తుందని యస్. యస్. ఐ. నాయకులు శ్రీ యు. నరసప్ప ప్రకటనను హెచ్చరించారు. కోసిగి యస్. యస్. ఐ. శాఖ కార్యకర్తలు శ్రీ యు. నరసప్ప, శ్రీ కె. బాబూరావు, శ్రీ నరసింహులు ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు. (కం)

ఏజెంట్లు కావలెను

1989 క్యాలెండర్లు, కీచెయిన్లు, స్టిక్కర్లకు ఆర్డర్లు సేకరించు ఏజెంట్లు కావలెను. హెచ్చు కమీషన్. బోనస్.

SURESH GALENDERS
P.B.No.230,Sivakasi-626123

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

మలక్‌పేట స్టేషన్‌వద్దనున్న సైకిల్/స్కూటర్ స్టాండును వప్పగించిన తేదీనుండి రెండేండ్ల కాలం నిర్వహించుటకుగాను సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు ఫారమును రూ. 2.00లను చెల్లించి ఈ టెండరు నోటీసు ప్రచురించిన తేదీనుండి 26.7.88 వరకు అన్ని పనిరోజుల యందును 9.30గం. మరియు మ. 3గం.ల మధ్య స్వయంగా ఈ కార్యాలయం నుండి పొందవచ్చును. పోస్టుద్వారా టెండరుఫారాలు పొందగోరేవారు రూ. 10/- అదనంగా చెల్లించవలెను. టెండరు దాఖలు దరావత్తుసొమ్ము క్రింద లాలిసారిగా రూ. 1000/-లను డివిజనల్ క్యాషియర్ (సే) దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారికి చెల్లించవలెను.

సైకి

రైళ్ళ రాకపోకలు

హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ స్టేషన్లలో రైళ్ళ రాక పోకల వేళల వివరాలు

సికిందరాబాద్ (బ్రాడ్‌గేజ్)

నెం.	రైలు వివరం	పోక	రాక
123/124	సికిందరాబాద్-న్యూఢిల్లీ ఎ.పి. ఎక్స్‌ప్రెస్	ఉ. 6.30	సా. 3.50
6/5	సికిందరాబాద్-తిరుపతి కృష్ణా ఎక్స్‌ప్రెస్	ఉ. 6.00	రా. 9.15
20/19	సికిందరాబాద్-భువనేశ్వర్ కోణార్క్ ఎక్స్‌ప్రెస్	మ. 12.40	సా. 3.10
2/1	సికిందరాబాద్-గుంటూరు గోల్కొండ ఎక్స్‌ప్రెస్	మ. 2.15	మ. 1.30
54/53	హైదరాబాద్-మద్రాస్ ఎక్స్‌ప్రెస్	మ. 3.45	ఉ. 7.10
102/101	సికిందరాబాద్-బొంబాయి మినార్ ఎక్స్‌ప్రెస్	మ. 3.35	మ. 12.15
325/326	వరంగల్‌ఫాస్ట్‌పాసెంజర్	సా. 6.00	ఉ. 9.05
60/59	హైదరాబాద్-మద్రాస్ చార్మినార్ ఎక్స్‌ప్రెస్	రా. 7.00	ఉ. 9.40
8/7	హైదరాబాద్-విశాఖపట్నం గోదావరి ఎక్స్‌ప్రెస్	రా. 7.30	ఉ. 6.20
48/47	సికింద్రాబాద్-కాకినాడ గౌతమి ఎక్స్‌ప్రెస్	రా. 9.30	ఉ. 7.35
56/55	సికింద్రాబాద్-నరసాపూర్ ఎక్స్‌ప్రెస్	రా. 8.50	ఉ. 5.25
21/22	హైదరాబాద్-నిజాముద్దీన్ దక్షిణ్ ఎక్స్‌ప్రెస్	రా. 8.30	ఉ. 6.00
347/348	సికింద్రాబాద్-పర్లి వైద్యనాథ్ పాసెంజర్	ఉ. 8.30	రా. 8.55
363/364	హైదరాబాద్-కాజీపేట పాసెంజర్	ఉ. 9.30	రా. 10.00
361/362	సికింద్రాబాద్-లింగంపల్లి షటిల్ (వయోర్డ్‌లైన్)	ఉ. 6.25	సా. 5.10
351/352	సికింద్రాబాద్-నల్లగొండ మిక్స్‌డ్ పాసెంజర్	సా. 5.00	ఉ. 10.05
33/34	సికింద్రాబాద్-నిర్మల్ నాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్	సా. 4.30	ఉ. 11.05
127	బెంగుళూరు-న్యూఢిల్లీ వైట్‌ఫీల్డ్ కర్నాటక ఎక్స్‌ప్రెస్ (మంగళ)	(గురువారాలు) ఉ. 1.50	ఉ. 1.35
	న్యూఢిల్లీ-బెంగుళూరు-వైట్‌ఫీల్డ్ కర్నాటకఎక్స్‌ప్రెస్(శుక్ర,ఆది)		
46/45	హైదరాబాద్-హౌరా ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్	ఉ. 7.30	సా. 5.00
932/931	హైదరాబాద్-అహ్మదాబాద్ వీక్లీ ఎక్స్‌ప్రెస్	సా. 5.30 (ప్రతి మంగళ వారం)	ఉ. 9.15 (ప్రతిశుక్ర వారం)
930/929	హైదరాబాద్-కొచ్చిన్ వీక్లీ ఎక్స్‌ప్రెస్	సా. 5.30 (ప్రతి శుక్రి)	సా. 6.20 (ప్రతి సోమ)

సికిందరాబాద్ (మీటర్‌గేజ్)

97/98	సికింద్రాబాద్-తిరుపతి వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	సా. 3.30	ఉ. 9.50
551/552	కాచిగూడ-మన్మాడ్ అజంతా ఎక్స్‌ప్రెస్	సా. 6.25	ఉ. 10.35
70-69	కాచిగూడ-అజ్మీర్‌ఎక్స్‌ప్రెస్	సా. 7.40	ఉ. 8.10
107/108	సికింద్రాబాద్-కర్నూల్ టౌన్ తుంగభద్ర ఎక్స్‌ప్రెస్	ఉ. 7.35	రా. 8.20
105/106	సికింద్రాబాద్-గుంతకల్ ఎక్స్‌ప్రెస్	రా. 8.30	ఉ. 6.15
561/562	సికింద్రాబాద్-మన్మాడ్ పాసెంజర్	ఉ. 5.50	రా. 10.40
573/574	సికింద్రాబాద్-నిజామాబాద్ పాసెంజర్	మ. 12.40	ఉ. 9.45
582/581	కాచిగూడ-అజ్మీర్‌ఫాస్టు పాసెంజర్	సా. 4.35	మ. 1.10
563/564	కాచిగూడ-మన్మాడ్-ఫాస్టు పాసెంజర్	రా. 10.05	ఉ. 5.35

హైదరాబాద్

54/53	హైదరాబాద్-మద్రాస్ ఎక్స్‌ప్రెస్	సా. 3.15	ఉ. 8.00
325/326	వరంగల్‌ఫాస్ట్‌పాసెంజర్	సా. 5.30	ఉ. 9.45
29/30	హైదరాబాద్-తిరుపతి రాయలసీమ ఎక్స్‌ప్రెస్	సా. 6.00	ఉ. 7.40
60/59	హైదరాబాద్-మద్రాస్ చార్మినార్ ఎక్స్‌ప్రెస్	సా. 6.30	ఉ. 10.20
8/7	హైదరాబాద్-విశాఖపట్నం గోదావరి ఎక్స్‌ప్రెస్	రా. 7.00	ఉ. 7.25
56/55	హైదరాబాద్-నరసాపూర్ ఎక్స్‌ప్రెస్	రా. 8.20	ఉ. 6.15
21/22	హైదరాబాద్-నిజాముద్దీన్ దక్షిణ్ ఎక్స్‌ప్రెస్	సా. 8.00	ఉ. 6.50
32/31	హైదరాబాద్-బొంబాయి ఎక్స్‌ప్రెస్	రా. 7.40	ఉ. 6.30
363/364	హైదరాబాద్-కాజీపేట పాసెంజర్	ఉ. 8.20	రా. 11.30
334/333	హైదరాబాద్-రాయచూరు పాసెంజర్	మ. 8.05	ఉ. 10.30
328/327	హైదరాబాద్-హూనెపాసెంజర్	మ. 2.45	రా. 10.45
349/350	హైదరాబాద్-పర్లి వైద్యనాథ్ పాసెంజర్	రా. 9.30	ఉ. 11.00
85/86	హైదరాబాద్-బెంగుళూరు సిటి ఎక్స్‌ప్రెస్	సా. 5.15	ఉ. 9.30
46/45	హైదరాబాద్-హౌరా ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్	ఉ. 7.00	సా. 5.55
930/929	హైదరాబాద్-కొచ్చిన్ వీక్లీ ఎక్స్‌ప్రెస్	సా. 5.00 (శుక్రవారం)	రా. 7.25 (సోమవారం)
932/931	హైదరాబాద్-అహ్మదాబాద్ వీక్లీ ఎక్స్‌ప్రెస్	సా. 5.00 (మంగళవారం)	ఉ. 10.00 (శుక్రవారం)

కాచిగూడ

97/98	సికింద్రాబాద్-తిరుపతి వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	సా. 3.55	ఉ. 9.30
551-552	కాచిగూడ-మన్మాడ్ అజంతా ఎక్స్‌ప్రెస్	సా. 5.45	ఉ. 11.15
70/69	కాచిగూడ-అజ్మీర్‌ఎక్స్‌ప్రెస్	సా. 7.00	ఉ. 8.50
107/108	సికిందరాబాద్-కర్నూలుటౌన్ తుంగభద్ర ఎక్స్‌ప్రెస్	ఉ. 7.50	రా. 7.55
105/106	సికిందరాబాద్-గుంతకల్ ఎక్స్‌ప్రెస్	రా. 8.55	ఉ. 5.35
553/554	కాచిగూడ-ప్రోణావలం పాసెంజర్	ఉ. 6.10	రా. 9.50
571/572	కాచిగూడ-మహబూబ్‌నగర్ పాసెంజర్	ఉ. 9.15	సా. 5.40
555/556	కాచిగూడ-కర్నూల్ టౌన్ పాసెంజర్	సా. 6.00	రా. 12.30
582/581	కాచిగూడ-అజ్మీర్ ఫాస్ట్ పాసెంజర్	సా. 3.50	మ. 1.55
563/564	కాచిగూడ-మన్మాడ్ ఫాస్ట్ పాసెంజర్	రా. 9.25	ఉ. 6.20



ఉదజని వాయువుతో నడిచే టి. యు-155 విమానం

ఉదజని వాయువు-వాయు ఇంధనంతో నడిచే టి.యు-155 విమానాన్ని మొట్టమొదటిసారిగా ఇటీవల రష్యా రూపొందించింది. ఉదజని వాయువు విశ్వమంతటా అపారంగా లభ్యమవుతుంది. ఈ వాయువును భూమండలం మీద ఏ ప్రాంతం నుండైనా గ్రహించి, ద్రవరూపంలోకి మార్చవచ్చు. అందుకు నీరు, విద్యుత్తు ఉంటేచాలు.

ఉదజనివాయువు తగులబడితే పరిసరాలను ఏ మాత్రం కలుషితం చేయని నీటిఆవిరి ఓజోన్ ఉత్పత్తి అవుతుంది.

ద్రవరూపంలో వున్న సహజవాయువుల ద్వారా కూడా ఈ టి.యు-155 విమానాలను నడపవచ్చు. విమానాలు నడపటానికి ఉపయోగించే పెట్రోలు కన్నా యిది మూడింట ఒక వంతు అధికశక్తి గలది.

ఈ విమానం చివరి భాగంలో ఉదజని ఇంధనాన్ని నిల్వచేసేందుకు ఒక ధర్మస్ టాంక్ వుంది. ఈ టాంక్‌లో 253సెంటీగ్రేడ్ డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉదజనిని నిల్వచేస్తారు.

ఈ విమానాల తయారీని వాణిజ్య సరళిలో అభివృద్ధి చేయవలసివుంది. టి.యు-155 విమానాలకు ఇంధనాన్ని నింపేందుకు, సర్వీసింగ్‌కు తగిన ఏర్పాట్లు చేశారు.

ఉదజని వాయువు ద్వారా, ఇతర వాయువుల ద్వారా నడిచే విమానాలను రూపొందించేందుకు పెక్కు దేశాలు కృషిచేస్తున్నాయి. ఈ టి.యు - 155 విమానాల ప్రయోగాత్మక పరీక్షలు పూర్తయిన తర్వాత అటువంటి ప్రయాణీకుల విమానాల రూపకల్పనను రష్యా ప్రారంభించింది.

ఆయుధాల కార్ఖానాగా మారుతున్న పాకిస్తాన్

న్యూఢిల్లీ, జులై 17 :

గత్యంతర్ధి పంచవర్షాలుగా అమెరికా నుండి అందుతున్న విస్తృత ఆర్థిక సహకారానికి రోడుగా పాకిస్తాన్ విపరీతంగా ఆయుధాలను ఉత్పత్తి చేసి ఎగుమతి చేస్తోంది.

గత 15ఏళ్ళుగా పాకిస్తాన్ ఆయుధ కర్మాగారాలు తమ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకొని యిప్పుడు ప్రపంచంలోని అగ్రశ్రేణి ఆయుధ ఉత్పత్తి దేశాల సరసన నిలిచాయి. అరేడు విస్తృతంగా పాకిస్తాన్ 30కి పైగా దేశాలకు ఆయుధాలను ఎగుమతి చేసి ఏడాదికి 30 నుండి 40మిలియన్ల డాలర్ల ఆదాయం సంపాదిస్తున్నాయి.

ఎం.పి.5ఎ మరుపాకులు, అత్యాధునికమైన జి - 3 తుపాకులు, ఎం - 3 మరుపాకులు, టాంకు విధ్వంసక సామగ్రి, తక్కువస్థాయి బాంబులు, లేజర్, పోరిత విమానాలు, విమాన విధ్వంసక సామగ్రి యీ కర్మాగారాలు తయారు చేస్తున్నాయి.

ప్రస్తుతం 5.56 ఎం. పి. తుపాకులను తయారు చేయటానికి పాక్ సిద్ధంగా వుంది. చిన్న మధ్య భారీ రాకెట్లు తయారుచేసే సంస్థను కూడా స్థాపించాడు.

ఈ విషయాలన్నీ పాక్‌ఆయుధ కర్మాగారాల చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎం. ఎ. అబిది అనియా రక్షణ పత్రికలో వ్రాసిన వ్యాసంలో వెల్లడించాడు.

దేశావసరాలను తీర్చటంలో పాటు గిరాకీ వున్న ఆయుధాలను ఉత్పత్తి చేసి యీ కర్మాగారాలు వాణిజ్య పరంగా విజయం సాధిస్తున్నాయని ఆయన అన్నారు. మొత్తం యీ కర్మాగారాలకు వాణిజ్య స్థాయి కల్పించటానికి పాక్ ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదించింది. కొంత పాక్ సైనికదళాల అవసరాలను తీర్చటానికే యీ కర్మాగారాలను స్థాపించాడు.

వీటిని వాణిజ్య స్థాయికి చేర్చినా పాక్‌దళాలకు అవసరమైన చిన్న ఆయుధాలు, మందుగుండుసామగ్రి తయారీకే ప్రాధాన్యం ఇస్తాడు. ఈ ప్రాధాన్యం వల్లనే 1980 దశకంలో వీటిని విపరీతంగా విస్తరించాడు.

ఈ ఆయుధాల తయారీలో కంప్యూటర్ వినియోగాన్ని యిప్పటికే ప్రవేశపెట్టాడు. ఇక రూపకల్పనలో కూడా కంప్యూటర్ వినియోగానికి ప్రయత్నాలు సాగుతున్నాయి. కొన్ని ఆయుధాల తయారీలో ఖరీదు యిప్పటికే అనుకున్నదంతా అయింది. మొత్తం కర్మాగారాలను కంప్యూటరీకరించటానికి యిప్పుడు ప్రయత్నాలు చేస్తున్నాడు.

ఈ కర్మాగారాలకు వాణిజ్య స్థాయి కల్పిస్తే దేశావసరాలకు పోను మిగిలిన వాటిని ఎగుమతి చేస్తాడు.

ఆయుధ రంగంలో స్వావలంబనకు పాకిస్తాన్ చేస్తున్న కృషికి కర్మాగారాల తయారీ కేంద్ర స్థాపనలో చైనా తో ద్వాటు సహకరిస్తోంది. దీనిలో ఎఫ్. 6 యుద్ధ విమానాల పునర్నిర్మాణం చైనా సహకారానికి పరాకాష్ఠ.

తక్షశిలవద్ద నెలకొల్పిన హెవీ అత్యాధునికమయిన దేశాన్ని ఒకకర్మాగారాన్ని స్థితరదేశంలో చైనా నెలకొల్పిన తొలి కర్మాగారం యిదే. చైనా సరఫరా చేసిన హరికరాలకు ఖుర్కుడ విడిభాగాలు ఉత్పత్తి చేస్తాడు.

1985లో 'ఖా' సమీపంలోని కర్మాగారంలో చైనా సహకారంతో విమాన విధ్వంసకసామగ్రిని తయారు చేస్తున్నాడు.

రక్షణ రంగంలో సాంకేతిక విజ్ఞానాన్ని పాకిస్తాన్‌కు అందించిన దేశం చైనా ఒక్కటే.

అంతే కాకుండా చైనా అందించిన ఎఫ్-7 యుద్ధ విమానం సామర్థ్యాన్ని పెంచటాని అమెరికాకు చెందిన గ్రూమన్ కార్పొరేషన్ పాక్‌కు సహకరిస్తుంది. దీనిలో చైనా ఇంజన్‌కు బదులు శక్తి వంతమైన అమెరికా ఇంజన్ జి.ఇ. 404ను అమరుస్తాడు. పాకిస్తాన్ రక్షణప్రాజెక్టు అమెరికాలో, చైనాలు కలిసి పని చేయటం కూడా యిదే తొలిసారి.

1947లో పాక్‌కు యీ రంగంలో సహకరించటానికి బ్రిటన్ ముందుకు వచ్చింది, పరపమైన ధరలకు వాడు అన్నిరకాల ఉత్పత్తి విధానాలు సూ అందించాడు. అవన్నీ ద్వితీయ ప్రపంచ సంగ్రామానికి ముందు తయారైనవైనా పాక్‌కుదాగా ఉపయోగించాయి. అయితే అవి కాలానుగుణమైన అవసరాలను తీర్చలేక పోయాయి.

పూరి శంకరులపై చర్యకు డిమాండ్

హైదరాబాదు జులై 17 :

హరిజనులకు ఆలయ ప్రాంగణంలో ప్రవేశం లేదంటూ పత్రికా ప్రకటన చేసిన పూరి శంకరాచార్యులను నాసా చట్టం క్రింద అరెస్టు చేయాలని షెడ్యూల్డు కులాల సమాజ్ నాయకుడు ఎం. దయానాద్ యువజనకాంగ్రెస్(ఐ) నాయకుడు శ్రీ ఎ. ప్రతాపరావు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు.

ఒక వేళ ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోనట్లయితే అన్ని మతాల వారిలో చర్చించి దేశ వ్యాప్తంగా ఆందోళన చేయడానికి పూనుకుంటామని వాడు హెచ్చరించాడు.

రంగా తరలింపుకు ప్రతిఘటిస్తాం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జులై 17 జయంతిరైల్లో ఉన్న కాసనసభ్యుడు వంగవీటి మోహన రంగారావును ఇక్కడ నుండి వేరే జైలుకు తరలించడానికి ప్రయత్నాలు జరిగితే ప్రతిఘటిస్తామని, సి.సి.సి. కార్యదర్శి, ఎంపరు మున్సిపల్ వైస్‌ఛైర్మన్ శ్రీ పేర్ని కృష్ణమూర్తి, మంత్రి అధ్యక్షుడు, జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అంబటి, టిటి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కావేటి లక్ష్మీనరసింహమూర్తి, న్యాయవాది శ్రీ కర్నాటి రామమోహనరావు, శ్రీ మహదేవు రామారావు, శ్రీ పుచ్చపుడు కార్పొరేటర్లు హెచ్చరించారు.

ఈ ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ, ఆదివారం నుంచి అన్ని ప్రాంతాల్లోరిలే నిరాహార దీక్షలు జరుగుతాయని వాడు చెప్పాడు.

ఇంకా అవసరం అయితే మంత్రులను, కాసనసభ్యులను మోహరావేస్తామని ఆందోళన వంన రంగే పరిణామాలకు ముఖ్యమంత్రి బాధ్యత వహించాల్సి వస్తుందని వాడు హెచ్చరించాడు.

కాపునాడు సంస్థంగా పలువురు కాపులు దస్తగ్రహించిన కాపులు జైలైన రంగా ఇక్కడ జైలులో వుంటే అనేక ఇబ్బందులు ఎదురవుతాయని రంగాను చూసేందుకు జైలులు వచ్చేవారి సంఖ్య అధికంగా వుంటున్నదని, అందువల్ల వరంగల్లు సెంట్రల్ జైలుకు తరలించేందుకు అనుమతించాలని సి. పి. సి.పి.ఆ:వాడు చిలకలూరిపేట పోలీస్ స్టేషన్‌కు 8న దరఖాస్తు చేసారని అయితే ఆ పిటిషన్ తిరస్కరించబడిందని వాడు చెప్పాడు.

తరువాత 13న శ్రీమతి రత్నకుమారి తన భర్త రంగాను తరలించే ప్రయత్నాలను ఆపాలని, తరలిస్తే ఆయన ప్రాణానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉన్నదని గుంటూరు చీఫ్ జ్యూడిషియల్ మేజిస్ట్రేటుకు, హైకోర్టు రిజిస్ట్రార్‌కు, జైళ్ల ఐ. జి. కి టెలిగ్రామ్‌లు పంపించారని, అంగా కూడా అదేమేరకు దరఖాస్తు చేసుకొన్నారని వాడు చెప్పాడు.

ఇప్పుడు కొత్తగా జైలుమారెంటెంటెంట్‌చేసే రంగాను ఏదోఒకసెంట్రల్ జైలుకు తరలించేందుకు పిటిషన్‌దాఖలు చేయించారని ముఖ్యమంత్రి, ఆదేశం మైనే ఇరంతా జరుగుతున్నదని వాడు అన్నాడు.

తనకు విజయవాడలోనే రక్షణ వుంటుందని రంగా, తన భర్తకు ఇక్కడనే రక్షణ వుంటుందని రంగా పలీషణి కోరుతూండగా తరలించాలని చూడటంలో పెద్ద కుట్ర వున్నదని వాడు ఆందోళన వ్యక్తంచేశాడు.

విచారణలోవున్న నిందితుని తరలింపుకు ఇక్కడి జైలు సూపరింటెండెంట్ దరఖాస్తు చేయడం ఇదే ప్రథమమని వాడు అన్నాడు.

తమను రెచ్చగొట్టి ఆందోళనకు దారితీసే పరిస్థితి కల్పించవద్దని వాడు ముఖ్యమంత్రిని కోరాడు.

అమెరికా అధ్యక్షులు ఎవరు కావాలి ? ప్రధాని జవాబు

న్యూఢిల్లీ, జులై 17 : అమెరికా నూతన అధ్యక్షునిగా మీరు డైకేర్ తుకాకిస్ రావాలనుకొంటున్నారా లేక, బుష్ రావాలనుకొంటున్నారా అని ప్రధాని శ్రీ రాజీవ్‌ను అడగ్గా అమెరికా ప్రజలే తమ అభ్యర్థిని ఎంచుకొంటారు. వాడు వ్యక్తిగతంగా ఏ అభ్యర్థిపై నేనేదో చెప్పటం ఉచితం కాదనుకొంటాను అని, ఇద్దరు అధ్యక్ష సంసాదులకు భారత ప్రధాని జవాబు చెప్పారు.

మాదకద్రవ్యాల దుష్ఫలితాలు ప్రజలకు చెప్పాలి

హైదరాబాద్, జులై 17 :

మాదకద్రవ్యాల వాడకాన్ని అరికట్టటానికి ప్రస్తుత చట్టాలను సవరించటంతోపాటు వాటి దుష్ఫలితాలను గురించి ప్రజలకు వివరించే కృషికూడా జరగాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖల మంత్రి డాక్టర్ డి. వెంకటేశ్వరరావు అన్నాడు.

మాదకద్రవ్యాల అలవాటును మాన్పించటానికి సంబంధించిన దక్షిణ ప్రాంతీయ సదస్సును ఆయన ప్రారంభించాడు. ఒకప్పుడు ధనిక వర్గాలకే పరిమితమైన యీ దురలవాటు ఇప్పుడు మధ్యతరగతి, పేదప్రజలలో కూడా వ్యాపించటం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశాడు. ఈ అలవాటుకు లోనైన వారికి చికిత్స చేయటానికి సమగ్ర సౌకర్యాలు కలం అనుపత్రులు నెలకొల్పాలని ఆయన సూచించారు.

కేంద్ర వైద్య ఆరోగ్యశాఖల అదనపు కార్యదర్శి శ్రీమతి మీర్‌సాత్ మాట్లాడుతూ మాదక దవ్యాం దురలవాటును మానిపించే ఏడు కేంద్రాలను ఢిల్లీలోనూ, యితర చోట్ల ఏర్పాటు చేశామని, వచ్చే ఏడాది మరో 5 కేంద్రాలు, 50 సంపూ కేంద్రాలు నెలకొల్పుతామని చెప్పారు. ఏడు కేంద్రాలకు రు2.95 కోట్లు అర్థవుతుంది.

రంగదాస్ హత్య: జైపాల్ దిగ్భ్రాంతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 17 :

మాజీ ఎమ్మెల్యే శ్రీ రంగదాసు దాడుల హత్యపట్ల పార్లమెంటులో జనతా పార్టీ నాయకుడు శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని విచారాన్ని వ్యక్తం చేశాడు.

హింసావాద రాజకీయాలలో వెర్రి తలలు వేయడం శోచనీయమని శ్రీ జైపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో ఖండించాడు.

వెనుకబడిన తరగతుల నాయకులు రైతుల సమస్యల కోసం పోరాడిన శ్రీ రంగదాసు హత్య వల్ల రాష్ట్రం ఒక మంచి నాయకుడిని కోల్పోయిందని ఆయన అన్నారు.

ఆదిలాబాదు జిల్లాలో వాతావరణ సమీక్ష

ఆదిలాబాద్, జులై 17 :

ఆదిలాబాదు జిల్లాలో ప్రస్తుత వాతావరణ పరిస్థితులను సమీక్షించడానికి జిల్లా కలెక్టరు శ్రీ సి. వి. యస్. కె. శర్మ అధ్యక్షతన 4వ తేదీన సమావేశం జరిగింది. ప్రస్తుత ఖరీఫ్ కరణంలో 4.16 లక్షల హెక్టార్ల భూమిని సాగులోనికి తేవడానికి రైతులకు అవసరమైన సహాయక చర్యలన్నీ వ్యవసాయశాఖ అమలుచేస్తున్నదని జిల్లా కలెక్టరు తెలియజేశాడు.

ఇంతవరకు జిల్లాలో మామూలు వర్షపాతం 150 మిల్లీమీటర్ల బదులు 140 మి. మీ. మాత్రమేపడిందని, పత్తి, జొన్న, పెసలు మొదలైన ప్రధాన పంటల విషయంలో నాట్లువేసే కార్యక్రమం పూర్తి అయిందని కలెక్టరు తెలియజేశాడు.

సమీకృత గిరిజనాభివృద్ధి కార్యక్రమం ప్రాజెక్టు అధికారి శ్రీ పి. సుబ్రహ్మణ్యం ఇంతవరకు జిల్లాలో గిరిజన రైతులకు 113 టన్నుల మేలు రకం విత్తనాలను సరఫరాచేశారని, అవసరమైన ఎరువులను, క్రిమిసంహారక మందులను సబ్సిడీ ప్రాతిపదికపై సరఫరా చేయడానికి చర్యలు తీసుకుంటున్నారని వివరించాడు.

వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ కొమరయ్య 37,643 హెక్టార్లలో వరి నాటడానికి వీలుగా నారు పోసినట్లు పెంచారని, 6,355 హెక్టార్లలో మిరపమంట దేస్తారని తెలియజేశారు.

నిస్వార్థ ప్రజాసేవకులు వడ్డి రంగారావు

మచిలీపట్నం, జులై 17 : అవినీతి రాజకీయంలో నైతిక విలువలను పట్టం కడుతున్న రోజులు, నీతిని, నిజాయితీని, వివేకాన్ని, విజ్ఞతను, వీరతను, విద్వత్తును సామాజిక స్పృహ నేపథ్యంగా అందనాలు వేస్తున్న రోజులు. భారతమాత దాస్య శృంఖలాలను త్రెంచే మహా యజ్ఞంలో సమిధలు కావటానికి యువత ఉద్రేకపడుతున్న రోజులు. అరోజుల నాటి మనిషే నేటికీ మనిషిగా ఎదిగి నిలిచివున్న మన వడ్డి రంగారావు సత్తెకాలపు మనిషి.

శ్రీ వడ్డి రంగారావుగారు ఆరు దశాబ్దాల క్రితం రాజకీయవాదిగా రంగప్రవేశం చేశారు. రాజకీయ నాయకునిగా పరిణతి చెందారు. రాజకీయ నవనీతి, త్యాగి, అసాధ్యుడేకాదు. నుటగా నుటగా సమస్యలు, స్థితప్రజ్ఞులు, ఆయన మూర్తీభవించిన మానవతావాది. పేద ప్రజల పట్ల సమదానురాగాలు-ఆయనవంద ప్రాణాలు సేవే ఆయన జైవం. సర్వసమానతే ధ్యేయం. ప్రగతి లక్ష్యం. 75 ఏండ్ల వయస్సుగల పేద ప్రజా పూజ్యులయ్యారు. పేద వదవులను ఏనాడు ఆశించలేదు. అవే వెదుక్కుంటూ వచ్చి వీరిని వరించాయి.

ప్రజల మనిషి అయిన శ్రీ వడ్డి రంగారావు రాజకీయం బందరుకు, కృష్ణా జిల్లాకే కాదు, ఆంధ్రప్రదేశ్‌కే ఆదర్శప్రాయం. అతిశయోక్తులు, అసందర్భపు ప్రశంసలు నచ్చని పేద నిరాడంబరుడు. నిష్కపటంగా చెబుతాడు. నిష్కళంక రాజకీయవాది. ప్రజా సమస్యలను అక్షరింపచేసుకొని జాతిని పరిష్కరించడంలో ఆయనకు ఆయనే సాటి. చేయదగిరిగిదే చెప్పటం, చెప్పినదానిని చేసి చూపించడం ఆయన జైవం.

ఆంధ్రప్రదేశ్‌లో ఐదేళ్ల కుల భావన తలఎత్తడం శోచనీయం. ఈ విషయంలో శ్రీ వడ్డి రంగారావు ఒజ్జగానే వ్యవహరించడం ఆయన లోకజ్ఞతకు చిహ్నం.

సవరణాహనకు, స్పష్టతకు, సమాధానకు, పరస్పరప్రేమభావాలను ప్రోది చేయడమే శ్రీ వడ్డి రంగారావు జీవన గమ్యం. ఇది నేటియువతరానికి ఆదర్శప్రాయం.

-శ్రీ పులి శ్రీరంగారావు

తిరుచానూరులో కోటి కుంకుమ అర్చన

తిరుపతి, జులై 17 :

ఇవ్వటికి 5కి.మీ. దూరంవున్న పవిత్ర పుణ్యక్షేత్రంగా ప్రఖ్యాతి చెందిన తిరుచానూరునందు శ్రీ పద్మావతి అమ్మవారి దేవాలయంలోని ముఖమండపం నందు ఈనెల18నుంచి ఆగస్టు 7వరకు తిరుమల-తిరుపతి దేవస్థానంవారి ఆధ్వర్యంలో కోటి కుంకుమార్చన జరుగుతుంది.

తిరుమలలోని శ్రీ వేంకటేశ్వర స్వామిని, దర్శించిన యాత్రికులు పద్మావతి అమ్మవారిని దర్శించే వాండ్ల గమ్యస్థానంగా చేసుకొంటారు. అట్టి ఈ పద్మావతిదేవి అమ్మవారు గుడి సమీపంలో వున్నా పద్మ సరోవరంలోనే మానవ కళ్యాణార్థమై మహాలక్ష్మి శ్రీ పద్మావతిదేవిగా అవిర్భవించినట్లు పురాణం గాంచివున్నది. ఇట్టి ఈ క్షేత్రంలో టి.టి.డి.వారు ప్రత్యేకంగా ఈ మహత్తర కార్యం లోక కళ్యాణార్థమై, పద్మావతి అమ్మవారి ఆలయంలో కోటి కుంకుమార్చన కార్యక్రమాన్ని చేపట్టారు. జులై 18 నుంచి, ప్రతిరోజూ ఉదయం. 7 నుంచి 11 వరకూ, సాయంత్రం 4 నుంచి 7 గం॥ వరకూ ముప్రసిద్ధులైన బుత్విక్కులు లో మ్మి ది హోమగుండాలలో హోమం నిర్వహిస్తారని. కార్య నిర్వాహణాధికారి శ్రీ సి. హెచ్. వెంకట పతిరాజు తెలిపారు.

ఈసారి రక్తులు దిదు వేల రూపాయలు చెల్లించిన, 10 మంది వరకు కుటుంబ సభ్యులతో ఈ అర్ధ మండల కోటి కుంకుమార్చనలో అన్ని రోజులు పాల్గొన వచ్చని ఇ. ఓ. వారు పేర్కొన్నారు. వాండ్లకు (భక్తులకు) పట్టు చీర, కుంకుమ, పసుపు ప్రసాదంగా అందచేయునని ఆయన వివరించారు. మూడు వందలు చెల్లించిన దంపతులు, ఈ కోటి కుంకుమార్చనలో ఒక్కరోజే పాల్గొనవచ్చని, వారికి పట్టు చీర, కుంకుమ, పసుపు ప్రసాదంగా ఇచ్చేదమని కార్యనిర్వాహణాధికారి అన్నారు. పై భక్తులకు టి. టి. డి. అతిథి గృహంలోకాని, తిరుచానూరులోని అతిథి గృహంలోకాని, అద్దె చెల్లించు పద్ధతిపై వసతి ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. (వి)

కాలేజి యూనియన్ ఎన్నికలకు ఆటంకాలు

ఆదోని, జులై 17

1988-89 విద్యా సంవత్సరానికి గాను ఆదోని అర్బన్ సైన్సు కాలేజీలో యూనియన్ ఎన్నికలు నిర్వహించరాదని కాలేజి యాజమాన్యం నిర్ణయించినట్లు కాలేజి కార్యదర్శి శ్రీ తూంగెడ్డి శంకరప్ప విలేకరులు సమావేశంలో తెలిపారు. గత సంవత్సరం యూనియన్ ఎన్నికలు పురస్కరించుకొని కాలేజి ఆవరణయందు, ఐయిట విద్యార్థులు ఘర్షణ పడటం జరిగిందని. అనేకమార్లు పోలీసులు కాలేజి ఆవరణలోకి రావలసి వచ్చిందని కాలేజీ అధ్యక్షుడు కూడా కొంత నష్టం కలిగిందని. కత్తిపోటు సంఘటన కూడ జరిగినట్లు ఆయన చెప్పారు.

కొందరు తల్లిదండ్రులు ముఖ్యంగా పాడుం విద్యాదు పురస్కరించుకొని కాలేజి ఎన్నికలు నిర్వహించకూడదని నిర్ణయం తీసుకొన్నట్లు. అందుకుగాను ఈ సంవత్సరం కాలేజి వార్షికోత్సవం, ఫైన్ ఆర్ట్సు అసోసియేషన్‌కు సంబంధించిన ఫీజు వసూలు చేయడంలేదని ఆయన అన్నారు. యమ్మిగనూరు, నంద్యాల, కర్నూలు ఉస్మానియా కాలేజీలో ఎన్నికలు నిర్వహించడం లేదని శ్రీ శంకరప్ప అన్నారు.

కాని వార్షికోత్సవం, క్రీడాపోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఈ విషయంలో తల్లిదండ్రులు, పాడుకాలేజి ప్రిన్సిపాల్, అధ్యాపకవర్గం, కాలేజి యాజమాన్యానికి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. (కం)

నవ చలనచిత్ర వారపత్రిక

సినిమారంజని

వచ్చేసంచిక

'ఎవర్ రైజింగ్ హీరో' రాజేంద్రప్రసాద్ జన్మదిన విశేష సంచిక!

అపురూపమయిన, ఆసక్తిదాయకమయిన ప్రత్యేక వ్యాసాలు! నయనానందకరమైన చిత్ర విచిత్రాలు!!

వెల - రెండు రూపాయిలే!

సినిమారం



"రాముడు భీముడు"లో బాలకృష్ణ, సుహాసిని

కాంగ్రెస్‌కో బచావో--- అసమ్మతివాదుల నినాదం

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాదు, జూలై 17 :

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మరణించిన శ్రీ బంగారు వెంగళరావును తొలగించాలని కోరుతూ అసమ్మతివర్గం కార్యకర్తలు పెరుగుతున్నారు. అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ జగన్నాథ్ మహాడియాకు విజ్ఞాపన పత్రాలను సమర్పించారు.

గ్రీన్‌లాండ్స్ అతిథిగృహంలో బస చేసిన శ్రీ మహాడియాను ఆదివారం రాత్రి 8.30గంటలనుంచి అసమ్మతి వర్గానికి చెందిన శాసనసభ్యులు, పార్లమెంటుసభ్యులు, మాజీమంత్రులు వివిధ జిల్లాల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కలుసుకొన్నారు. కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ వెంగళరావు శ్రీ మహాడియాను స్వయంగా గ్రీన్‌లాండ్స్ అతిథిగృహానికి తీసుకువచ్చారు. "మీరు వైకి వెళ్ళి కూర్చోండి. మీ గదిలోకి ఒక్కొక్క జిల్లావారిని పంపిస్తాను". అని శ్రీ వెంగళరావు శ్రీ మహాడియాతో చెప్పారు. శ్రీ మహాడియా వైకి వెళ్లగానే శ్రీ వెంగళరావు పార్లమెంటుసభ్యులు శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ, శ్రీ రుద్రపాణితో పాటు పట్టణం, శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లాల వారికి వైకి వచ్చమని ఆదేశించారు. ఈ సందర్భంలో కొంత తొక్కిసలాట జరగటంతో పోలీసులు పరిస్థితిని అదుపులోకి తేవలసివచ్చింది. ఇదే సందర్భంలో అసమ్మతి వర్గంవారు వైకి ఒకరికొకరు ప్రోసుకుంటూ వెళ్ళి శ్రీ వెంగళరావుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. "చెట్టుమీద కొంగ వెంగళరావు దొంగ" "కాంగ్రెస్ కో బచావో వెంగళరావుకో హటావో" "జగన్నాథ మహాడియా జిందాబాద్, "వెంగళరావు ముర్దాబాద్" "వి యు వాంట్ ఫుల్ డైమ్ పి.సి.సి. ప్రెసిడెంట్"అనే నినాదాలు చేస్తున్న తరుణంలో శ్రీ మహాడియా అసమ్మతి వాదులపై కొంత విసుగు కొన్నారు.

"మీరు అల్లరి మూకలుగా ప్రవర్తిస్తే నేను ఏమి వినను. మీరు చెప్పేది ఏదో స్పష్టంగా చెప్పండి. నేను సావధానంగా వింటాను" అని శ్రీ మహాడియా ని నా దా లు ఇచ్చిన వారితో అన్నారు.

అనంతరం శ్రీ పి. జనార్దన్‌రెడ్డి పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి మణెమ్మ వర్గానికి చెందినవారు. శ్రీ కె. రోశయ్య, శ్రీ మాణిక్‌రావు, శ్రీ మదన్‌మోహన్ ప్రభృతుల వర్గాలకు చెందిన కార్యకర్తలు, కార్మిక నాయకులు, మున్సిపాలిటీ చైర్మన్లు, వైస్‌చైర్మన్లు శ్రీ వెంగళరావుకు వ్యతిరేకంగా శ్రీ మహాడియాకు ఏ ర్యా టు చేశారు.

ఇది యిలావుండగా, శ్రీ మహాడియా సాంధివవద్దలో యువజన కాంగ్రెస్ సమావేశం నుంచి తిరిగి రావడంలో ఆలస్యం అయినందుపల్ల శ్రీ కోనప్రభాకరరావు, శ్రీ రోశయ్య, శ్రీ మాణిక్‌రావు, శ్రీమతి కమలమ్మ మొదలగు వారంతా టెలివిజన్లలో తెలుగు సినిమా చూస్తూ కూర్చున్నారు. అంతలో శ్రీ మహాడియా వెంట వచ్చిన శ్రీ వెంగళరావు ప్రక్కగదిలో శ్రీ ఎం.వి. కృష్ణారావు, శ్రీ జి. వెంకటస్వామి, శ్రీ దా మో ద ర రం మునిస్వామి, ప్రభృతులతో కలిసి మంతనాలు జరిపాడు.

నాయకత్వంపై కమలమ్మ కోపం

నల్లగొండ జిల్లాకు చెందిన మాజీ శాసన సభ్యురాలు శ్రీమతి కమలమ్మ అకస్మాత్తుగా పి.సి.సి నాయకత్వంపై విరుచుకుపడి అంగార వర్షం కురిపించారు. "నిజమైన కార్యకర్తలను మీరు ఎన్నడూ గుర్తించలేదు. మీమీ చెప్పుచేతలకే పదవులిచ్చి పార్టీని సర్వనాశనము చేశారు. దమ్ముంటే నాయకత్వం నుండి తప్పుకోండి మేమే నాయకత్వం చేపడతాం" అని శ్రీమతి కమలమ్మ తీవ్ర పదజాలంతో, ఆవేశంతో విమర్శిస్తుండగా శ్రీ వెంగళరావు కూర్చున్న గది తలుపూను అయన సహచరులే మూసివేశారు. అప్పుడుకూడా శ్రీమతి కమలమ్మ ఆవేశంగా విమర్శించారు. తమ మీద తెలుగుదేశం పార్టీవారు దాడులు చేసినప్పటికీ పి.సి.సి. అధ్యక్షుడు ఎంత మాత్రం పట్టించుకొన్నట్లు లేదని ఆమె ఆరోపించారు. ఇదే తరుణంలో కాంగ్రెస్ కార్యకర్తలు వెనుకనుంచి శ్రీమతి కమలమ్మను అలిసంధించారు. మరికొందరు కార్యకర్తలు శ్రీ వెంగళరావును బూతుపదాలతో విమర్శించారు. శ్రీమతి కమలమ్మ విమర్శిస్తున్నంతసేపు శ్రీ రోశయ్య, శ్రీ కోన ప్రభాకరరావు ప్రభృతులు అంతా చిరునవ్వుతో ఆలకిస్తూ కూర్చున్నారు.

జనమోర్చా నాయకులకు త్రిపాఠీ ఆశీర్వాదం

న్యూఢిల్లీ, జూలై 17 :

తమను కలిసికొన్న జనమోర్చ నాయకులకు ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు శ్రీ కమల్‌పాటి త్రిపాఠి ఆశీర్వదించినట్లు తెలుస్తోంది.

ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటును గురించి ఈ నాయకులు నిన్న ఇక్కడ శ్రీ బిజూ పట్నాయక్ గృహంలో సమావేశమైన తర్వాత వీరు శ్రీ త్రిపాఠిని కలిశారు. జనమోర్చా కన్వీనర్ శ్రీ రామధన్, అరుణ్ నెహ్రూ, ఆరిఫ్ మహమ్మద్ ఖాన్, సత్యపాల్‌మాలిక్‌నీ జనపథ్‌లోని శ్రీ త్రిపాఠి గృహానికి వెళ్లి అయనను కలిసారు.

తాము శ్రీ త్రిపాఠీతో అరగంటసేపు మాట్లాడామనీ, జనమోర్చాకు అయన ఆశీస్సులను కోరామనీ శ్రీ రామధన్ తెలిపాడు. "అలాగే మీకు నా ఆశీస్సులు ఉన్నాయి" అని శ్రీ త్రిపాఠీ అన్నారని అయన చెప్పాడు.

ఈ వర్గాలలో శ్రీ త్రిపాఠీ "మీరంతా వెళ్ళిపోయాక కాంగ్రెస్ పార్టీ దురవస్థ పడింది" అన్నట్లు తెలిసింది.

"మీరు పార్టీలో ఉంటే, నేను ముందు ఉండేవాడిని. ఇప్పుడంతా తలలు ఊపే వారే, నేను ఏకాకిని అయిపోయాను శ్రీ రాజీవ్ గాంధి నామాట వింటే, నేను కొందరిని (సాటివారిని) తిరిగి తేగలను. చంద్రశేఖర్, రామధన్, రామకృష్ణ హెగ్డే ఉంటే, నేను పార్టీని నడిపించగలను" అని కూడా శ్రీ త్రిపాఠీ అన్నట్లు తెలుస్తోంది.

దీనికి జనమోర్చా నాయకులు మేము పార్టీని వదిలిపోలేదు. మమ్మల్ని గెంటేసారు' అని జవాబు ఇచ్చారు.

తర్వాత, శ్రీత్రిపాఠి ఇటీవల తాము శ్రీ రాజీవ్‌గాంధికి రాసిన లేఖలోని విషయాలను పునరుద్ఘాటించారు.

ఇప్పుడు రాజీవ్ చుట్టూ ఉన్న వారు రకరకపరులే. నామాట ఎవరు వింటారు దురదృష్టవశాత్తు మీరు వెళ్లిపోయారు. లేకపోతే పార్టీని నడిపే వాడిని" అని శ్రీ త్రిపాఠీ అన్నారు.

శ్రీఅరుణ్‌నెహ్రూఒకదశలో శ్రీకె.ఎన్ సింగ్, శ్రీ సీతారాంకేసరిపై విరుచుకుపడ్డారు. రిజర్వాలాలు, టాంగా వాలాలుగా ఉన్న నెహ్రూ లు వాలాముంది ఉన్నారని శ్రీ కె. ఎన్.సింగ్‌తనను ద్వేషించి అన్నట్లు ఆయన అన్నాడు. శ్రీ త్రిపాఠి ఆయనను సముజాయించాడు,

అయితే అరుణ్ నెహ్రూను శ్రీ త్రిపాఠి విమర్శించాడు కూడా. తాము 84 ఎన్నికలలో తయారు చేసిన జాబితాలో వందలాది మంది పేర్లను అయన మార్చినట్లు పేర్కొనగా అదంతా రాజీవ్‌గాంధి చేయమన్నారని అయన జవాబు ఇచ్చారు.

తమను పార్టీ నుంచి గెంటివేయాలని చూస్తారని అరుణ్ నెహ్రూను శ్రీ త్రిపాఠి అనగా, తాము కాదని ఆ పని చేయదలచింది బూటాసింగ్ అనీ, అందుకు శ్రీ పి. వి. నరసింహరావు అభ్యంతరంచెప్పారనీ శ్రీనెహ్రూ చెప్పాడు.

శ్రీ త్రిపాఠీ అనారోగ్యంగా ఉన్నందున అయనను తాము కలిసికొన్నామని శ్రీ రాందన్ చెప్పారు.

శ్రీ త్రిపాఠీని ప్రశ్నించగా, ప్రతిపక్షం వారికి నాయకుడు లేరనీ, వారు నెగ్గారనీ, మరల ఎన్నికలలో కాంగ్రెసే నెగ్గి రాజీవ్‌గాంధియే ప్రధానికాగలడనీ చెప్పాడు.

నూరో నంబరు జి.ఓ.పై ఉద్యమం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 17 :

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలపై ఉన్న ఆంక్షలను ఎత్తివేసి జి.వో నెంబరు 100ను వెంటనే ఉపసంహరించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని రాష్ట్ర యువజన కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ వాలిన సూర్య భాస్కరరావు హెచ్చరించాడు.

దీనిలో భాగంగా ఆగస్టు 5వ తేదీన అందోళనకు వ్యూహాన్ని రూపొందిస్తామని నగరంలో సమావేశాలను నిర్వహిస్తామని, ఈనెల 22వ తేదీన విశాఖపట్నంలో జరిగే సమావేశంలో ఎజండాను రూపొందిస్తామని అయన తెలిపాడు.

రాష్ట్రంలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్యపట్ల తెలుగుదేశం ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడాలేదని నిరుద్యోగుల సంఖ్య 26 లక్షలకు పెరిగిందని అయన అన్నాడు.

ప్రస్తుతం ఖాళీగా ఉన్న 40 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలని నిరుద్యోలకు నిండైన సౌకర్యం కల్పించాలని అయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు.

18న ఉధంపూర్‌లో ఓట్ల లెక్కింపు

జమ్మూ, జులై 17 : ఉధంపూర్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని 14 పోలింగ్ స్టేషన్లం ఓట్ల లెక్కింపు కార్యక్రమం జులై 18 న ప్రారంభమవుతుంది.

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ సి.డి. బిడ్ గుప్తార్ ఈ మేరకు నిర్ణయం చేశాడు.

రాష్ట్రపతి తిరిగి రాక

న్యూఢిల్లీ, జులై 17 : సోవియట్ యూనియన్, మంగోలియా దేశాలలో 11 రోజుల అధికార పర్యటన ముగించుకొని రాష్ట్రపతి శ్రీ వెంకట్రామన్ నేడు తిరిగి ఢిల్లీ చేరుకున్నారు.

ఉపరాష్ట్రపతి డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ, విదేశాంగ మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు ప్రభృతులు అయనకు విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు.

అందరి సంక్షేమమే నాధ్యేయం: ఎన్టీఆర్

(ఆంధ్రపత్రికప్రతినిధి)

వరంగల్ జులై 17 :

కుల,మత విచక్షణ లేకుండా అన్ని వర్గాల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం పాటుపడుతుందని ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు చెప్పాడు.

జిల్లాలోని పర్కాలలో రు. 50 లక్షలు వెచ్చించి నిర్మించిన ఇంజినీయరింగ్ పాఠశాలను శుక్రవారం నాడు ప్రారంభిస్తూ శ్రీ ఎన్.టి.ఆర్ పై విధంగా చెప్పాడు. ఏ వర్గాన్ని చిన్న చూపు చూడకుండా వారి సంక్షేమం కోసం తమ ప్రభుత్వం పాటుపడుతుంటే కొందరు అవి నీతిపరులు తమపైన బురద చల్లుతున్నారని అయన విమర్శించాడు.

విద్యా విధానంలో ఆరోగ్యకరమైన మార్పులు తెచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అయన ఈ సందర్భంగా వెల్లడించారు.

అనంతరం 4.363మంది బలహీన వర్గాల కుటుంబాల వారికి రు. 1.40 కోట్ల విలువ చేసే విద్యుత్ మోటార్లు, కట్టె మిషన్లు మొదలైన వాటిని అయన దుణాల రూపంలో పంపిణీ చేశాడు.

లారీ ఢీకొని సైకిలిస్టుకు గాయాలు

కైత్వేకోడూరు, జులై 17 :

కైత్వేకోడూరులో ఈ నెల 12వతేదీన బస్టాండు సమీపమున శివశంకర్ (13) రాఘవరాజపురం హరిజనవాడలో 7వతరగతి చదువుతూ స్కూల్ వదిలిన తరువాత, ఇంటికి వెళుతుండగా నెం. ఎ.పి.టి. 9009 లారీ ఎదురుగావచ్చి గుద్దింది. శివశంకర్‌కు ఎడమచేయిమీద గాయం, తలమీద చిన్న గాయం అయింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక ఎస్.ఐ. శ్రీ సి.ఎం. సింగ్ ప్రమాద స్థలమునకు వెళ్ళి డ్రైవర్‌ను అరెస్టు చేసి తీసుకొచ్చాడు. గాయాలు తగిలిన శివశంకర్ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నాడు. శ్రీ సింగ్ కేసునమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నాడు.

పాపులర్ ఘామార్టు గ్రూపు సంస్థలు

విద్యార్థినీ విద్యార్థులకు మా ప్రత్యేక రాయితీలు

కాన్వెంట్ షూస్ మరియు సాక్సు సబ్సిడీ (రాయితీ) ధరలపై మా షోరూములలో అందజేస్తున్నాము.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు

జమదగ్ని — సంధ్య35,రాజేశ్వర్, అమరావతి, రామచంద్ర, తారకరామ, రాజధాని, గీత (రామచంద్రాపురం) షాపియేటర్.

స్వర్ణకమలం — సప్తగిరి,ప్రకాశ్, ద్వారకామాయి,మీరా, కోభన, శ్రీరమణ, సత్యం, శ్రీదేవి,కోణార్క్, జ్యోతి (రామచంద్రాపురం)

రోడల్లుల్లు -వెంకటేశ, మనోహర్, కిమహల్, సురేష, మీరాడీలక్స్, భాఫుపేంద్ర, మేనక, నవరంగ్.

రావుగారిల్లు — శాంతి,

యముడికి మొగుడు — సుదర్శన్70 వెంకటాద్రి, నర్తకి

మురళీకృష్ణుడు - శ్రీనివాస

వేగుచుక్క పగటిచుక్క - దీపక్, కృష్ణచిత్ర మందిర్, శ్రీనివాస (రామచంద్రాపురం)

హైదీ నంబర్ 786 - ఓడియన్.

భారతంలో బాలచంద్రుడు - సుదర్శన్ 35.

ఘర్షణ — దేవి 70

బ్రహ్మపుత్రుడు - సంధ్య 70. అంజలి

పృథ్వీరాజ్ - వెంకటేశ్వర (పటాన్‌చెరు)

అంతిమతీర్పు - బాలాజి, స్వామి

హాయాబజార్ — సుభాష్

బాలనాగమ్మ - ప్రభాత్

మిస్టర్ హీరో - సంపూర్ణ,రాజ్యలక్ష్మి

అభినందన — శారద

చట్టంలో చదరంగం — రాధిక

హిందీ

సుహాసిన — వెంకటరమణ

రామకృష్ణుడు70, నటరాజ్, మిలన్, రామ్. తిరుమల, రాజాడీలక్స్, సమా, రామ్, గోపుర్.

హుమారా ఖాందాన్ — పరమేశ్వరి, మంజు, ఆల్కా, సంగీతా

నిక్కర్‌పాలెస్ (రామచంద్రాపురం)

పత్తికి అవాజ్ - రామకృష్ణ35.

సుర్మా భూపాలి — పద్మావతి అరాధన

ఘర్‌ఘర్‌కి కహానీ — రాయల్

ఎలాంటి చరల్డ్ - మహేశ్వరి

సాథి - జస్టిస్

నయాజమానా — పాలెస్

మిలన్ - లత

కట్టా — విమల్

అఫీఅదాలత్ — సంతోష్

కయామత్ సే కయామత్‌తక్ - సప్న

షోలే — అశోక్. రామ

బైరాగ్ అజంతా

మడ్‌బార్ — పల్లవిడీలక్స్

చోరీ చోరీ — సూరజ్,

ఇంగ్లీషు

డాకురాణి — కృష్ణ

వయొలెన్స్‌ఆర్‌ల్లూ — స్టెర్లింగ్

క్లబ్‌పారైజ్ — షాలిమార్

దిసిస్ ఆఫ్ ఆడమ్ అండ్ ఈవ్. సైక్లైన్,

రాకీ — సూర్య 35

ది అర్మర్ ఆఫ్ గాడ్—కుమార్70

బ్లాక్‌రోజ్ — లాంబా

పుట్‌లూజ్ — సంగీత్70

దిమిస్ట్ - సూర్య 70

ది ఎమరాల్డ్ ఫారెస్ట్ — ఆనంద్

ఉదయం ఆటలు

తెలుగు

జమదగ్ని — రామకృష్ణ35

స్వర్ణ కమలం — కుమార్ 70, మంజు

సగటు మనిషి — శ్రీనివాస అజంతా, విమల్, మీరా, కోణార్క్

మురళీకృష్ణుడు — సుభాష్ మనోహర్, వెంకటాద్రి

హైదీనంబర్ 786 — మహేశ్వరి, నటరాజ్

రౌడీ నెం. 1 - సంధ్య 70

బడి — సుదర్శన్ 35

బ్రహ్మపుత్రుడు — శాంతి

ప్రేమసాగరం — ఓడియన్,సురేష్

వేగుచుక్కపగటిచుక్క — అంజలి

యుగంధర్ — దేవి 70

ఘర్షణ — తారకరామ, మీరాడీలక్స్

రావుగారిల్లు — సంధ్య 35. ప్రశాంత్,

యముడికి మొగుడు — సత్యం

భారతంలో బాలచంద్రుడు — దీపక్, రాజేశ్వర్

అగ్నిపథం - రాఘవేంద్ర

సరిసిరిమువ్వ — వెంకటేశ

హిందీ

సుహాసిన — కమల్

రాజుఅవతార్ — పద్మావతి

కట్టా — పరమేశ్వరి

కహాందో — రాయల్

ప్యార్‌మెహబ్బత్ — సప్న

పాపికిదునియా — సంతోష్

ఘర్‌ఘర్‌కి కహానీ - సమా, రాజాడీలక్స్, రామ్

కయామత్ సే కయామత్‌తక్ — మిలన్

సుర్మాభూపాలి — రామకృష్ణ 70

సీల్‌రహస్య — శోభన

నగీనా — వెంకటరమణ

ఇంగ్లీషు

దిమిస్ట్ — సంగీత్ 70

ఎండ్‌లెస్ లవ్ — స్టెర్లింగ్

ప్రాజెక్టుల పనిఆగదు

చల్లపల్లి, జులై 17 : "కడుపులో చిచ్చుదీ ఏకులం" రెండు రూపాయల కిలో బియ్యం ఇచ్చేది ఏ కులానికి, జనతా వస్త్రాలు ఇచ్చేది ఏ కులానికి ఇండ్లు కట్టించేది ఏ కులానికి" అని పరోక్షంగా కాపునాడును ఉద్దేశించి ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు అవేశంగా అన్నాడు. శనివారంనాడు స్థానిక రాణీ భవానీదేవి కళ్యాణ మండపంలో "ముక్త్యాలదీపం" గ్రంథావిష్కరణ సభలో అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నాడు.

"దంగాలాభారంలో వృధాగా కలిసి పోతున్న కృష్ణానదీ జలాలను సద్వినియోగంపరచి, నీళ్ళులేక అలమటిస్తున్న రాయలసీమ రైతులకు మేలుచేయాలన్న ఉద్దేశంతో తెలుగుగంగ నిర్మాణం చేపట్టామని, అయితే రాష్ట్రంలోని ప్రాజెక్టులకు కేంద్రం అనుమతిఇవ్వడం లేదని, కేంద్రం ఇచ్చినా ఇవ్వకపోయినా ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రభుత్వం పూర్తి చేస్తుందని సభికుల హర్షధ్వానాల మధ్య అయన తెలిపాడు. తొలుత తెలుగు విశ్వవిద్యాలయానికి విరాళంగా రాణీ భవానీదేవి ట్రస్టు పేరిట మేనేజింగ్ ట్రస్టీ శ్రీ యార్లగడ్డ రామకృష్ణప్రసాద్ విరాళంగా ఇచ్చిన 25 వేల రూపాయల చెక్కును యూనివర్సిటీ వైస్ చాన్సలర్ శ్రీ తూమాటి దోణప్ప చేతులమీదుగా ముఖ్యమంత్రి అందుకున్నాడు. ముక్త్యాలకోటలోని గ్రంథ సముదాయమును తెలుగు విశ్వవిద్యాలయానికి బహూకరించాడు.

ఈ సభకు రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. ఇంద్రారెడ్డి అధ్యక్షత వహించగా శ్రీ యార్లగడ్డ రామకృష్ణప్రసాద్ స్వాగతం పలికాడు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి శ్రీ సింహాద్రి సత్యనారాయణ, శ్రీ తూమాటి దోణప్ప, శ్రీ మోటూరి సత్యనారాయణరావు, జాయింట్ కలెక్టరు శ్రీ ఎం. కోటయ్య వేదికపై ఆసీనులయ్యారు. ముఖ్యమంత్రి ఉదయం 9.05 నిమిషములకు హెలికాప్టరులో చల్లపల్లి వచ్చారు. హెలిపాడ్ వద్ద చల్లపల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ లందా వెంకటరత్నం ముఖ్యమంత్రికి పూలమాలలు వేసి చల్లపల్లి చేర ప్రజల ఇండ్ల స్థలాల సమస్యను త్వరితగతిన పరిష్కరించవలసిందిగా కోరుతూ ఒక వినతి పత్రం సమర్పించాడు. (నవా)

గ్రామీణ బాంకు ఉద్యోగులను చిన్నచూపు చూడొద్దు

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాదు, జులై 17 :

వాణిజ్య బ్యాంకుల ఉద్యోగులతో సమానంగా తమకు కూడ వేతనాలను చెల్లించాలని కోరుతూ రాష్ట్రంలోని గ్రామీణ బ్యాంకుల ఉద్యోగులు శనివారంనాడు హైదరాబాద్‌లోని విశ్వేశ్వరయ్య విగ్రహంవద్ద ధర్నా జరిగింపారు.

పలుపురు గ్రామీణ బ్యాంకుల ఉద్యోగులు 'నాబార్డు' కార్యాలయం నుంచి ఊరేగింపుగా వెళ్ళి హైదరాబాద్‌లోని 'నాబార్డు' జనరల్ మేనేజర్‌కు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు.

ఇది ఇలా వుండగా ఈ నెల 15 నుండి ఆగస్టు 15 దాకా దేశంలోని గ్రామీణ బ్యాంకుల ఉద్యోగులంతా సహాయ నిరాకరణ పాటించడానికి నిర్ణయించారు.



జూలై 18, 1988

ఉ. 7.00 ఉదయం ప్రసారాలు

మ. 12.45, 4.00 విద్యా కార్యక్రమాలు

సా. 6.00 చదరంగం భరత నాట్యం, జ్యోతిర్మయి కూచిపూడినాట్యం

6-25 అభివృద్ధి కార్యక్రమాలు

6-35 యువజన కార్యక్రమం కె. కె. సూరిబాబు శాస్త్రీయ సంగీతం

6-45 వ్యవసాయ దాడుల కార్యక్రమం.మామిడిపాగు

7.00 పిల్లలారా చెలరాటం పెద్దలకే ఇరకాటం — సీరియల్

7-30 వార్తలు

7-45 ఇతర రాష్ట్రాల కార్యక్రమాలు

8-10 ప్రకటిత కార్యక్రమం

జాతీయ కార్యక్రమాలు

8-40 సమాచార్

9-00 హమ్ కో జీనే కో — సీరియల్

9-30 ఆంగ్లంలో వార్తలు

9-50 నెట్వర్ మంథలా- చిత్ర విశేషాలు

10-20 అదాలత్—సీరియల్

10-50 ఫాస్ట్—ఎ-గజల్

23వ తేదీ శనివారం ఉదయం ఆటతో బ్రహ్మాండమైన విజ్ఞాపనల

అదివారం వరకు రోజు 4 ఆటలు



తారకరామ కాచిగూడ | రాజధాని దిల్‌సుఖ్‌నగర్ | కాకతీయ35ఎంఎం వరంగల్

రోజూ 4 ఆటలు

25-7-88వ తేదీ సోమవారం నుండి ఉదయం ఆటలు

అమరావతి 70ఎంఎం లక్డీకాపూల్ | శ్రీదేవి థీయేటర్ హనుమకొండ

— శ్రీనివాస ఫిలిం

గమనిక : శోభనబాబు 30 సంవత్సరాల నట జీవితంలో ప్రప్రథమంగా సెన్సార్ వారిదే మొదటి ప్రదర్శనలో నిరాకరింపబడి రెండవ ప్రదర్శనలో ఒక్క కట్ లేకుండా యథాతథంగా అమోదింపబడి సర్టిఫికేట్ పొందిన సంచలనాత్మక చిత్రం. ఎందుచేత యిలా జరిగింది. చిత్రాన్ని చూసి మీరే నిర్ణయించండి.

21వ తేదీ గురువారం ఉదయం ఆటతో బ్రహ్మాండమైన విడుదల

21వ తేదీ గురువారంనుండి 24వతేదీ అదివారం వరకు రోజూ 4 ఆటలు.



సుభాష్ హైదరాబాద్ 11_00 2_00 6_00 9_00 | అంజలి సికింద్రాబాద్ 11_00 2_00 6_00 9_00

రోజూ ఉదయం ఆటలు — షాలిమార్ హైదరాబాద్ ఉ. 10_30 గం.లకు

ప్రారంభ చిత్రం — యాదగిరి70ఎంఎంలోపినగర్ 12.00 3.00 7.00 10.00

సపరంగ్ హైదరాబాద్ 11_00 2_00 6_00 9_00 | మీరాడీలక్స్ లకిడికాపూల్

షా థీయేటర్ H.M.T. కాలనీ 11.00 2.00 5.30 8.45 | సత్యం70ఎంఎం అమీర్‌పేట 12_00 3_00 7_00 10_00

శ్రీదేవి వింకంగూడ 12_00 3_00 7_00 10_00 | వెంకటాద్రి దిల్‌సుఖ్‌నగర్ | శ్రీనివాస రామచంద్రాపురం 10_00

శ్రీరామాటాకీస్ వరంగల్ | శ్రీదేవి హనుమకొండ | కిన్నెరసాని ఖమ్మం

జెమినీ పిక్చర్ ప్యాలెస్ వరంగల్ ప్రతి రోజూ ఉ॥ ఆటలు

అర్వాన్స బుకింగ్ : శుక్రవారం రోజూ ఉ. 11 గంటల నుండి మ. 1 గంటవరకు & సా. 4 గంటల నుండి 5 గంటల వరకు కలదు.

— నైట్కాం : శ్రీనివాస ఫిలిం

"వయసేమో హాట్ హాట్
సాగనేమో స్వీట్ స్వీట్"
"మాటేమో హాట్ హాట్
మనసేమో స్వీట్ స్వీట్"

ఈ రోజునుండి ఆంధ్రప్రదేశ్‌లో విడుదలైన అన్ని కేంద్రాలలోను వెంకటేష్, రజనీలపై చిత్రీకరించబడిన మరో శాత్రిపాట ప్రదర్శింపబడుచున్నది.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Hyderabad - 29. Hyderabad Acting Editor: C. V. Rajagopal Rao, Chief Editor : S. Radhakrishna.
Phones : 68092 68037